WWW.ninadam.co.in
తెలుగు దినపత్రిక
# నినాదం
నిఖార్సైన జర్నలిజం
ఆదివారం, జనవరి 26, 2025 | సంపుటి - 21 | సంచిక 129 | వెల - 7 | పేజీలు -12 + 8
Published from Hyderabad and Vijayawada Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Anantapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

## దామోదర్ క్షేమమే..

- ఎన్‌కౌంటర్‌పై పోలీసుల ఫేక్ ప్రకటన
- సౌత్ సబ్ జోనల్ బ్యూరో అధికార ప్రతినిధి పేరిట లేఖ విడుదల





2



2

## కేస్లాపూర్‌లో నాగోబా జాతర సందడి

- గంగాజలంతో వచ్చిన మెస్రం వంశీయులు
- భారీగా ఏర్పాట్లు చేసిన జిల్లా అధికార యంత్రాంగం



## అర్హులకు అన్యాయం జరగొద్దు..

# అనర్హులకు చోటు దక్కొద్దు

- గ్రామసభల్లో వచ్చిన దరఖాస్తుల ఆధారంగా లబ్ధిదారుల ఎంపిక
- పథకాల అమలుపై అధికారులు, మంత్రులతో సిఎం రేవంత్ సమీక్ష
- గ్రామానికో అధికారి చొప్పున పథకాల అమలుకు ఆదేశాలు

**నేటి నుంచే నాలుగు పథకాలకు శ్రీకారం**



## దశాబ్దాల కల

# నెరవేరేనా ?

వివరాలు 4లో..

### 1987లోనే మండల ప్రతిపాదనలో బోర్లగూడెం

- ప్రభుత్వాలు...పాలకులు మారిన ప్రస్తావనేదీ?
- మండలంగా ఏర్పాటు చేయాలని గిరిజనుల విన్నపాలు
- కాంగ్రెస్ సర్కార్‌లోనైనా కల సాకారమయ్యేనా...?

జయశంకర్ భూపాలపల్లి బ్యూరో (నినాదం):

దశాబ్దాలు మారినా.. గిరిజనుల కల మాత్రం కలగానే మిగిలిపోయింది.. రాష్ట్రంలో పరిపాలన రూపు రేఖలు మారిన సమయంలోనే ఆ గిరిజన గ్రామాన్ని మండల ఏర్పాటుకు చేసిన ప్రతిపాదనలు ఇప్పటికి నెరవేరడం లేదు. ఆనాడు మండల కేంద్రాల ఏర్పాటు చేసే విషయంలో అటవీ ప్రాంతంలోని అన్ని గ్రామాలకు నడిబొడ్డున ఉండే జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలం బోర్లగూడెం మండల ఏర్పాటుకు తెరపైకి వచ్చింది. అయితే ఆ ప్రతిపాదనలు చివరి క్షణంలో తారుమారయ్యాయి

2

## విజయసాయిరెడ్డి రాజీనామాను ఆమోదించిన రాజ్యసభ చైర్మన్

- వెన్నుపోటు రాజకీయాలు నాకు తెలియవు
- వైకాపాతో విభేదాలు లేవు..
- తనలాంటి వారు ఎందరు వెళ్లినా జగన్ ప్రభతగ్గదని వెల్లడి
- జగన్‌తోనే మాట్లాడకే నిర్ణయం తీసుకున్నా : విజయసాయిరెడ్డి

2

## త్రిపుర గవర్నర్ ఫోన్ ట్యాపింగ్

హైదరాబాద్, నినాదం: ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. త్రిపుర గవర్నర్ ఇంద్రసేనారెడ్డి ఫోన్‌ను కూడా ట్యాప్ చేసినట్లు గుర్తించారు. 2023 నవంబర్ 15 నుంచి 30 మధ్య 15 రోజుల పాటు ట్యాప్ అయినట్లు తెలిసింది. ఇందులో భాగంగా ఆయన పీఏ నిన్న విచారణకు హాజరయ్యారు. 2023 డిసెంబర్ అధికార మార్పిడి తర్వాత ఫోన్ ట్యాపింగ్ వెలుగులోకి వచ్చింది. బీజేపీ నేత అయిన ఇంద్రసేనా రెడ్డి 2023 గవర్నర్‌గా నియమితులయ్యారు.

2



## ఆధునిక వసతులతో ఉస్మానియా ఆసుపత్రి నిర్మాణం

వివరాలు 2లో..

- భవన నిర్మాణ నిబంధనలు పూర్తిగా పాటించాలి...
- పార్కింగ్, ఫైర్‌స్టేషన్, ఎస్టీపీ, హెలీ అంబులెన్స్ సౌకర్యాలు ఉండాలి
- అంబులెన్స్‌లు... ఫైర్ ఇంజిన్ సులువుగా రాకపోకలు సాగించాలి..
- మార్చురీ, బాడీ ఫ్రిజింగ్ విషయంలోనూ ఆధునిక పద్ధతులు పాటించాలి..
- ఉస్మానియా ఆసుపత్రి నిర్మాణంపై సమీక్షలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- ఈ నెల 31న ఆసుపత్రి నిర్మాణానికి శంకుస్థాపన...

### అదనపు న్యాయమూర్తులుగా నలుగురు జడ్జిలు ప్రమాణస్వీకారం

హైదరాబాద్, నినాదం: తెలంగాణ హైకోర్టుకు కొత్తగా నియమితులైన నలుగురు అదనపు న్యాయమూర్తులు ప్రమాణస్వీకారం చేశారు. జస్టిస్ రేణుకా యారా, జస్టిస్ నందికొండ నర్సింగ్‌రావు, జస్టిస్ ఇ.తిరుమలదేవి, జస్టిస్ బి.ఆర్.మధుసూదన్‌రావుతో హైకోర్టు సీజే జస్టిస్ సుజయ్ పాల్ ప్రమాణం చేయించారు. ఇంతకుముందు రేణుక యారా సిటీ సివిల్ కోర్టు చీఫ్ జడ్జిగా, నందికొండ నర్సింగ్‌రావు సిటీ స్మాల్ కాజెస్ కోర్టు చీఫ్ జడ్జిగా, ఇ.తిరుమలాదేవి హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్, విజిలెన్స్ రిజిస్ట్రార్‌గా, బి.ఆర్.మధుసూదన్‌రావు హైకోర్టు రిజిస్ట్రార్(పరిపాలన)గా బాధ్యతలు నిర్వర్తించారు.

## ఇళ్లకు ఇందిరమ్మ పేరు

# పెడితే ఊరుకోం

### కేంద్రం నిధులిస్తోంది.. మోడీ ఫొటో పెట్టాల్సిందే

- రేషన్ కార్డులపైనా ప్రధాని ఫొటో ఉండాల్సిందే
- లేకుంటే ఉచిత రేషన్ పంపిణీని ఆపేస్తాం
- కేంద్రమంత్రి బండి సంజయ్ హెచ్చరిక



వివరాలు 2లో..

## ప్రతీ అవినీతి వెనకగా గంగుల హస్తం

- ఆయన ఏనాడూ అభివృద్ధి గురించి పట్టించుకోలేదు
- కరీంనగర్ మేయర్ సునీల్ రావు సంచలన వ్యాఖ్యలు






## అర్హులకు అన్యాయం జరగొద్దు..

# అనర్హులకు చోటు దక్కొద్దు

**గతంలో హామీ ఇచ్చిన విధంగా ఆదివారం నుంచి నాలుగు కొత్త పథకాలు ప్రారంభిస్తామని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డుల పంపిణీ పథకాలను ప్రారంభించనున్నట్లు చెప్పారు. ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో మంత్రులు, అధికారులతో ఆయన పథకాల అమలుపై సమీక్ష నిర్వహించారు. సంక్షేమ పథకాల అమలుపై చర్చించారు.**

**హైదరాబాద్,జనవరి25(నినాదం):**

గ్రామాల్లోని లబ్దిదారులకు ప్రభుత్వ పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నిజమైన లబ్దిదారుల్లో ఏ ఒక్కరికీ అన్యాయం జరగవద్దని సూచించారు. అనర్హులకు లబ్ది చేకూరిస్తే ఆయా అధికారులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు నాలుగు పథకాలను తెలంగాణ సర్కార్ లాంఛనంగా ప్రారంభించనుంది. హైదరాబాద్ మినహా రాష్ట్రంలోని అన్ని మండలాల్లో మండలానికో గ్రామాన్ని ఎంపిక చేయాలని ప్రభుత్వం అధికారులను ఆదేశించింది. నాలుగు పథకాలకు ఒక్కో పథకానికి ఒక్కో అధికారి చొప్పున గ్రామానికి నలుగురు మండలస్థాయి అధికారులను నియమించాలని తెలిపింది. ఫిబ్రవరి మొదటివారం నుంచి మార్చి 31లోగా రాష్ట్రంలోని మిగతా గ్రామాల్లో లబ్దిదారులకు పథకాలు అమలు జరిగేలా చర్యలు తీసుకోవాలని పేర్కొంది.

**మార్చి 31 లోపు నాలుగు పథకాలు వంద శాతం అమలు జరిగేలా చూడాలి..**

నిజమైన లబ్దిదారులకు ఒక్కరికి కూడా అన్యాయం జరగొద్దు.. అనర్హులకు లబ్ది చేకూరిస్తే అధికారులపై చర్యలు తప్పవని సర్కార్ హెచ్చరించింది. సంక్షేమ పథకాల కోసం లక్షలాది దరఖాస్తులు వచ్చాయని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. లబ్దిదారుల వెరిఫికేషన్ కోసం గ్రామసభలు నిర్వహించామని, ఇచ్చిన హామీ మేరకు రేపటి నుంచి పథకాల ప్రారంభిస్తామన్నారు. మంత్రులు తుమ్మల నాగేశ్వర్ రావు, ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో కలిసి భట్టి విక్రమార్క మీడియాతో మాట్లాడారు. పవిత్రమైన గణతంత్ర దినోత్సవం రోజున ఇచ్చిన మాట ప్రకారం నాలుగు పథకాలు ప్రారంభిస్తున్నామన్నారు. మండలానికి ఒక గ్రామం యూనిట్‌గా తీసుకొని నాలుగు పథకాలు అమలు చేస్తున్నామని భట్టి విక్రమార్క తెలిపారు. అర్హత కలిగిన ప్రతి వ్యక్తికి పథకాలు అందిస్తామని, మార్చి వరకు ప్రక్రియ పూర్తి చేస్తామని భట్టి స్పష్టం చేశారు. పథకాల్లో ఎలాంటి సీలింగ్ లేదని, అర్హులందరికీ అందిస్తామన్నారు. ఇండ్లు, రేషన్ కార్డుల కోసం ఎక్కువ దరఖాస్తులు వచ్చాయన్నారు. వ్యవసాయం చేసే ప్రతీ ఒక్కరికి రైతు భరోసా ఇస్తామని భట్టి వివరించారు. నాలుగు కొత్త పథకాలు ప్రారంభించబోతున్నామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. లబ్దిదారుల ఎంపిక కోసం గ్రామసభలు నిర్వహించామని చెప్పారు. గ్రామాల్లో పథకాల కోసం లక్షల అప్లికేషన్లు వచ్చాయన్నారు. నవరి 26 నుంచి ఇందిరమ్మ ఇండ్లు ప్రారంభిస్తామని చెప్పారు. వ్యవయసాయ యోగ్యమైన భూములకు రైతు భరోసా ఇస్తామన్నారు. రేషన్ కార్డుల విషయంలో ఎవరూ ఆందోళన చెందొద్దని చెప్పారు మంత్రి ఉత్తమ్. రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ అని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు ఇస్తామని తెలిపారు. ఒక్కో వ్యక్తికి 6 కిలోల సన్నబియ్యం పంపిణీ చేస్తామన్నారు.



**మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలో రేపు నాలుగు సంక్షేమ పథకాలు మండలంలోని ఒక గ్రామంలో మధ్యాహ్నం 1 గంటలకు లాంఛనంగా ప్రారంభిస్తామని తెలిపారు.**

రేషన్ కార్డులు, ఇండ్లు, ఆత్మీయ భరోసా, రైతు భరోసా ఇస్తామని అన్నారు. రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ.. గతంలో దరఖాస్తు ఇచ్చినా, సర్వేలో వివరాలు ఇచ్చినా ఇప్పటి వరకు దరఖాస్తు చేసుకోక పోయినా ఇప్పుడు ప్రజాపాలన కేంద్రాల్లో ఇవ్వండని అన్నారు. బీపీఎల్ కుటుంబాలందరికి రేషన్ కార్డులు ఇవ్వాలని క్యాబినెట్ నిర్ణయించిందని పేర్కొన్నారు. గత పదేళ్ళుగా దొడ్డు బియ్యం ఇచ్చారు.. మనిషికి ఆరు కిలోల సన్న బియ్యం రేషన్ కార్డు ద్వారా అందిస్తామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. ఇకపై బయట ఆహార పదార్థాలు కొనుక్కోవాల్సి ఉండదని అనుకుంటున్నానన్నారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ.. భారతదేశంలో రికార్డు స్థాయిలో పంటలు పండిరచింది తెలంగాణ రైతాంగం అని అన్నారు. దేశంలోనే రూ.7525 కోట్లు రైతుల ఖాతాల్లో వేశాం.. 21వేల కోట్ల రైతు రుణమాఫీ, 3వేల కోట్ల రైతు భీమా కట్టామని తెలిపారు. రేపట్నుంచి రాహుల్ గాంధీ ఇచ్చిన వాగ్దానాన్ని రైతు భరోసా అమలు చేయబోతున్నా మని అన్నారు. వ్యవసాయం చేసే ప్రతీ ఒక్కరికీ రైతు భరోసా ఇస్తున్నాం.. 40 వేల కోట్లు ఒక్క సంవత్సరంలోనే రైతుల ఖాతాల్లో ప్రభుత్వం జమ చేసిందని మంత్రి తుమ్మల పేర్కొన్నారు. అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సీఎస్ శాంతికుమారి, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ఇళ్లకు ఇందిరమ్మ పేరు పెడితే ఊరుకోం

**• కేంద్రం నిధులిస్తోంది..మోడీ ఫోటో పెట్టాల్సిందే • రేషన్ కార్డులపైనా ప్రధాని ఫోటో ఉండాల్సిందే • లేకుంటే ఉచిత రేషన్ పంపిణీని ఆపేస్తాం • కేంద్రమంత్రి బండి సంజయ్ హెచ్చరిక**



**కరీంనగర్, నినాదం:**

ప్రధానమంత్రి ఆవాస్ యోజన పేరుతో కేంద్రం మంజూరు చేసిన ఇళ్లకు 'ఇందిరమ్మ' పేరు పెడతానంటే ఒక్క ఇల్లు కూడా మంజూరు చేసే ప్రసక్తే లేదని కేంద్ర మంత్రి బండి సంజయ్ తేల్చి చెప్పారు. ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులపై కేంద్ర మంత్రి బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇందిరమ్మ పేరు పెడితే కేంద్ర ప్రభుత్వం ఒక్క ఇల్లు కూడా ఇవ్వదని ఆయన స్పష్టం చేశారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన పేరు పెడితేనే నిధులు ఇస్తామన్నారు. కాంగ్రెస్ ఫొటోలు పెడితే రేషన్ కార్డులు ఇవ్వబోమన్నారు. తామే ముద్రించి ప్రజలకు రేషన్ కార్డులు ఇస్తామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు మాజీ సీఎం కేసీఆర్ మీద ఆయన విమర్శలు గుప్పించారు. కొత్త రేషన్ కార్డులపై సీఎం రేవంత్ రెడ్డితో పాటు ప్రధాని మోదీ ఫొటో ముద్రించాల్సిందేనని అన్నారు. రేషన్ కార్డులపై ప్రధాని ఫొటో పెట్టకపోతే ఉచిత బియ్యం ఎందుకివ్వాలని ప్రశ్నించారు. ప్రధాని ఫొటో పెట్టకపోతే పేదలకు కేంద్రమే నేరుగా ఉచిత బియ్యం అందించే అంశంపై ఆలోచన చేస్తామన్నారు. కరీంనగర్ మేయర్ సునీల్ రావు భాజపాలో చేరిన అనంతరం బండి సంజయ్ మాట్లాడారు.

**మోదీ ప్రభుత్వం అందించిన నిధులతోనే కరీంనగర్‌లో అభివృద్ధి జరిగిందని ప్రజలకు అర్థమైంది.**

భారాస పాలనలో అవినీతి, అక్రమాలకు అంతులేకుండా పోయింది. మాజీ సీఎం కేసీఆర్ అడుగుజాడల్లోనే కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నడుస్తున్నారు' అని బండి సంజయ్ దుయ్యబట్టారు. రేవంత్‌కు గురువు కేసీఆరేనని బండి సంజయ్ అన్నారు. 'రేవంత్‌కు కేసీఆరే గురువు. కేసీఆర్ ఏం చేశారో.. రేవంత్ అదే చేస్తున్నారు. రేవంత్ పనిలో కొత్తదనం ఏమీ లేదు. ఫోన్ ట్యాపింగ్ కేసు ఏమైంది? కాళేశ్వరం అవినీతి ఎక్కడకు పోయింది? కేసీఆర్‌ను జైల్లో ఎందుకు వేయడం లేదు? రేపే అరెస్ట్ అని ఇంకా ఎన్ని రోజులు అంటారు? ఫార్ములా కారు రేసు కేసులో కేటీఆర్‌ను ఎందుకు అరెస్ట్ చేయడం లేదు? దావోస్‌కు రెండుసార్లు పోయినా.. పెట్టుబడులపై స్పష్టత లేదు. శ్వేత పత్రం విడుదల చేయాలి' అని బండి సంజయ్ డిమాండ్ చేశారు.



# ఆధునిక వసతులతో ఉస్మానియా ఆసుపత్రి నిర్మాణం

**హైదరాబాద్, నినాదం:**

రానున్న వందేళ్ల అవసరాలకు తగినట్లు పూర్తి ఆధునిక వసతులతో ఉస్మానియా ఆసుపత్రి నిర్మాణం ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆకాంక్షించారు. ఆసుపత్రి నిర్మాణానికి సంబంధించి ఏ విషయంలోనూ రాజీపడొద్దని ఆయన అధికారులకు సూచించారు. ఉస్మానియా ఆసుపత్రి నిర్మాణానికి ఈ నెల 31న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేయనున్నారు. ఈ నేపథ్యంలో ఆసుపత్రి నిర్మాణంపై తన నివాసంలో ముఖ్యమంత్రి శనివారం సమీక్ష నిర్వహించారు. ఉస్మానియా ఆసుపత్రి భవన నిర్మాణాలతో పాటు బోధన సిబ్బంది, విద్యార్థి, విద్యార్థినులకు వేర్వురుగా నిర్మించే హాస్టల్ భవనాల విషయంలోనూ పూర్తి నిబంధనలు పాటించాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. ఆసుపత్రి భవన నిర్మాణాలు, పార్కింగ్, ల్యాండ్ స్కేప్ విషయంలో తగు జాగ్రత్తలు పాటించాలని సీఎం తెలిపారు. ఆసుపత్రికి రాకపోకలు సాగించేలా నలువైపులా రహదారులు ఉండాలని... అవసరమైనచోట ఇతర మార్గాలను కలిపేలా అండర్‌పాస్‌లు నిర్మించాలని సీఎం సూచించారు. ఆసుపత్రికి వచ్చే రోగులు, సహాయకులు, పరామర్శకు వచ్చే వారి వాహనాలు నిలిపేందుకు వీలుగా అండర్‌గ్రౌండ్‌లో రెండు ఫ్లోర్లలో పార్కింగ్ ఉండాలన్నారు. డార్మిటరీ, ఫైర్ స్టేషన్, క్యాంటిన్, మూత్రశాలలు, ఎస్టీపీలు నిర్మించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. పిల్లలు విదేశాల్లో స్థిరపడుతుండడంతో వారు వచ్చేందుకు రెండు మూడు రోజులు పడుతోందని.. అప్పటి వరకు మృతదేహాలను భద్రపర్చేందుకు ఆధునిక సౌకర్యాలతో మార్చురీ, బాడీ ఫ్రీజింగ్ నిర్మాణాలు ఉండాలని సీఎం సూచించారు. అవయవాల మార్పిడి.. అత్యవసర సమయాల్లో రోగుల తరలింపునకు వీలుగా హెలీ అంబులెన్స్‌లు వినియోగిస్తున్నందున హెలీప్యాడ్ నిర్మాణం చేపట్టాలని సీఎం ఆదేశించారు. ఆసుపత్రిలో అడుగుపెట్టగానే ఆహ్లాదకర వాతావరణం ఉండాలని... ఆసుపత్రికి వచ్చామనే భావన ఉండకూడదని సీఎం సూచించారు. ఆసుపత్రి భవన నిర్మాణాలకు సంబంధించిన నమూనాల్లో పలు మార్పులు చేర్పులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. సమీక్షలో రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (మౌలిక వసతులు) శ్రీనివాసరాజు, ముఖ్యమంత్రి సంయుక్త కార్యదర్శి సంగీత సత్యనారాయణ, వైద్యారోగ్య శాఖ కార్యదర్శి క్రిస్టియానా జడ్ చోంగ్తూ, ఫ్లాగ్ షిప్ ప్రోగ్రామ్స్ కమిషనర్ శశాంక, హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పాల్గొన్నారు.

## ప్రతీ అవినీతి వెనకగా

# గంగుల హస్తం

**కరీంనగర్, నినాదం:**

కరీంనగర్ భారాస ఎమ్మెల్యే, మాజీ మంత్రి గంగుల కమలాకర్‌పై కరీంనగర్ మేయర్ సునీల్ రావు తీవ్ర ఆరోపణలు చేశారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ సమక్షంలో భాజపాలో చేరిన అనంతరం సునీల్ రావు మాట్లాడారు. 'తెదేపా నుంచి వచ్చినప్పటికీ.. ఇప్పటికీ గంగుల కమలాకర్ ఆర్థిక పరిస్థితి ఏంటి? టెండర్ల తర్వాత కమిషన్లు ముడితే చాలు.. ఆ తర్వాత గంగుల కనిపించరు. ఆ పనుల గురించి అసలు పట్టించుకోరు. కరీంనగర్‌లో జరిగిన ప్రతి కుంభకోణం వెనక ఆయన పాత్ర ఉంది. బండి సంజయ్ కృషితోనే కరీంనగర్ నగర అభివృద్ధి జరిగిందని అన్నారు. అభివృద్ధి కోసమే తాను బిజెపిలో చేరానని అన్నారు. కరీంనగర్ అభివృద్ధిని గంగుల కమలాకర్ ఏనాడూ పట్టించుకోలేదు. డ్రైనేజీ నీళ్లు మళ్లించకుండా మానేరు రివర్ ఫ్రంట్ పేరిట నిధులు వృథా చేశారు. నగర అభివృద్ధి ఆగిపోవద్దని నేను ఇంతకాలం సైలెంట్‌గా ఉన్నా. చెక్‌డ్యామ్‌లు ఎందుకు కొట్టుకుపోయాయి? చెక్‌డ్యామ్‌లు, రోడ్ల కాంట్రాక్టర్లంతా గంగుల బినామీలే. నాకు మేయర్ పదవి రాకుండా ఆనాడే అడ్డుపడ్డారు. కేవలం కేంద్ర నిధులతోనే నగర అభివృద్ధి జరిగింది. కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్‌పై కాషాయ జెండా ఎగురవేస్తాం. మరికొంత మంది కార్పొరేటర్లు భాజపాలో చేరుతారు' అని సునీల్‌రావు తెలిపారు.

# కేస్లాపూర్‌లో నాగోబా జాతర సందడి

## గంగాజలంతో వచ్చిన మెస్రం వంశీయులు

## భారీగా ఏర్పాట్లు చేసిన జిల్లా అధికార యంత్రాంగం

ఆదిలాబాద్, నినాదం:

**ఆదిలాబాద్ జిల్లా కేస్లాపూర్‌లో నాగోబా జాతర సందడి నెలకొంది. ఏటా నిర్వహించే ఈ జాతరకు వేలాదిగా గిరిజనులు తరలివస్తారు. జాతరకు పొరుగున ఉన్న మహారాష్ట్రతో సహా సుదూర ప్రాంతాల నుండి ఉన్నతాధికారులు, ఆదివాసీ మెస్రం వంశీయులు, తదితర భక్తులు ఈ జాతరకు తరలివస్తారు. ఈ నెల 28న రాత్రి మహాపూజ, 31న ప్రజా దర్బార్ నిర్వహించడం జరుగుతుంది. ఇందుకోసం జిల్లా యంత్రాంగం పక్కగా ఏర్పాట్లు చేసింది.**

జాతర ఏర్పాట్లపై అధికారులు పనులు పూర్తి చేయాలని, జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసేలా ముందస్తుగా చర్యలు చేపట్టాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ముందుగా నాగోబా జాతరకు సంబంధించిన పరిసర ప్రాంతాలలో ఏర్పాట్లను పరిశీలించారు. మర్రిచెట్టు ప్రాంతం, కోనేరు, గోవాడ్, తైబజార్, స్టాల్స్, దేవాలయ ప్రాంతం, తదితర ప్రాంతాలలో చేపడుతున్న పనులను పరిశీలించి, పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జాతర ఏర్పాట్లు, చేపట్టవలసిన పనుల వివరాలను వివిధ శాఖల వారీగా అడిగి తెలుసుకున్నారు.



నాగోబా జాతర ఏర్పాట్లపై ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజార్షి షా, ఐటీడీఏ పీవో కుష్బూ గుప్తా, జిల్లా ఎస్పీ గౌస్ ఆలం, ఎండోమెంట్ అధికారులు,ఇతర జిల్లా ఉన్నతాధికారులతో ఇటీవల సమీక్ష సమావేశం నిర్వహించారు. ముఖ్యమైన శాఖలకు సంబంధించిన విధులను షిఫ్ట్ ల వారిగా కేటాయించడం జరిగిందనీ, వారం రోజుల పాటు జరిగే నాగోబా జాతరలో సంబంధిత అధికారులు విధులు నిర్వహించడం జరుగుతుందనీ అన్నారు. ముఖ్యమైన కూడళ్లలో ప్లెక్సీలు ఏర్పాటు చేయాలని, కంట్రోల్ రూమ్ ను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. భక్తులకు ఎక్కడ కూడా ఎలాంటి ఇబ్బందులూ తలెత్తకుండా చూడాలని, ప్రశాంతంగా దైవదర్శనం చేసుకొని, తిరుగు ప్రయాణం చేసేంత వరకు అన్ని చర్యలు చేపట్టడం జరుగుతుందని ఆయన తెలిపారు.

**నాగోబా జాతరకు సంబంధించి అన్ని పకడ్బందీ ఏర్పాట్లు**

చేయడం జరిగిందని, బారికేడ్లు, పోలీస్ బందోబస్తు, పోలీస్ క్యాంప్ ను ప్రతి ఏడాది లాగే ఏర్పాటు చేయడం జరుగుతుందని, జాతరకు వచ్చే భక్తులకు ట్రాఫిక్ సమస్యలు ఏర్పడకుండా అన్నిచోట్ల ప్రత్యేక పోలీసు బందోబస్తును తదితర ఏర్పాట్లు చేయడం జరుగుతుందని జిల్లా ఎస్పీ గౌస్ ఆలం ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గుప్తా మాట్లాడుతూ.. వారం రోజుల పాటు జరిగే జాతరలో ఆటంకాలు కలగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు.

# దామోదర్ క్షేమమే..

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో (నినాదం):**

ఈ నెల 16, 17 న చత్తీస్‌ఘడ్ రాష్ట్రంలోని దక్షిణ బస్తర్ కాంకేర్, మారేడుబాక అడవుల్లో మావోయిస్టులకు, పోలీసులకు మధ్య జరిగిన ఎదురు కాల్పుల్లో మావోయిస్టు పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, మలేషియా చీఫ్ బడే చొక్కారావు అలియాస్ దామోదర్‌కు ఎలాంటి హానీ జరగలేదని, ఆయన క్షేమంగానే ఉన్నట్లు మావోయిస్టు పార్టీ లేఖను విడుదల చేసింది. ఈ మేరకు శనివారం ఆ పార్టీ సౌత్ సబ్ జోనల్ బ్యూరో అధికార ప్రతినిధి సమత ఒక ప్రకటన విడుదల చేశారు. రెండు రోజుల్లో జరిగిన ఎదురుకాల్పుల్లో మావోయిస్టు పార్టీ తెలంగాణ రాష్ట్ర కమిటీ సెక్రటరీ దామోదర్ అలియాస్ బడే చొక్కారావు మృతి చెందినట్లు పోలీసులే ఒక ఫేక్ ప్రకటన విడుదల చేశారని ఆరోపించారు. అది బూటకపు ఎన్‌కౌంటర్ అని అన్నారు. ఈ ఎదురు కాల్పుల్లో ఎనిమిది మంది మవోయిస్టులు, నలుగురు గ్రామస్తులు మరణించారని తెలిపారు. ఆపరేషన్ కగార్ పేరుతో కేంద్ర, రాష్ట్ర బలగాలు అరాచకం సృష్టిస్తున్నాయని పార్టీ పేర్కొంది. జనవరి 16,17న 8వేల మంది భద్రతా బలగాలతో నాలుగు గ్రామాలపై దాడులకు పాల్పడ్డారని, ఈ ఘటనలో గాయపడ్డ ప్రజలకు వైద్య సేవలందించేందుకు వెళ్లిన వారిని ఎన్ కౌంటర్ పేరిట చంపేశారని ఆరోపించారు. పూజారి కాంకేర్ ఘటన తరువాత మావోయిస్టుల పేరిట లేఖలు విడుదల చేసిన పోలీసులు ప్రజల్లో అయోమయం సృష్టించే ప్రయత్నం చేశారన్నారు. కార్పొరేటీకరణకు వ్యతిరేకంగా బ్రాహ్మణీయ ఫాసిస్టు ప్రభుత్వానికి, కగార్ యుద్ధానికి వ్యతిరేకంగా పోరాటం చేయాలని సమత పిలుపునిచ్చారు.

# విజయసాయిరెడ్డి రాజీనామాను ఆమోదించిన రాజ్యసభ ఛైర్మన్

**న్యూఢిల్లీ, నినాదం:**

రాజ్యసభ ఛైర్మన్, ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్‌కు విజయసాయిరెడ్డి తన రాజీనామా పత్రం సమర్పించారు. వ్యక్తిగత కారణాలతో రాజకీయాల నుంచి తప్పుకుంటున్నట్లు విజయసాయిరెడ్డి శుక్రవారం సంచలన ప్రకటన చేశారు. చెప్పినట్లుగానే శనివారం నాడు రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేయగా, తన రాజీనామాను ఉపరాష్ట్రపతి వెంటనే ఆమోదించారని విజయసాయిరెడ్డి తెలిపారు. అనంతరం ఢిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడారు. లండన్ పర్యటనలో ఉన్న వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డితో ఫోన్లో మాట్లాడిన తరువాతే ఈ నిర్ణయం తీసుకున్నాను. వెన్నుపోటు వ్యాపారాలు, వెన్నుపోటు రాజకీయాలు నాకు తెలియవు. రాజకీయాల నుంచి కేసుల నుంచి ఎందుకు తప్పిస్తారు. నేను అబద్ధం చెప్పడం లేదు. నా మీద ఎలాంటి ఒత్తిడి లేదు. ఏదైనా ఉంటే ధైర్యంగా ఎదుర్కొనే తత్వం నాది. కేసులకో, ఎవరికో భయపడే వ్యక్తిని కాదు. భయమనేది నా బ్లడ్ లోనే లేదు. పదవికి న్యాయం చేయడం లేదని భావించి రాజీనామా చేయాలని నిర్ణయం తీసుకున్నాను. ఎవరికైనా దమ్ముంటే నేను డబ్బులు తీసుకుని రాజీనామా చేసినట్లు నిరూపించండి' అని విజయసాయిరెడ్డి సవాల్ విసిరారు. మా వియ్యకుండు నా క్లాస్ మేట్. తరువాత నేను ఛార్టెడ్ అకౌంటెంట్ అయ్యాను. ఆయన వ్యాపారంలోకి వెళ్లారు. నా కూతుర్ని ఆయన కొడుకుకు సంబంధం చేసుకున్నప్పుడే మరోసారి కలిశాను. వాళ్లకు ఏ వ్యాపారాలు ఉన్నాయో నాకు పూర్తిగా తెలియదు. నేను నిరంతరం నా పనులు, రాజకీయాలపై మాత్రమే ఫోకస్ చేశా. కేవీ రావుతో ఎలాంటి వ్యాపార సంబంధాలు లేవు. కాకినాడ పోర్ట్ విషయంలో నాకు ఏ సంబంధం లేదు. కానీ నన్ను ఏ2గా చేర్చారు. విక్రాంత్ రెడ్డిని కేవీ రావు వద్దకు పంపింది నేనే అనేది నిజం కాదు. రాజకీయాల నుంచి తప్పుకుంటే నేను బలహీనుడ్ని అవుతాను. నాకు ఏ ప్రయోజనం ఉంటుందో మీరే చెప్పండి (మీడియాకు విజయసాయిరెడ్డి ప్రశ్న). ఓ పార్టీలో జనరల్ సెక్రటరీగా, అటు రాజ్యసభ సభ్యుడిగా న్యాయం చేయలేకపోతున్నాను. ఆ స్థానంలో మెరుగైన వ్యక్తి రావాలని భావించి వ్యక్తిగత కారణాలతోనే రాజీనామా చేశా. ప్రస్తుతానికి రాజ్యసభ సభ్యత్వానికే రాజీనామా చేశా. వైసీపీ సభ్యుడిగా త్వరలో రాజీనామా చేస్తాను. నా రాజీనామా కూటమికే ప్రయోజనం చేకూరుస్తుంది. ఏ పదవులు ఆశించిగానీ, ప్రయోజనం కోసమో, కేసుల మాఫీ కోసమో రాజీనామా అనేది నిజం కాదు. ఓ మహిళ గురించి తనతో సంబంధం ఉందని దుష్ప్రచారం చేస్తే న్యాయపోరాటం చేశా. తప్పుడు వార్తలు ప్రచారం చేయొద్దు. బీజేపీలో ఎంపీ కావడం, గవర్నర్ పదవి ఆశించడం లాంటి ఉద్దేశంతో రాజీనామా చేయలేదు. విదేశాల్లో పర్యటించా, ఎన్నో విషయాలు నేర్చుకున్నా. విజయసాయిరెడ్డి విశాఖపట్నం దోచేశాడని ప్రచారం జరిగింది. మంచి పౌండ్, ప్రాస ఉందని బాగా ప్రచారం చేశారు. కూతురు, అల్లుడు వాళ్లకు బాగానే ఆస్తులున్నాయి. వారి వ్యాపారాలతో నాకు లింక్ పెడితే చేసేదేం లేదు. రాజకీయాల నుంచి తప్పుకుంటున్నట్లు మరోసారి చెబుతున్న. వైసీపీ 2019లో 151 సీట్లు నెగ్గింది, 2024లో 40 శాతం ఓటింగ్ సాధించింది. అత్యంత ప్రజాధరణ కలిగిన నేత జగన్. నాలాంటి వాళ్లు 1000 మంది పార్టీని వీడినా జగన్ కు ఎలాంటి నష్టం లేదని' విజయసాయిరెడ్డి స్పష్టం చేశారు.

# త్రిపుర గవర్నర్ ఫోన్ ట్యాపింగ్

**హైదరాబాద్, నినాదం:**

ఫోన్ ట్యాపింగ్ కేసుల్లో పోలీసులు దర్యాప్తును ముమ్మరం చేశారు. త్రిపుర గవర్నర్ ఇంద్రసేనారెడ్డి ఫోన్ ట్యాపింగ్ అయినట్లు పోలీసులు గుర్తించారు. 2023 నవంబర్ నుంచి 15 రోజుల పాటు ఆయన ఫోన్‌ను ట్యాప్ చేసినట్లు సమాచారం. ఈ వ్యవహారంలో గవర్నర్ పీఏ నర్సింహ స్టేట్మెంట్‌ను జూబ్లీహిల్స్ పోలీసులు రికార్డు చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తన ఫోన్ ట్యాపింగ్ అయిందని ఇంద్రసేనారెడ్డి ఇప్పటికే చెప్పిన విషయం తెలిసిందే. దర్యాప్తులో భాగంగా ఆయన పీఏ స్టేట్మెంట్‌ను పోలీసులు రికార్డ్ చేశారు.ప్రతిపక్ష నేతలు, ప్రజా సంఘాల నేతలే టార్గెగా గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఫోన్ ట్యాపింగ్‌కు పాల్పడిరదని, ఇందులో నాటి ఇంటెలిజెన్స్ చీఫ్ ప్రభాకర్ రావు కీలకంగా వ్యవహరించారని మాజీ డీఎస్పీ దుగ్యాల ప్రణీత్ రావు విచారణలో గుట్టు బయట పెట్టిన సంగతి తెలిసిందే. దీంతో ప్రభాకర్?రావును ఈ కేసులో ప్రధాన నిందితుడి(ఏ1)గా పోలీసులు చేర్చారు. ఫోన్ ట్యాపింగ్ జరిగిన విధానాన్ని విచారణలో దర్యాప్తు అధికారులకు ప్రణీత్ రావు, భుజంగరావు, తిరుపతన్న వెల్లడిరచారు. నాడు ఇంటెలిజెన్స్ చీఫ్?గా ఉన్న ప్రభాకర్ రావు ఆదేశాల మేరకే ఫోన్ ట్యాపింగ్ చేసినట్టు ఒప్పుకున్నారు. నాటి ప్రభుత్వ పెద్దలు, ప్రభాకర్ రావు నుంచి అందిన ఫోన్? నంబర్ల ఆధారంగా ట్యాపింగ్ చేసేవాళ్లమని తెలిపారు. వందల సంఖ్యలో ఫోన్ నంబర్స్ అందేవని చెప్పారు. అప్పటి ప్రతిపక్ష నేత రేవంత్ రెడ్డి, ఆయన కుటుంబ సభ్యుల ఇండ్ల పరిసరాల్లో ట్యాపింగ్ సెంటర్స్ ఏర్పాటు చేశామని వెల్లడిరచారు. ఫోన్ ట్యాపింగ్ ద్వారా సేకరించిన సమాచారాన్ని ప్రభాకర్‌రావుకు అందించేవాళ్లమని తెలిపారు. అసెంబ్లీ ఫలితాలు వెలువడిన వెంటనే ప్రభాకర్‌రావు ఆదేశాల మేరకు ట్యాపింగ్ డివైజ్?లు, హార్డ్ డిస్క్?లను ధ్వంసం చేసినట్లు ఈ ముగ్గురూ విచారణలో అంగీకరించినట్టు పోలీసులు ఇప్పటికే పేర్కొన్నారు.

# వ్యాపారులు చేస్తున్నప్పుడు ఐటీ దాడులు సహజమే

**18 ఏళ్ల తరువాత తమ సంస్థపై దాడులు**
**దాడులపై అబద్ధపు ప్రచారాలు మాత్రం చేయకండి**
**కార్యాలయాల్లో రూ.20లక్షల లోపే నగదు : దిల్‌రాజ్**

హైదరాబాద్ : టాలీవుడ్ ప్రముఖ నిర్మాత దిల్ రాజు నివాసంలో, ఆఫీసుల్లో నాలుగు రోజుల పాటు ఐటీ రెయిడ్స్ జరిగిన విషయం తెలిసిందే. ఈ దాడులపై నిర్మాత దిల్ రాజు శనివారం మీడియాతో మాట్లాడారు. వ్యాపారాలు చేస్తున్నప్పుడు ఐటీ రెయిడ్స్ జరగడం సాధారణమేనని వివరణ ఇచ్చారు. తనతో పాటు సినీ, వ్యాపార ప్రముఖుల పైనా సోదాలు జరిగాయని దిల్ రాజు గుర్తుచేశారు. తమ సంస్థలపై 18 ఏళ్ల తర్వాత ఇప్పుడు రెయిడ్స్ జరిగాయని వివరించారు. ఆదాయపన్ను శాఖ వారు రొటీన్ గా రెయిడ్స్ జరుపుతుంటారని చెప్పారు. తమ సంస్థలకు సంబంధించిన అకౌంట్స్ బుక్స్ చూసి ఐటీ అధికారులే ఆశ్చర్యపోయారని, అకౌంట్స్ అన్నీ క్లియర్ గా ఉన్నాయని చెప్పారన్నారు. అధికారులు వచ్చినపుడు తన ఇంట్లో, ఆఫీసుల్లో మొత్తం రూ.20 లక్షల లోపు నగదు ఉందని చెప్పారు. ఐటీ దాడులు జరుగుతున్నపుడు ఇంట్లో నుంచి ఎవరినీ బయటకు వెళ్లనివ్వరని గుర్తుచేశారు. తన నివాసంపై, ఆఫీసులో జరిగిన ఐటీ దాడుల విషయంలో పుకార్లు ప్రచారం చేయొద్దని మీడియాకు దిల్ రాజు విజ్ఞప్తి చేశారు. ఐటీ దాడులతో తన తల్లికి గుండెపోటు వచ్చిందని ప్రచారం జరిగిందని మీడియాలో ప్రసారం చేశారని విమర్శించారు. తన తల్లి వయసు 81 ఏళ్లని, ఈ నెల 19న (ఐటీ సోదాలు జరుగుతున్న రోజు) ఊపిరితిత్తుల ఇన్ ఫెక్షన్ కారణంగా అస్వస్థతకు గురయ్యారని చెప్పారు. ఆసుపత్రికి వెళ్లి చికిత్స తీసుకుని ప్రస్తుతం ఇంట్లోనే విశ్రాంతి తీసుకుంటున్నారని తెలిపారు.

# నేటినుంచి 4 నూతన పథకాల ప్రారంభం

- రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి
- నూతన పథకాల ప్రారంభ ఏర్పాట్లపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన సీఎస్




**నారాయణపేట ప్రతినిధి, జనవరి 25(నినాదం న్యూస్):** జనవరి 26 గణతంత్ర దినోత్సవ నుంచి 4 నూతన పథకాల అమలు ప్రారంభం చేయడం జరుగుతుందని రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి అన్నారు. శనివారం రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి నూతన పథకాల ప్రారంభ ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన పథకాల ప్రారంభ ఏర్పాట్లు మాట్లాడుతూ..గ్రామ, వార్డు సభలను సమర్థవంతంగా నిర్వహించినందుకు అధికారులను ముందుగా అభినందనలు తెలిపారు. గణతంత్ర దినోత్సవం నుంచి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, నూతన రేషన్ కార్డుల జారీ పథకాలను లాంఛనంగా ప్రతి మండలంలో ఒక గ్రామంలో ప్రారంభించేందుకు ప్రభుత్వం నిర్ణయించిందని అన్నారు. ప్రతి మండలంలో 250 నుంచి 400 వరకు ఇండ్లు ఉన్న గ్రామాలను స్థానిక ప్రజా ప్రతినిధులతో సమన్వయం చేసుకుంటూ ఈ గ్రామాలను ఎంపిక చేయాలన్నారు. ప్రజా పాలన ప్రారంభించే గ్రామాల జాబితా, గ్రామాలలో 4 పథకాల లబ్ధిదారుల వివరాలను నిర్ణీత నమూనాలో పంపాలని కలెక్టర్లకు సీఎస్ తెలిపారు. ఎంపిక చేసిన గ్రామాలలో మధ్యాహ్నం ఒంటి గంటకు 4 పథకాలను అధికారికంగా ప్రారంభించాలని అన్నారు. నూతన పథకాల ప్రారంభోత్సవ కార్యక్రమం పండుగ వాతావరణంలో జరగాలని, 4 పథకాలకు సంబంధించి లబ్ధిదారుల ప్రొసీడింగ్స్ కార్యక్రమానికి వచ్చేలా చూడాలని, లబ్ధిదారుల వివరాలను గ్రామాలలో ప్రదర్శించాలని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, ట్రైనీ కలెక్టర్ గరిమా నరుల, జెడ్పీ సీఈవో భాగ్యలక్ష్మి, డీఆర్డీఓ మొగులప్ప, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జాన్ సుధాకర్, హౌసింగ్ పిడి శంకర్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# టాస్క్ శిక్షణ కేంద్రం ఏర్పాటు గొప్పవరం

- ప్రజలకు అవసరమయ్యే విద్యనే అభ్యసించాలి
- రాష్ట్ర మంత్రి ధనసరి అనసూయ సీతక్క




**ములుగు ప్రతినిధి, (నినాదం న్యూస్):** జిల్లాలోని నిరుద్యోగ యువతకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు పొందేందుకు ప్రతిభ పరిజ్ఞానం అభివృద్ధి చేసుకోవడానికి టాస్క్ శిక్షణ కేంద్రం ఏర్పాటు చేయడం గొప్ప వరంగా ఉందని, నిరుద్యోగ యువతకు విజయ జీవితాంతం సంతోషాన్నిస్తుందని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలో జిల్లాలోని నిరుద్యోగ యువత యువకులకు ప్రతిభ, పరిజ్ఞానం పెంపొందించుకోవడం కోసం ఏర్పాటు చేసిన టాస్క్ సెంటర్ ను కలెక్టర్ దివాకర్ టి.ఎస్., గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్‌లతో కలిసి మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ టాస్క్ సెంటర్ ఏర్పాటు చేయడం వలన మారుమూల ప్రాంతాలలోని యువతి, యువకులకు ఎంతగానో దోహదపడుతుందని, ప్రతిభా పరిజ్ఞానం లేకపోతే ఉన్నత చదువులు చదివినా లాభం ఉండదని అన్నారు. శిక్షణ పొందే క్రమంలో కొంత కష్టంగా ఉన్నప్పటికీ శిక్షణ పొందిన వారు ఉద్యోగ అవకాశాలు పొందుతారని, కష్టపడి చదివిన వారేకే విజయం దరి చేరుతుందని అన్నారు. నేటి కాలంలో కంప్యూటర్ పరిజ్ఞానం అనేది మామూలుగా మారిపోయిందని, ఐటీ రంగం పోయి ఆర్టిఫిషియల్ ఇంటిలెన్స్ యుగం వచ్చిందని అన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తాను చిన్నప్పటి నుండి కష్టపడి చదివిన పరిస్థితులను యువతకు వివరించారు. ఒక కుటుంబం బాగుపడాలంటే ఒకరికి ఉద్యోగం ఉండాలని, ప్రైవేట్, ప్రభుత్వ ఉద్యోగమైన వచ్చిన అవకాశాన్ని వదల వద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో టాస్క్ సీఈఓ శ్రీకాంత్ సిన్హా, సీఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి, రీజినల్ సెంటర్ హెడ్ ఈ .సవీన్‌రెడ్డి, క్లస్టర్ మేనేజర్ ఎం.సుధీర్, రిలేషన్‌షిప్ మేనేజర్ ఎం. రామకృష్ణ, సెంటర్ మేనేజర్ కె.మురళీకృష్ణ, సంబంధిత అధికారులు, యువతీయువకులు, తదితరులు పాల్గొన్నారు.

**రోడ్డు భద్రత నియమాలను పాటించాలి - మంత్రి సీతక్క**

రోడ్డు భద్రత నియమావళిని ప్రతి ఒక్కరూ పాటిస్తూ ప్రమాదాల నివారణకు కృషి చేయాలని, మన జీవితానికి మనమే భద్రత అని గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. శనివారం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల కార్యక్రమంలో భాగంగా శ్రీ కేవీ రన్నింగ్ పోటీలు సాధన స్కూల్ నుండి ములుగు బస్టాండ్ యూటర్న్ నుండి సాధన స్కూల్ వరకు నిర్వహించారు. జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్, జిల్లా కలెక్టర్ దివాకర టీ.ఎస్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ బానోతు రవిచందర్, జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రెసిడెంట్ పైడాకుల అశోక్ తో కలిసి ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వాహనాలు నడుపడంలో తప్పులు చేస్తూ ఎదుటి వారి ప్రాణాలను తీసి హక్కు ఎవరికీ లేదని, ప్రతి ఒక్కరూ క్రమశిక్షణ నియంత్రణ అలవర్చుకోవాలని సూచించారు. నేడు అధిక సంఖ్యలో రోడ్డు ప్రమాదాలు తప్పు దారులలో వాహనాలను నడపటం, అధిక వేగం, హెల్మెంట్ ధరించకపోవడం, మద్యం సేవించి వాహనాలను నడపడం వలన చోటుచేసుకుని ఎంతో విలువైన ప్రాణాలను కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎంపీ బలరాం నాయక్ మాట్లాడుతూ జిల్లా గిరిజన ప్రాంతంతో కూడి ఉందని, రోడ్డు భద్రత నియమావళిని పూర్తిగా అవగాహన చేసుకున్న అనంతరమే వాహనాలు నడపాలని అన్నారు. జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్. మాట్లాడుతూ తాను కళాశాలలో విద్యను అభ్యసిస్తున్న సమయంలో రోడ్డు నియమావళిని పూర్తిస్థాయిలో అవగాహన చేసుకున్నానని, ప్రతి ఒక్కరి జీవితం ఎంతో విలువైనదని అన్నారు. జీవితం పోతే తిరిగి రాదని, రోడ్డు ప్రమాదాలలో విలువైన ప్రాణాన్ని తీసుకోవద్దని వికలాంగులుగా మారవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు శాఖ అధికారులు, సిబ్బంది, వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు, ప్రజా ప్రతినిధులు, యువతి యువకులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎల్ఐసీ బస్సు సాయం.. పేద విద్యార్థులకు ప్రోత్సాహం..

## గోల్డెన్ జూబ్లీ ఫౌండేషన్ సౌజన్యంతో స్ఫూర్తి ఫౌండేషన్‌కు వితరణ




**మేడ్చల్, జనవరి 25(నినాదం న్యూస్):** మేడ్చల్‌లోని స్ఫూర్తి ఫౌండేషన్‌కు ఎల్ఐసీ గోల్డెన్ జూబ్లీ ఫౌండేషన్ సహాయంతో స్కూల్ బస్సును శనివారం అందజేశారు. ఈ కార్యక్రమానికి ఎల్ఐసీ జోనల్ మేనేజర్ పునీత్ కుమార్ ముఖ్య అతిథిగా విచ్చేసి, స్కూల్ బస్సును ట్రస్ట్ డైరెక్టర్ శ్రీమతి తేజస్వినికి అందజేశారు. ఈ సందర్భంగా పునీత్ కుమార్ మాట్లాడుతూ,ఎల్ఐసీ గోల్డెన్ జూబ్లీ ఫౌండేషన్ విద్య మరియు ఆరోగ్య రంగాలలో అనేక సేవా కార్యక్రమాలు చేపడుతోందని, ఆసుపత్రులు, పాఠశాలలు, లైబ్రరీలు, కంప్యూటర్ సెంటర్లు నిర్మించడంతో పాటు వృద్ధాశ్రమాలు, వసతి గృహాలకు కూడా సహాయం అందిస్తోందని తెలిపారు. పేద పిల్లలకు ఉచితంగా విద్య, ఆహారం, బట్టలు అందిస్తూ స్ఫూర్తి ఫౌండేషన్ గొప్ప సేవ చేస్తోందని ఆయన ప్రశంసించారు. స్ఫూర్తి ఫౌండేషన్ మేనేజింగ్ ట్రస్టీ శ్రీ వుయ్యూరి శ్రీవ్యాలు మాట్లాడుతూ, తమ పాఠశాలలో 180 మంది విద్యార్థులు ఉన్నారని, ఇప్పుడు ఎల్ఐసీ సహాయంతో స్కూల్ బస్సు కూడా అందుబాటులోకి వచ్చిందని తెలిపారు. పరిసర గ్రామాలలోని పేద తల్లిదండ్రులను తమ పిల్లలను పాఠశాలకు పంపించేలా ప్రోత్సహిస్తున్నామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్ఐసీ అధికారులు జిబివి రామయ్య, జి మధు సుధన్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో మాదిగలకు 12శాతం రిజర్వేషన్లు కల్పించాలి

- మాదిగ జేఏసీ వ్యవస్థాపక అధ్యక్షులు పిడమర్తి రవి



**ఖమ్మం, జనవరి 25 (నినాదం,న్యూస్):** తెలంగాణలో మాదిగల జనాభా ప్రకారం 12 శాతం రిజర్వేషన్లు కల్పించాలని, జిల్లాల వారీగా వర్గీకరణ చేపట్టాలని మాదిగ జేఏసి వ్యవస్థాపక అధ్యక్షులు పిడమర్తి రవి రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మేము ఎస్సీ వర్గీకరణ 7శాతం గల కృష్ణ మాదిగ డిమాండ్‌కు పూర్తిగా వ్యతిరేకం అన్నారు. ఖమ్మం ప్రెస్ క్లబ్‌లో శనివారం మాదిగ జేఏసీ, ఎస్సీ ఉప కులాల సంఘ నాయకులతో కలిసి ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో పిడమర్తి రవి మాట్లాడుతూ... మాదిగ జేఏసీ డిమాండ్ ప్రకారం తెలంగాణ మాదిగలకు 12 శాతం రిజర్వేషన్లు కల్పించాలని, జిల్లాల వారిగా వర్గీకరణ జరగాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేస్తున్నామన్నారు.


**మాదిగలను మోసం చేసింది బిజెపి పార్టీ..**

సికింద్రాబాద్ పెవిలియన్ గ్రౌండ్లో మోడీ మీటింగ్ పెట్టి పార్లమెంట్లో చట్టం చేస్తానని మోసం చేసిండు. ఇంతలో సుప్రీంకోర్టు తీర్పు వచ్చింది. అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికలలో బిజెపికి ఓట్లు వేయించుకున్న మోడీని పార్లమెంట్ లో చట్టం చేయాలని కృష్ణ మాదిగ బిజెపిని ఎందుకు డిమాండ్ చేయడం లేదన్నారు. బిజెపి పాలిత రాష్ట్రాలలో ఎక్కడా వర్గీకరణ ఎందుకు అమలు జరగడంలేదని నిలదీశారు. హైదరాబాద్ డప్పుల మోతకు వచ్చేది ఎమ్మార్పీఎస్ ముసుగులోని బిజెపి, ఆర్ఎస్ఎస్, బీఆర్ఎస్ వాళ్లేనని విమర్శించారు. వర్గీకరణ రావద్దని కోరుకునే వారిలో కృష్ణ మాదిగ, వివేక్ లు ఉన్నారన్నారు. కృష్ణ మాదిగ ఉద్యమం మొత్తం బిజెపి కోసం, వివేక ఉద్యమం కేవలం మంత్రి పదవి కోసమేనని దుయ్యబట్టారు.

**సీఎం రేవంత్ రెడ్డిని ఒప్పించి వర్గీకరణ చేద్దాం రా..**

సుప్రీం తీర్పుకు వెంటనే వర్గీకరణను అమలు చేస్తానని హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వర్గీకరణ అమలుతో పాటు 30 ఏళ్లుగా నష్టపోయిన మాదిగల అభివృద్ధి కోసం ఆయనను కన్విన్స్ చేసి ఇందిరమ్మ ఇండ్లు, డబుల్ బెడ్రూమ్ లు, లోన్లు, ఉద్యోగాలు ఇప్పించాలని కోరారు. అదేవిధంగా ఫిబ్రవరి 2న హైదరాబాద్ ఆర్ట్స్ కళాశాలలో విద్యార్థి యువగర్జన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో మాదిగ జేఏసీ రాష్ట్ర నాయకులు మట్టి గురుమూర్తి, మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షులు కొరిపల్లి శ్రీనివాస్, డక్కలి సంఘం రాష్ట్ర అధ్యక్షులు కర్నే రామారావు, బుడగ జంగం రాష్ట్ర అధ్యక్షులు మోటం సైదులు, తెలంగాణ మాదిగ పోరాట సంఘం ఎల్ వెంకటేశ్వర్లు, చర్మకారుల అధ్యక్షురాలు ఇటికల లత, వడ్డెర సంఘం నాయకులు బత్తుల నగేష్, రాయల రాంబాబు, విజయ్ కుమార్, గద్దల వేణుబాబు, మేకల సత్యనారాయణ, మురళి, కనకపూడి వీరస్వామి, కొండపల్లి మధు, నంద్రు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలు పరిష్కరించాలి



**హైదరాబాద్, జనవరి 25(నినాదం న్యూస్):** ఈస్ట్ కాకతీయ నగర్ ప్రాంతంలోని ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను పరిష్కరించాలని వినాయక్ నగర్ డివిజన్, ఈస్ట్ కాకతీయ నగర్ కమిటీ సభ్యులు గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ శ్రీమతి మోతే శ్రీలత శోభన్ రెడ్డి, టిటియుసి రాష్ట్ర అధ్యక్షులు మోతే శోభన్ రెడ్డిని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సమస్యలపై డిప్యూటీ మేయర్ వెంటనే స్పందిస్తూ సంబంధిత అధికారులతో మాట్లాడి, బాక్స్ డ్రైన్ సమస్యలతో పాటు శానిటేషన్ సంబంధిత సమస్యలపై తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు.

---

**यूनियन बैंक ऑफ इंडिया / Union Bank of India** — भारत सरकार का उपक्रम / A Government of India Undertaking

**గద్వాల్-II బ్రాంచ్ (Sol Id-01561) - మహబూబ్‌నగర్ రీజియన్**

సంప్రదించు నెం.8847877121 ఇ-మెయిల్ ఐడి : ubin0801569@unionbankofindia.bank

Ref : 01561/SARFAESIA/Possession Notice/16529089/2024-25, తేది : 20.01.2025

**స్వాధీనతా ప్రకటన**
{సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్-2002లోని రూల్ 8(1)}
(స్థిరాస్తి కొరకు)

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (రెండవ) యాక్ట్ 2002 (యాక్ట్ నెం. 54 ఆఫ్ 2002) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, గద్వాల్-2 బ్రాంచ్ (Sol Id-01561)** వారు అధీకృత అధికారి అయిన క్రింది సంతకముదారు జారీ చేసిన **డిమాండ్ నోటీసు తేది : 30.10.2024** ప్రకారము దిగువ తెలిపిన రుణగ్రహీతలను నోటీసులో తెలిపిన బకాయి మొత్తం **రూ.11,88,155/- (రూపాయలు పదకొండు లక్షల ఎనభై ఎనిమిది వేల ఒక వంద యాభై ఐదు మాత్రమే)** + ఈ తేది వరకు వడ్డీ మరియు ఇతర ఛార్జీలను సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించమని కోరడమైనది.

**దరఖాస్తుదారు: శ్రీ కె విజయ్ కుమార్ అలియాస్ విజయ్ కుమార్ కేదాసు తండ్రి కె వెంకయ్య, చిరునామా-1:** ఇంటి నెం. 7-44-99/2, కేశవ నగర్, గద్వాల్ పోస్ట్ మరియు జిల్లా, తెలంగాణ రాష్ట్రం-509125. **చిరునామా-2:** ఫ్లాట్ నెం.305, జివి హైట్స్, ధన ఫ్యాక్టరీ వెనుక, ప్లాట్ నెం.85, 86, 95 & 96, సర్వే నెం.770, గద్వాల్ పోస్ట్ & జిల్లా, తెలంగాణ రాష్ట్రం-509125, మొబైల్ నెం. 9912719391 & 9490164941, ఇ-మెయిల్ ఐడి: vijaykumar.sewa@gmail.com.

**సహ దరఖాస్తుదారు: శ్రీమతి కె భవానీ భవానీ కేదాసు భర్త విజయ్ కుమార్ కె, చిరునామా-1:** ఇంటి నంబర్ 7-44-99/2, కేశవ నగర్, గద్వాల్ పోస్ట్ మరియు జిల్లా, తెలంగాణ రాష్ట్రం-509125. **చిరునామా-2:** ఫ్లాట్ నెం.305, జివి హైట్స్, ధన ఫ్యాక్టరీ వెనుక, ప్లాట్ నెం.85, 86, 95 & 96, సర్వే నెం.770, గద్వాల్ పోస్ట్ & జిల్లా, తెలంగాణ రాష్ట్రం-509125, మొబైల్ నెం. 9912719391 & 9490164941.

సదరు రుణగ్రహీత బకాయి మొత్తమును చెల్లించుటలో విఫలమైనందున, సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్స్‌లోని రూల్ 8తో చదువబడు సదరు చట్టములోని సెక్షన్ 13(4) క్రింద అతనికి/ ఆమెకు సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ క్రింద తెలిపిన ఆస్తిని ఈ క్రింది సంతకముదారు **2025 జనవరి, 25వ తేదీన స్వాధీనము** చేసుకోవడమైనదని రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమైనది.

కావున ప్రత్యేకించి రుణగ్రహీతను మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తితో ఎటువంటి లావాదేవీలు జరుపకూడదనియు, ఒక వేళ జరిపినట్లయితే **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, గద్వాల్-2 బ్రాంచ్ (Sol Id-01561)** వారికి చెందవల్సిన బకాయి మొత్తం **రూ.11,88,155/- (రూపాయలు పదకొండు లక్షల ఎనభై ఎనిమిది వేల ఒక వంద యాభై ఐదు మాత్రమే)** మరియు దానిపై వ్యయాల క్రింద వర్తించును.

సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు లభించే సమయానికి సంబంధించి సదరు చట్టములోని సెక్షన్ 13 యొక్క ఉప సెక్షన్ (8)లోని నిబంధనలను గమనించవలసిందిగా రుణగ్రహీతలను కోరడమైనది.

**ఆస్తి షెడ్యూల్**

శ్రీ విజయ్ కుమార్ కె. తండ్రి కె. వెంకయ్యకు చెందియుండి, తెలంగాణ రాష్ట్రం- 509125, గద్వాల్ పోస్ట్ & జిల్లా, ధన ఫ్యాక్టరీ వెనుక, సర్వే నెం.770లో ప్లాట్ నెం.85, 86, 95 & 96పై జివి హైట్స్‌లో 1066.40 చ.గ.ల మొత్తం భూమి విస్తీర్ణంలో 38.08 చ.గ.ల విస్తీర్ణం గల భూమి అవిభాజ్యవాటాతో పాటు కామన్ ఏరియాతో కలిపి ప్లింత్ ఏరియా 1060 చ.అ.ల ఏరియా కలిగియుండి 3వ అంతస్తులోని ఫ్లాట్ నెం.303తో గల నివాస ఫ్లాట్ యావత్తు. **ఫ్లాట్ నెం.303 సరిహద్దులు : తూర్పు :** ఖాళీ ప్రదేశం, **పడమర :** కారిడార్, **ఉత్తరం :** ఫ్లాట్ నెం.302, **దక్షిణం :** ఫ్లాట్ నెం.304. **మొత్తం భూమి సరిహద్దులు : తూర్పు :** ప్లాట్ నెం.83 & 84, **పడమర :** ప్లాట్ నెం.87 & 94, **ఉత్తరం :** 33'-0" ఫీట్ల వెడల్పు రోడ్, **దక్షిణం :** 33'-0" ఫీట్ల వెడల్పు రోడ్.

**తేది: 20-01-2025** — చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి,
**ప్రదేశం: గద్వాల్** — గద్వాల్-2 బ్రాంచ్ (Sol Id-01561), యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

---

**यूनियन बैंक ऑफ इंडिया / Union Bank of India** — भारत सरकार का उपक्रम / A Government of India Undertaking

**కొత్తకోట బ్రాంచ్ (Sol Id:03341)- మహబూబ్‌నగర్ రీజియన్**

Contact No.: 9000351153; e-mail Id: ubin0803341@unionbankofindia.Bank

Ref: 03341/SARFAESIA/POSSESSION NOTICE/35320687/2024-25 DATE: 20.01.2025

**స్వాధీనతా ప్రకటన**
(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(1))
(స్థిరాస్తి కొరకు)

అది అలావుండగా, **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కొత్తకోట బ్రాంచ్ (Sol Id: 03341)** వారి అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (సెకండ్) యాక్ట్, 2002 (యాక్ట్ నెం. 54 ఆఫ్ 2002) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నందలి రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ **30.10.2024** తేదీతో **డిమాండ్ నోటీసు** జారీ చేసినారు.

**రుణగ్రహీత/దరఖాస్తుదారు: శ్రీ ఈగపురి జనార్ధన్ రెడ్డి, తండ్రి ఈగపురి బాల్ రెడ్డి,**
**చిరునామా:** ఇం.నెం.22-48/1, దండుగడ్డ, వనపర్తి రోడ్, కొత్తకోట, వనపర్తి జిల్లా, తెలంగాణ- 509381, ఫోన్ నెం: 9490003516

**కో- ఆబ్లిగెంట్: శ్రీ ఈగపురి బాల్ రెడ్డి, తండ్రి ఈగపురి బుద్దా రెడ్డి,**
**చిరునామా:** ఇం.నెం. 22-48/1, దండుగడ్డ, వనపర్తి రోడ్, కొత్తకోట, వనపర్తి జిల్లా, తెలంగాణ- 509381, ఫోన్ నెం: 9985562849

**హామీదారు: శ్రీ సూరా నాగరాజు, తండ్రి సూర సత్యనారాయణ**
**చిరునామా:** ఇం.నెం. 19-108, పెట్రోల్ పంప్ ఎదురుగా, కొత్తకోట, వనపర్తి జిల్లా, తెలంగాణ- 509381.

సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోపుగా నోటీసు నందు తెలియజేయబడిన మొత్తం **రూ. 12,46,860/- (రూపాయలు పన్నెండు లక్షల నలభై ఆరు వేల ఎనిమిది వందల అరవై మాత్రమే) + వడ్డీ + ఇప్పటి వరకు అయిన ఇతర ఛార్జీలను** చెల్లించవలసిందిగా **రుణగ్రహీత/లను** కోరడమైనది.

రుణగ్రహీత బకాయి మొత్తమును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున సదరు రూల్స్‌లోని రూల్ 8తో చదువబడు సదరు యాక్ట్ యొక్క సెక్షన్ 13(4) క్రింద అతనికి/ ఆమెకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని ఇచ్చట దిగువ వివరించబడిన ఆస్తిని దిగువ సంతకందారు **20 జనవరి, 2025న స్వాధీనము** చేసుకున్నారని రుణగ్రహీతకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా తెలియజేస్తూ నోటీసు ఇవ్వడమైనది.

సదరు ఆస్తితో ఎటువంటి లావాదేవీలు జరుపరాదని మరియు సదరు ఆస్తితో ఎటువంటి లావాదేవీలైననూ **రూ. 12,46,860/- (రూపాయలు పన్నెండు లక్షల నలభై ఆరు వేల ఎనిమిది వందల అరవై మాత్రమే) + వడ్డీ + ఇప్పటి వరకు అయిన ఇతర ఛార్జీల కొరకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కొత్తకోట బ్రాంచ్ (Sol Id: 03341)** వారి ఛార్జికి లోబడియుండునని ముఖ్యంగా రుణగ్రహీతను మరియు సాధారణ ప్రజానీకాన్ని ఇందుమూలముగా హెచ్చరించడమైనది.

సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు రుణగ్రహీతకు లభించే సమయానికి సంబంధించి చట్టము యొక్క సెక్షన్ 13 సబ్ సెక్షన్ (8) నిబంధనలను గమనించవల్సిందిగా రుణగ్రహీతల దృష్టికి తేవడమైనది.

**ఆస్తి షెడ్యూల్-1**

శ్రీ ఈగపురి జనార్ధన్ రెడ్డికి సొంతమై ఉండి తెలంగాణ రాష్ట్రం, వనపర్తి జిల్లా, వనపర్తి రోడ్డు, దండుగడ్డ, ఇం. నెం. 22-48/1 ఉన్న సర్వే నెం. 281లో, 224 చదరపు గజాల విస్తీర్ణంలో ఉన్న నివాస ప్లాట్ మరియు దానిపై నిర్మించబడిన ఇంటి ఆస్తి యావత్తు. సరిహద్దులు: తూర్పు: ఇ. ధర్మారెడ్డి ఇల్లు, పశ్చిమం: డి. అంజయ్య కాంపౌండ్, ఉత్తరం: స్వంత స్థలం, దక్షిణం: ప్లాట్ నెం. 1.

**తేది: 20-01-2025** — చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి,
**ప్రదేశం: కొత్తకోట** — యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కొత్తకోట బ్రాంచ్ (Sol Id: 03341)

---

**यूनियन बैंक ऑफ इंडिया / Union Bank of India** — भारत सरकार का उपक्रम / A Government of India Undertaking

**జటప్రోల్ బ్రాంచ్ (Sol Id:02741)- మహబూబ్‌నగర్ రీజియన్**

Contact No.: 8247742414; e-Mail Id: UBIN0802743@UNIONBANKOFINDIA.BANK

Ref:02741/SARFAESIA/Possession Notice/ 611393075/2024-25 Date: 20.01.2025

**స్వాధీనతా ప్రకటన**
(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(1))
(స్థిరాస్తి కొరకు)

అది అలావుండగా, **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, జటప్రోల్ బ్రాంచ్ (Sol Id: 02741)** వారి అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (సెకండ్) యాక్ట్, 2002 (యాక్ట్ నెం. 54 ఆఫ్ 2002) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నందలి రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ **25.09.2024** తేదీతో డిమాండ్ నోటీసు జారీ చేసినారు.

**రుణగ్రహీత/దరఖాస్తుదారు: మెస్సర్స్ ఎస్ఎస్ఎం బ్రదర్స్ డిజిటల్ ప్రింటింగ్, ప్రతినిధిగా ప్రొప్రైటర్: శ్రీ పెద్దయ్యగారు నరేష్, తండ్రి పి. నారాయణ**
**చిరునామా:** ఇం.నెం.3-80, పెద్దమరూర్, చిన్నంభావి గ్రామం మరియు మండలం, వనపర్తి జిల్లా, తెలంగాణ రాష్ట్రం-509104. మొబైల్ నెం. 9550577906 & ఇ-మెయిల్ ఐడి: suryavamshamnaresh@gmail.com

**ప్రొప్రైటర్: శ్రీ పెద్దయ్యగారు నరేష్ తండ్రి పి.నారాయణ (మెస్సర్స్ ఎస్ఎస్ఎం బ్రదర్స్ డిజిటల్ ప్రింటింగ్ యొక్క ప్రొప్రైటర్)**
**చిరునామా:** ఇం.నెం.3-80, పెద్దమరూర్, చిన్నంభావి గ్రామం మరియు మండలం, వనపర్తి జిల్లా, తెలంగాణ రాష్ట్రం-509104. మొబైల్ నెం. 9550577906 & ఇ-మెయిల్ ఐడి: suryavamshamnaresh@gmail.com

సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోపుగా నోటీసు నందు తెలియజేయబడిన మొత్తం **రూ.4,88,374/- (రూపాయలు నాలుగు లక్షలు ఎనభై ఎనిమిది వేల మూడు వందల డెబ్బై నాలుగు మాత్రమే) + వడ్డీ + ఇప్పటి వరకు అయిన ఇతర ఛార్జీలను** చెల్లించవలసిందిగా **రుణగ్రహీత/లను** కోరడమైనది.

రుణగ్రహీత బకాయి మొత్తమును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున సదరు రూల్స్‌లోని రూల్ 8తో చదువబడు సదరు యాక్ట్ యొక్క సెక్షన్ 13(4) క్రింద అతనికి/ ఆమెకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని ఇచ్చట దిగువ వివరించబడిన ఆస్తిని దిగువ సంతకందారు **20 జనవరి, 2025న స్వాధీనము** చేసుకున్నారని రుణగ్రహీతకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా తెలియజేస్తూ నోటీసు ఇవ్వడమైనది.

సదరు ఆస్తితో ఎటువంటి లావాదేవీలు జరుపరాదని మరియు సదరు ఆస్తితో ఎటువంటి లావాదేవీలైననూ **రూ.4,88,374/- (రూపాయలు నాలుగు లక్షలు ఎనభై ఎనిమిది వేల మూడు వందల డెబ్బై నాలుగు మాత్రమే) + వడ్డీ + ఇప్పటి వరకు అయిన ఇతర ఛార్జీల కొరకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, జటప్రోల్ బ్రాంచ్ (Sol Id: 02741)** వారి ఛార్జికి లోబడియుండునని ముఖ్యంగా రుణగ్రహీతను మరియు సాధారణ ప్రజానీకాన్ని ఇందుమూలముగా హెచ్చరించడమైనది.

సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు రుణగ్రహీతకు లభించే సమయానికి సంబంధించి చట్టము యొక్క సెక్షన్ 13 సబ్ సెక్షన్ (8) నిబంధనలను గమనించవల్సిందిగా రుణగ్రహీతల దృష్టికి తేవడమైనది.

**ఎక్విప్‌మెంట్ మెషినరీ వివరణ**

ఆర్టికల్-1: ప్రొడక్ట్ పేరు: డిజిటల్ ఇంక్‌జెట్ ప్రింటర్ నెప్ట్యూన్ ప్లస్ ఎ4442, HSN/SAC: 84433250, బ్రాండ్ పేరు: కలర్ జెట్, (4 రంగులు(CMYK), 4 నెం.ల కోనికా 512 ప్రింట్ హెడ్‌లు, వేగం: 2 పాస్‌లలో గంటకు 452 చదరపు అడుగులు ఆర్టికల్-2: డెల్ 3681 10వ జనరేషన్ 13/8/GB RAM1TB/WIN 10 ఎంఎస్ ఆఫీస్/3 సంవత్సరాల వారంటీ/64 బిట్ వైఫై/బ్లూటూత్/19" లెడ్ మానిటర్ ఆర్టికల్-3: IV_3Va_UB30L_UPS 96vdc ఆర్టికల్-4: బ్యాటరీ 12వి 26ఎహెచ్.

మెషినరీ ఉన్న ప్రాంతం: శ్రీ పెద్దయ్యగారు నరేష్ (మెస్సర్స్ ఎస్ఎస్ఎం బ్రదర్స్ డిజిటల్ ప్రింటింగ్) తండ్రి పి.నారాయణకు చెంది ఉండి తెలంగాణ రాష్ట్రం-509104, వనపర్తి జిల్లా, చిన్నంభావి గ్రామం మరియు మండలం, పెద్దమరూర్, ఇం.నెం. 3-80 మరియు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, జటప్రోల్ బ్రాంచ్ (Sol Id: 02741) మహబూబ్ నగర్ రీజియన్‌కు తనఖా పెట్టబడినది.

**తేది: 20-01-2025** — చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి,
**ప్రదేశం: జటప్రోల్** — యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, జటప్రోల్ బ్రాంచ్ (Sol Id: 02741),

---

**बैंक ऑफ इंडिया / Bank of India BOI**

**రికవరీ శాఖ**
10-1-1199/2, పిటిఐ బిల్డింగ్, 2వ అంతస్తు, ఎ.సి. గార్డ్స్, హైదరాబాద్-500004, ఫోన్: 8004265659
ఇ-మెయిల్: assetrecovery.telangana@bankofindia.co.in

**SARFAESI యాక్ట్, 2002 & అందులో పొందుపరచిన రూల్స్ క్రింద ఇ-వేలం అమ్మకపు ప్రకటన**

SARFAESI Act, 2002 మరియు రూల్స్‌లో పొందుపరచిన విధముగా అమ్మకపు హక్కులను వినియోగించుకొనుచూ మరియు బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క అధీకృత అధికారి అయిన క్రింది సంతకందారు ఈ అమ్మకపు నోటీసు జారీచేయుచున్నారు. ఈ నోటీసు ద్వారా సాధారణ ప్రజానీకమునకు మరియు ప్రత్యేకించి క్రింద తెలిపిన రుణగ్రహీత(లు)/ హామీదారు (లు) మరియు తనఖాదారులకు తెలియజేయునది ఏమనగా సెక్యూర్డ్ క్రెడిటార్‌కు క్రింద తెలిపిన స్థిరాస్తులను తనఖా/కుదవ పెట్టగా వాటిని బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క అధీకృత అధికారి నిర్మాణాత్మకంగా/భౌతికంగా స్వాధీనం చేసుకొని క్రింద తెలిపిన రుణగ్రహీతలు/హామీదారుల నుండి బ్యాంక్ ఆఫ్ ఇండియా సెక్యూర్డ్ క్రెడిటార్‌కు రావలసిన బకాయిలు వసూలు చేసుకొనుటకు క్రింద తెలిపిన ఆస్తులను **'ఏది ఎక్కడ ఎలా ఉందో మరియు ఏది ఎలా ఉందో మరియు అక్కడ ఏదైతే ఎలా ఉందో అది అలానే'** ప్రాతిపదికన **తేది: 25.02.2025**న విక్రయించబడును.

1) ఆస్తి కొనుగోలుకు సంబంధించి ఏదైనా ఇతర విచారణ కొరకు లేదా ఇందుకు సంబంధించి అన్ని ఇతర విషయములు (నియమ నిబంధనలలో తెలిపిన విధముగా వారి ఆన్‌లైన్ బిడ్ దాఖలు చేయుట మినహాయించి) కొరకు మరియు బిడ్డులో పాల్గొనేందుకు ఏదైన విచారణల కొరకు పైన తెలుపబడిన బ్రాంచ్‌ను సంప్రదించవలసినదిగా సాధారణ ప్రజానీకాన్ని మరియు ఆసక్తి గల కొనుగోలుదారులకు సూచించడమైనది. 2) సాధారణ ప్రజానీకమును/ఆసక్తి గల కొనుగోలుదారులను హెచ్చరించడమేమనగా థర్డ్ పార్టీల వారి వ్యవ ప్రయాసాల మేరకు లేదా ఇందుకు సంబంధించి ఏదేని థర్డ్ పార్టీతో సాధారణ ప్రజలు/ఆసక్తి గల కొనుగోలుదారులు లావాదేవీలు జరుపుట/ఏదేని వ్యవహరించుట కొరకు బ్యాంక్ వారు బాధ్యులు మరియు జవాబుదారి కూడా కారు. 3) ఆస్తిపై విజేత బిడ్డరు ద్వారా చెల్లించవలసిన బకాయి మొత్తమునకు సంబంధించి తెలియజేయునది ఏమనగా బిడ్డింగ్ ప్రక్రియ (నియమ నిబంధనల ప్రకారము)లో కోట్ చేసిన వారి ఆఖరి బిడ్ మొత్తము + వర్తించు పన్నులు (టిడిఎస్, స్టాంప్ డ్యూటీ, చార్జీలు/అమ్మకము సర్టిఫికెట్ రిజిస్ట్రేషన్ నిమిత్తము రుసుములను బిడ్డరే విడివిడిగా భరించవలెను). 4) బ్యాంకుకు తెలియనందున ఏదైన ఎస్ఆర్ఓ వద్ద ఆస్తి రిజిస్ట్రేషన్ యొక్క ఏవైన నిషేధములున్ననూ కొనుగోలుదారులను సదరు ఆస్తికి సంబంధించి వారంతటవారే బాధ్యత వహించవలెను. 5) బిడ్డు దాఖలు పూర్వమే ఆస్తిపై, ఆస్తి పన్ను, విద్యుత్, నీటి, వెల్ఫేర్ అసోసియేషన్ నిర్వహణ, బకాయిలు లేదా ఏవైనా ఇతర బకాయిలు, ఏవైనా మున్సిపల్ క్లయిములు/ ప్రభుత్వ/ ఏదైనా చట్టబద్ధ వాటి గురించి ఆసక్తిగల బిడ్డర్లు వారంతటవారే సమాచారం సేకరించుకోవలెను. 6) ఔత్సాహిక బిడ్డర్లు సదరు ఇ-వేలం ఆస్తి/లు లకు సంబంధించి భవిష్యత్తులో ఏవైనా వివాదములు తలెత్తినచో అట్టి వివాదము తీర్పుకు లోబడి వేలం నిర్వహించబడును. 7) ఔత్సాహక బిడ్డర్లు బిడ్డు దాఖలు పూర్వమే తగువిధముగా/ స్వతంత్రముగా విచారణ నిర్వహించుకోవలెను.

**అమ్మకం తేది & సమయం: 25.02.2025 ఉ॥ 11.00గం.ల నుండి సా॥ 5.00గం. వరకు (అమ్మకము ముగిసేంతవరకు అపరిమిత పొడిగింపుతో)**


| క్ర.సం. | క్ర.సం.లతో రుణగ్రహీతలు మరియు హామీదారుల వివరాలు మరియు రావలసిన బకాయి మొత్తం |
|---|---|
| 1 | **బ్రాంచ్: రామకృష్ణాపురం:** రుణగ్రహీతలు మరియు హామీదారులు: **శ్రీమతి పైల స్వప్న (రుణగ్రహీత),** ప్లాట్ నెం.5, ఫ్లాట్ నెం. 204, సరస్వతి ఎన్‌క్లేవ్, తిరుమల్ నగర్, మౌలాలీ, హైదరాబాద్-500040. **శ్రీ నారాయణ స్వామి కప్పు (సహ-రుణగ్రహీత),** ప్లాట్ నెం.5, ఫ్లాట్ నెం. 204, సరస్వతి ఎన్‌క్లేవ్, తిరుమల్ నగర్, మౌలాలీ, హైదరాబాద్-500040. **శ్రీమతి కప్పు లావణ్య (హామీదారు),** ప్లాట్ నెం.5, ఫ్లాట్ నెం. 204, సరస్వతి ఎన్‌క్లేవ్, తిరుమల్ నగర్, మౌలాలీ, హైదరాబాద్-500040. **బకాయి మొత్తం: రూ. 22,35,000/- +** తేది: 13.09.2022 నుండి నెలసరిపై 9.55% చొప్పున వడ్డీ, ధరలు, వ్యయములు మొ॥గు అదనము. **డిమాండ్ నోటీసు తేది: 05.01.2023, స్వాధీనతా తేది: 17.09.2023** |
| | **స్థిరాస్తి వివరణ-** తెలంగాణ మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా, జిహెచ్ఎంసి మల్కాజ్‌గిరి సర్కిల్ పరిధిలో, ఆఫీసర్స్ కాలనీ వద్ద గల సర్వే నెం.లు : 298/1, 299/1 & 303/1 క్రింద ప్లాట్ నెం.లు : ఇ-11, ఇ-12, ఇ-13 పై నిర్మించబడిన, 1000.17 చ.గ.ల విస్తీర్ణం గల భూమిలో 30.00 చ.గ.లు లేదా 25.08 చ.మీ.ల విస్తీర్ణం గల భూమి అవిభాజ్యవాటాతో కామన్ ఏరియాలతో కలుపుకొని 835.00 చ.అ.ల ప్లింత్ ఏరియా కలిగియుండి అమృత్ అపార్ట్‌మెంట్స్‌లోని స్టిల్ట్ ఫ్లోర్‌లో మున్సిపల్ నెం. 30-265/20/ఇ11/ఇ3 (పిటిఐఎన్ నెం.1170813057) కలిగిన రెసిడెన్షియల్ ఫ్లాట్ నెం.3తో గల యావదాస్తి పి. స్వప్న పేరున కలిగియున్నది. సరిహద్దులు : ఉత్తరం : ఫ్లాట్ నెం. 2, దక్షిణం : ఫ్లాట్ నెం.10పై ఇల్లు, తూర్పు : స్టెయిర్‌కేస్, పడమర : ఫ్లాట్ నెం.8 పై ఇల్లు. **డాక్యుమెంట్ నెం. & తేది: 8436/2019, ఎస్ఆర్ఓ పేరు: మల్కాజిగిరి.** ఆస్తి ఐడి: **BKID000860400013; Google Coordinates: 17.476207, 78.552071** |
| | **స్వాధీనత రకము: లాంఛనప్రాయము, రిజర్వు ధర: రూ. 23,79,000/-, ధరావత్తు (ఇఎండి) : రూ. 2,37,900/-, బిడ్డు పెంపుదల మొత్తం: రూ. 25,000/-** |
| 2 | **బ్రాంచ్: రామకృష్ణాపురం:** రుణగ్రహీతలు మరియు హామీదారులు: **మిస్ హరిణి చీటి,** ఫ్లాట్ నెం. 402, ఆవరణ నెం. 5-91/70, వాసాయి ప్రైడ్, ఫాథర్ బాలయ్య నగర్, అల్వాల్-500015. **శ్రీ ఉమేష్‌రావు చీటి,** ఫ్లాట్ నెం. 402, ఆవరణ నెం. 5-91/70, వాసాయి ప్రైడ్, ఫాథర్ బాలయ్య నగర్, అల్వాల్-500015. **శ్రీమతి సుజన చీటి,** ఫ్లాట్ నెం. 402, ఆవరణ నెం. 5-91/70, వాసాయి ప్రైడ్, ఫాథర్ బాలయ్య నగర్, అల్వాల్-500015. **బకాయి మొత్తం: రూ. 28,99,000/- +** తేది: 15.01.2023 నుండి నెలసరిపై 10.95% చొప్పున వడ్డీ, ధరలు, వ్యయములు మొ॥గు అదనము. **డిమాండ్ నోటీసు తేది: 18.01.2023, స్వాధీనతా తేది: 19.04.2024** |
| | **స్థిరాస్తి వివరణ-** తెలంగాణ రాష్ట్రం, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, నూతనంగా ఏర్పాడిన అల్వాల్ మండలం, పూర్వపు రంగారెడ్డి జిల్లా మల్కాజిగిరి మండలం, అల్వాల్ సర్కిల్, గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ క్రింద అల్వాల్ గ్రామంలోని "ఫాదర్ బాలయ్య నగర్" వద్ద సర్వే నెం. 544లో ప్లాట్ నెం. 70, 71, 79 మరియు 80లలో నెం.5-91/70 ఆవరణములో నిర్మించిన "వాసాయి ప్రైడ్" అను పేరు గల అపార్ట్‌మెంట్స్ భవన కాంప్లెక్స్‌లో (మొత్తం 960 చ.గ.ల గాను) 40 చ.గ.లు లేదా తత్సమానమైన 33.44 చ.మీ.ల అవిభాజ్యా వాటాగా గల భూమితో పాటు 100 చ.అ.ల కారు పార్కింగ్ ఏరియా మరియు 1402 చ.అ.లు (కామన్ ఏరియా కలుపుకుని) విస్తర్ణముతో 4వ అంతస్తులోని రెసిడెన్షియల్ ఫ్లాట్ నెం. 402 యావదాస్తి శ్రీమతి సుజన చీటి కి చెందినది. సరిహద్దులు: ఉత్తరం: ఖాళీ ప్రదేశం, దక్షిణం: ఖాళీ ప్రదేశం, తూర్పు: కారిడార్, పడమర: ఖాళీ ప్రదేశం. **డాక్యుమెంట్ నెం. & తేది: 7626/2015, ఎస్ఆర్ఓ పేరు: కుత్బుల్లాపూర్.** ఆస్తి ఐడి: **BKID000860400012, Google Coordinates: 17.507972, 78.490528** |
| | **స్వాధీనత రకము: లాంఛనప్రాయం, రిజర్వు ధర: రూ. 55,73,000/-, ధరావత్తు (ఇఎండి) : రూ. 5,57,300/-, బిడ్డు పెంపుదల మొత్తం: రూ. 50,000/-** |
| 3 | **బ్రాంచ్: సుల్తాన్ బజార్:** రుణగ్రహీతలు మరియు హామీదారులు: **శ్రీ చింతకుంట సత్తయ్య,** ఫ్లాట్ నెం. 202, డోర్ నెం. 12-4-136/ఎ-202, మదన్ మోహన్ మ్యాన్షన్, ఉప్పర్‌పల్లి గ్రామం జిహెచ్ఎంసి, రాజేంద్రనగర్ సర్కిల్, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ, పిన్ కోడ్: 500030. **శ్రీమతి చింతకుంట కరుణ,** ఫ్లాట్ నెం.202, డోర్ నెం. 12-4-136/ఎ-202, మదన్ మోహన్ మ్యాన్షన్, ఉప్పర్‌పల్లి గ్రామం జిహెచ్ఎంసి, రాజేంద్రనగర్ సర్కిల్, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ, పిన్ కోడ్: 500030. మొబైల్ నెం. 8977226374. మరియు **శ్రీ చింతకుంట సత్తయ్య,** 1-5-63/1, బుద్వేల్, రాజేంద్రనగర్ అపెరి, హైదరాబాద్, తెలంగాణ, పిన్ కోడ్: 500030. **శ్రీ చింతకుంట కరుణ,** 1-5-63/1, బుద్వేల్, రాజేంద్రనగర్ అపెరి, హైదరాబాద్, తెలంగాణ, పిన్ కోడ్: 500030. **శ్రీ అబ్బాస్ షేక్,** ఫ్లాట్ నెం. 102, మొదటి అంతస్తు, జెనత్ కాజిల్, ఉప్పర్‌పల్లి గ్రామం, జిహెచ్ఎంసి, రాజేంద్రనగర్ సర్కిల్, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ, పిన్ కోడ్: 500030. **మరియు శ్రీ అబ్బాస్ షేక్,** 8-7-178/45, ప్లాట్ నెం.45, స్వర్ణధామ నగర్, డైరీ ఫామ్ రోడ్, బోయిన్‌పల్లి, తిరుమలగిరి, హైదరాబాద్-500011. **బకాయి మొత్తం: రూ. 58,54,564.39/- +** గృహ రుణ ఖాతా క్రింద తేది: 30.04.2024 నుండి ప్రభావితమగు సాలూకు 9.70% చొప్పున వడ్డీ, అదే విధముగా **రూ. 68,109.10/- +** వ్యక్తిగత లోన్ క్రింద నెలసరిపై 30.04.2024 నుండి ప్రభావితమగు సాలూకు 9.35% చొప్పున వడ్డీ, ధరలు, వ్యయములు అదనము. **డిమాండ్ నోటీసు తేది: 30.05.2024, స్వాధీనతా తేది: 27.08.2024** |
| | **స్థిరాస్తి వివరణ- శ్రీ చింతకుంట సత్తయ్య** పేరున ఉండి తెలంగాణ రాష్ట్రం, హైదరాబాద్, జిహెచ్ఎంసి రాజేంద్రనగర్ సర్కిల్, ఉప్పర్‌పల్లి గ్రామం వద్ద ఉన్న 54.60 చ.మీ.లకు సమానమైన లేదా 65.32 చ.గ.ల (మొత్తం 653.025 చ.గ.లకు గాను) భూమి అవిభాజ్య వాటాతో పాటు సర్వే నెం. 18/5లోని "మదన్ మోహన్ మ్యాన్షన్"గా పిలువబడే భవనములోని స్టిల్ట్ ఫ్లోర్‌లో కార్ పార్కింగ్ మరియు కామన్ ఏరియాతో కలుపుకొని 1750 చ.అ.ల (ఆర్‌సిసి) కట్టుబడి ప్రదేశముతో 2వ అంతస్తులోని పూర్తి అయిన నివాస ఫ్లాట్ నెం.202 యావదాస్తి. **సరిహద్దులు: తూర్పు:** ఖాళీ ప్రదేశం, **పడమర:** స్టెయిర్‌కేస్, కారిడార్ మరియు లిఫ్ట్, **ఉత్తరం:** ఖాళీ ప్రదేశం, **దక్షిణం:** ఖాళీ ప్రదేశం. **డాక్యుమెంట్ నెం. & తేది: 411/2019, అమలు చేసిన తేది: 07.01.2019, రిజిస్టర్డ్ తేది: 11.01.2019 & ఎస్ఆర్ఓ పేరు: రాజేంద్రనగర్.** ఆస్తి ఐడి: **BKID000860700013, Google Coordinates: 17.358111, 78.423111** |
| | **స్వాధీనత రకము: లాంఛనప్రాయముగా, రిజర్వు ధర: రూ. 97,48,000/-, ధరావత్తు (ఇఎండి) : రూ. 9,74,800/-, బిడ్డు పెంపుదల మొత్తం: రూ. 50,000/-** |
| 4 | **బ్రాంచ్: సుల్తాన్ బజార్:** రుణగ్రహీతలు మరియు హామీదారులు: **శ్రీ గొంటి అశోక్ కుమార్ తండ్రి లేట్ గొంటి తిరుపతి రెడ్డి,** ఇ.నెం. 12-4-6, ముసికిపేట్, మూసాపేట్, బాలానగర్, హైదరాబాద్-500018, మొబైల్ నెం. 7989643914. **శ్రీ గొంటి సంతోష్ తండ్రి లేట్ గొంటి తిరుపతి రెడ్డి,** ఇ.నెం. 12-4-6, ముసికిపేట్, మూసాపేట్, బాలానగర్, హైదరాబాద్-500018, శ్రీ బి.టి. శ్యామ్ రావు తండ్రి భూమయ్య, ఇ.నెం. 12-4-136/ఎ, ప్రగతినగర్, రోడ్ నెం. 8, మూసాపేట, హైదరాబాద్-500018. **బకాయి మొత్తం: రూ. 35,04,949.82/- +** మీ గృహ రుణ ఖాతా క్రింద నెలసరిపై తేది: 30.01.2024 ప్రభావితమవుతు సాలూకు 8.90% చొప్పున వడ్డీ మరియు ధరలు, వ్యయములు మొ॥గు అదనము. **డిమాండ్ నోటీసు తేది: 01.03.2024, స్వాధీనతా తేది: 10.09.2024.** |
| | **స్థిరాస్తి వివరణ :** తెలంగాణ రాష్ట్రం, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, కూకట్‌పల్లి మండలం, జిహెచ్ఎంసి కూకట్‌పల్లి సర్కిల్ క్రింద మూసాపేట గ్రామం, ప్రగతినగర్ వద్ద సర్వే నెం. 327/ఎలో ప్లాట్ నెం. 3పై ఇ.నెం. 12-4-136/ఎ ఆవరణములో (మొత్తం 200.00 చ.గ.లకు గాను) 20.00 చ.గ.ల విస్తీర్ణము గల అవిభాజ్యవాటాతో పాటు 890.0 చ.అ.ల కట్టుబడి ప్రదేశముతో (కామన్ ఏరియా మరియు కార్ పార్కింగ్‌తో కలుపుకొని) నిర్మించిన "శ్రీహరి అపార్ట్‌మెంట్స్" అనుపేరు గల భవనము/ కాంప్లెక్స్‌లో 2వ అంతస్తులోని ఫ్లాట్ నెం. 202 శ్రీమతి గొంటి ఈశ్వరమ్మ పేరున కలిగియుండి న్యాయబద్ధ తనఖా. సరిహద్దులు: మొత్తం భూమి/భవనము సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ నెం. 4లోని పొరుగువారి గృహము, దక్షిణం: ప్లాట్ నెం. 2, తూర్పు: రీ-రోలింగ్ ఫ్యాక్టరీ, పడమర: 25' వెడల్పు రోడ్డు. **డాక్యుమెంట్ నెం. & తేది: 3798/2018, అమలు చేసిన తేది: 08.10.2018, రిజిస్టర్డ్ తేది: 10.10.2018 & ఎస్ఆర్ఓ పేరు: బాలానగర్.** ఆస్తి ఐడి: **BKID000860700014; Google Coordinates: 17.472222, 78.423166** |
| | **స్వాధీనత రకము: లాంఛనప్రాయముగా, రిజర్వు ధర: రూ. 33,53,000/-, ధరావత్తు (ఇఎండి) : రూ. 3,35,300/-, బిడ్డు పెంపుదల మొత్తం: రూ. 50,000/-** |

**నియమ నిబంధనలు:** 1) ఆస్తి వివరముల కొరకు **https://baanknet.com**ను దర్శించగలరు. 2) వేలము అమ్మకము/బిడ్డింగ్ వెబ్‌సైట్: **https://baanknet.com/eauction-psb/x-login** ద్వారా "ఆన్‌లైన్ ఎలక్ట్రానిక్ బిడ్డింగ్" ప్రక్రియ ద్వారా మాత్రమే తేది: 10.02.2025న ఉ॥ 11.00గం॥ల నుండి సా॥ 5.00గం॥ల వరకు (అమ్మకం ముగిసే వరకు ప్రతి 10 ని॥లకు ఒకసారి అపరిమితి పొడిగింపుతో నిర్వహించబడును. 3) కాగోరు బిడ్డర్లు పోర్టల్ **https://baanknet.com/eauction-psb/ bidder-registration** వద్ద వారి పేర్లను ఒకసారి నమోదు చేసుకోవలెను మరియు యూజర్ ఐడి & పాస్‌వర్డ్ పొందవలెను. అవి సదరు పోర్టల్‌పై ఆన్‌లైన్ ఇ-వేలములో పాల్గొనుటకు ఉపయోగపడుతుంది. ధరావత్తు సొమ్మును **baankneteWallet** ద్వారా డిపాజిట్ చేయబడును. 4) బిడ్లను పై పోర్టల్ ద్వారా ఆన్‌లైన్ విధానము ద్వారా దాఖలు చేయవలెను మరియు బిడ్డరు ఇ-వేలములో పాల్గొనుటకు ధరావత్తు కొరకు వారి వ్యాలెట్‌లో సరిపడెంత నగదు కలిగియుండవలెను. 5) కాగోరు బిడ్డర్లు ఇ-వేలములో పాల్గొనెందుకు మరియు రిజిస్టర్ చేసుకునేందుకు చెల్లుబాటగు ఇ-మెయిల్ అడ్రస్ & మొబైల్ నం. ను కలిగియుండవలెను. 6) ఇ-వేలము అమ్మకములో భాగముగా మరియు వారి బిడ్ల దాఖలుకు ముందు ఇ-వేలము అమ్మకము యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు మా వెబ్‌సైట్ **https://www.bankofindia.co.in** ను దర్శించవలసినదిగా బిడ్డర్లకు సూచించడమైనది. 7) అమ్మకము సెక్యూర్ క్రెడిటార్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి వెబ్‌సైట్ **https://www.bankofindia.co.in/** లో ఏర్పాటు చేసిన సవివరమైన నియమ నిబంధనలకు లోబడియుండును. 8) సంబంధిత బ్రాంచ్ వద్ద ముందస్తు అనుమతితో ఆస్తిని తనిఖీ చేసుకోవచ్చును, వివరముల కొరకు పైన తెలిపిన చిరునామా వద్ద సంప్రదించవచ్చును. 9) అమ్మకం క్రింద కొనుగోలుదారులకు ఏవైనా భూముల భౌతిక స్వాధీనతకు వాటి సరిహద్దు రేఖలకు బ్యాంక్ వారు బాధ్యత వహించరు. 10) వేలం కొనుగోలుదారులు ఇతర చట్టబద్ధ బకాయిలు, రిజిస్ట్రేషన్ ఛార్జీలు & స్టాంప్ డ్యూటీ మొ॥గు॥ వంటి ఏవైనా వర్తించు వాటితో కలుపుకొని ఎక్కడైనా వర్తించు టిడిఎస్‌ను వాళ్ళే భరించవలెను.

**గమనిక:** గెలుపొందిన బిడ్డర్లు అమ్మకము అదే రోజున లేదా మరుసటి పనిదినము దాటకుండా బయానాతో కలుపుకొని అమ్మకము ధరలోని 25%ను చెల్లించవలెను మరియు మిగిలిన అమ్మకము ధర మొత్తమును వారికి తెలియజేసిన అమ్మకము అంగీకరించిన/ ఖరారైన 15 రోజులలోగా చెల్లించవలెను.

**తేది: 24.01.2025, ప్రదేశము: హైదరాబాద్** — సం/- అధీకృత అధికారి, బ్యాంక్ ఆఫ్ ఇండియా

# మేరా భారత్ మహాన్...



**జనవరి 26 గణతంత్ర దినోత్సవం (రిపబ్లిక్ డే) ఆగస్టు 15 స్వాతంత్ర దినోత్సవం (ఇండిపెండెన్స్ డే) ఏమిటి తేడా ఈ రెండు రోజులకు.**

**ఇండిపెండెన్స్ డే అంటే భారత దేశానికి స్వాతంత్రం వచ్చిన రోజు ఆ రోజున గతాన్ని తల చుకుంటూ స్వాతంత్ర సమరయోధులను స్మరించుకుంటాం. రిపబ్లిక్ డే అంటే స్వాతంత్ర్యం వచ్చాక మనకంటూ ఒక ప్రత్యేకంగా ఓ రాజ్యాంగాన్ని అమలు తెచ్చుకున్న రోజు. వర్తమానంలో మనం ఏమిటి భవిష్యత్తులో మనం ఏమిటి అనే విషయాలను ఆ రోజు బేరీజు వేసుకుంటూ రాజ్యాంగ నిర్మాతల్ని గౌరవించుకుంటాం. ఆ రోజే రిపబ్లిక్ డే. ఈ సందర్భంగా భారత రాజ్యాంగం గురించి కొన్ని ఆసక్తికరమైన విశేషాలను తెలుసుకుందాం. ప్రపంచంలో కెల్లా అతి పెద్దది లిఖిత రాజ్యాంగం భారత రాజ్యాంగమే. ప్రపంచంలోనే అత్యున్నతమైన రాజ్యాంగంగా భారత రాజ్యాంగాన్ని మంచి పేరు ఉంది."రాజ్యాంగం మంచిదే కాని మంచి వారి చేతుల్లో ఉంటేనే మంచిది, చెడ్డవారి చేతుల్లో పడితే చెడ్డదే అవుతుంది" — అంబేద్కర్.**

ప్రజల చేత, ప్రజల కొరకు, ప్రజలే ఎన్నుకొనే ప్రభుత్వ విధానమే ప్రజాస్వామ్యం అని అబ్రహం లింకన్ అన్నాడు. ప్రజా స్వామ్యానికి మూల గ్రంథం లాంటిది మన భారత రాజ్యాంగం. మరి మన రాజ్యాంగం గురించీ,గణతంత్రం గురించీ కొన్ని విషయాలు.... రాజ్యాంగం రాత ప్రతిని తయారు చెయ్యడం కొరకు 1947 ఆగష్టు 29 న రాజ్యాంగ సభ ఒక ముసాయిద కమిటీని ఏర్పాటు చేసింది. డా.బి.ఆర్.అంబేద్కర్ ఈ కమిటీకి అధ్యక్షుడు..

"భారత ప్రజలమైన మేము, భారత్‌ను సర్వసత్తాక, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్యంగా ఏర్పరచాలని, దేశ పౌరులందరికీ కింది అంశాలు అందుబాటులో ఉంచాలని సంకల్పించాము, సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయం ,ఆలోచనా స్వేచ్ఛ, భావప్రకటన స్వేచ్ఛ, మతావలంబన స్వేచ్ఛ, హోదాలోను, అవకాశాలలోను సమానత్వం, వ్యక్తి గౌరవాన్ని, దేశ సమైక్యతను, సమగ్రతను కాపాడి సౌభ్రాతృత్వాన్ని నెలకొల్పుతామని కూడా దీక్షాబద్ధులమై ఉన్నాము. 1949 నవంబర్ 26వ తేదీన మా రాజ్యాంగ సభలో ఈ రాజ్యాంగాన్ని స్వీకరించి, ఆమోదించి, మాకు మేము సమర్పించుకుంటున్నాము....."

భారత ప్రజల అపార త్యాగాల ఫలితంగా దేశానికి రాజకీయ స్వాతంత్ర్యం సిద్ధించింది. ఫలితంగా అందివచ్చినదే సర్వోత్కృష్టమైన భారత రాజ్యాంగం. భారత దేశాన్ని సర్వసత్తాక, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్యంగాన్ని నిర్మించుకునేందుకు పౌరులందరికీ సాంఘిక, ఆర్థిక, రాజకీయ న్యాయాన్ని, ఆలోచన, భావ ప్రకటన, సమానత్వాన్ని చేకూర్చడానికి జాతీయ సమైక్యతనూ, సమగ్రతనూ సంరక్షిస్తూ, సౌభ్రాతృత్వాన్ని పెంపొందించడానికి, 1949 నవంబరు 26వ తేదీన రాజ్యాంగ నిర్మాణ సభ ఆమోదించి, శాసనంగా రూపొందించుకున్నప్పటికీ, 1950 జనవరి 26 నుంచి 395 అధికరణలు, 22 భాగాలు, 8 షెడ్యూళ్ళతో అమల్లోకి వచ్చింది. ఆ రోజున ప్రపంచానికి భారత దేశం నూతన గణతంత్ర రాజ్యం(రిపబ్లిక్)గా ప్రకటించబడింది. ప్రస్తుతం 447 ఆర్టికల్స్, 25 అధ్యాయాలు, 12 షెడ్యూళ్ళు, 121 సవరణలతో కూడినది ఈ భారత దేశ బృహత్ రాజ్యాంగం..

స్వతంత్ర భారత రాజ్యాంగ నిర్మాణానికి రాజ్యాంగ సభకు పట్టిన కాలం 2 సంవత్సరాల, 11 నెలల, 18 రోజులు.

రాజ్యాంగ సభ 11 సార్లు, 165 రోజుల పాటు సమావేశమైంది. ఇందులో 114 రోజులు రాజ్యాంగం రాయటానికే పట్టింది.

రాజ్యాంగ రాతప్రతిని తయారుచేసే క్రమంలో రాజ్యాంగ సభ ముందుకు 7,635 సవరణ ప్రతిపాదనలు వచ్చాయి. వీటిలో 2,473 ప్రతిపాదనలను పరిశీలించి, చర్చించి, పరిష్కరించింది.

భారత రాజ్యాంగాన్ని 1949 నవంబర్ 26న సభలో ఆమోదించారు. 1950 జనవరి 24న సభ్యులు ఈ ప్రతిపై సంతకాలు పెట్టారు. మొత్తం 284 మంది సభ్యులు సంతకాలు చేసారు.

1950 జనవరి 26న భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చింది. ఆ రోజున రాజ్యాంగ సభ రద్దయి, భారత్ తాత్కాలిక పార్లమెంటు గా మారింది. 1952లో జరిగిన మొదటి సాధారణ ఎన్నికల తరువాత కొత్త పార్లమెంటు ఏర్పడే వరకు ఈ తాత్కాలిక పార్లమెంటు ఉనికిలో ఉంది.

మన రాజ్యాంగం యొక్క అసలు ప్రతులు రెండు మాత్రమే ఉన్నాయి, హిందీలో ఒక ప్రతి, ఇంగ్లీష్ లో ఒక ప్రతి ఉన్నాయి, ఆ ప్రతులు పాడవకుండా ఉండేందుకు హీలియం వాయువు నింపిన బ్రీఫ్‌కేసులలో పార్లమెంట్ భవనంలో భద్రపరిచారు, వాటి నకలును ఫోటో కాపీలు మాత్రమే మనకు అందుబాటులో ఉంటాయి.

మన రాజ్యాంగం జనవరి 26వ తేది ఉదయం 10:18 నిమిషాలకు అమలులోకి వచ్చింది.

1930 –1931వ సంవత్సరంలో జనవరి 26వ తేదిని స్వాతంత్ర్య దినోత్సవం లేదా పూర్ణ స్వరాజ్ దినోత్సవంగా జరుపుకొనేవారు, అంటే ఆరోజున భారతదేశం పూర్తి స్వేచ్ఛ కోసం పోరాడడానికి నిర్ణయించుకున్న రోజు.

భారత రాజ్యాంగానికి 1935 భారత ప్రభుత్వ చట్టం మూలాధారం అయినప్పటికీ అనేక అంశాలు ఇతర రాజ్యాంగాల నుంచి గ్రహించారు. వాటిలో ముఖ్యమైనవి.

**ఏక పౌరసత్వం — బ్రిటన్**
**పార్లమెంటరీ విధానం — బ్రిటన్**
**స్పీకర్ పదవి — బ్రిటన్**
**ప్రాథమిక హక్కులు — అమెరికా**
**సుప్రీం కోర్టు — అమెరికా**
**న్యాయ సమీక్షాధికారం — అమెరికా**
**భారతదేశంలో ఆదేశిక సూత్రాలు — ఐర్లాండ్**
**రాష్ట్రపతి ఎన్నిక పద్ధతి — ఐర్లాండ్**
**రాజ్యసభ సభ్యుల నియామకం — ఐర్లాండ్**
**భారతదేశంలో ప్రాథమిక విధులు — రష్యా**
**కేంద్ర రాష్ట్ర సంబంధాలు — కెనడా**
**అత్యవసర పరిస్థితి — వైమర్(జర్మనీ)**

**ఇలా ఎన్నో దేశాలు,మరెన్నో గ్రంథాలు.. ఎన్నో జాతుల జీవన విధానాలనూ పరిశోధించి ఏర్పరుచుకున్న భారత పరిపాలనా మార్గదర్శ గ్రంథం ఆమోదం పొందిన రోజు... స్వతంత్ర్యానంతర భారత దేశం రాజకీయంగా తన కంటూ ఒక స్వంత అస్థిత్వాన్ని సగర్వంగా ప్రకటించుకున్నరోజు. గణతంత్ర దినోత్సవం. దేశ సమగ్రతని కాపాడాల్సిన భారత పౌరులమైన మనం ఇంకొక్కసారి మన విజయాని గుండెలదిరేలా "మేరా భారత్ మహాన్" అని ప్రపంచానికి చెప్పే రోజు...**



**నరేష్ జాటోత్.**
**లెక్చరర్ ఇన్ పొలిటికల్ సైన్స్.ప్రభుత్వ డిగ్రీ కళాశాల రామన్నపేట**
**(8247887267)**



## నేడు పీపుల్స్‌ప్లాజాలో మహాహారతి

హైదరాబాద్ :

ప్రతి ఏటా గణతంత్ర దినోత్సవం రోజున నిర్వహించే భారతమాత మహాహారతిని ఈసారి వైభవంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 8వ విడత మహాహారతి సందర్భంగా పీపుల్స్‌ప్లాజా లో ఏర్పాట్లను పపూర్తి చేశారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి మాట్లాడుతూ.. వరుసగా 8వ సారి భారతమాత మహాహారతిని వైభవోపేతంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఆదివారం సాయంత్రం పీపుల్స్ ప్లా జాలో జరగనున్న ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ పాల్గొంటారని చెప్పారు. సందర్శకులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు.

## మందు, మాంసం దుకాణాలు బంద్

గణతంత్ర దినోత్సవం పురస్కరించుకుని తెలుగు రాష్ట్రాల్లో ఆదివారం వైన్ షాపులు, మాంసం దుకాణాలు బంద్ కానున్నాయి. శనివారం రాత్రి నుంచి ఎలాంటి జంతువులను వధించరాదని, అన్ని చికెన్, మటన్, చేపల మార్కెట్లు రేపు మూసివేయాలని అధికారులు సూచించారు. ఆదేశాలను ఉల్లంఘిస్తే కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించింది. చాలా పట్టణాల్లో ఇవే తరహా ఆదేశాలు జారీ అయ్యాయి.





# ప్రహసనంగా ఓటర్ల దినోత్సవం !

ఏటా జాతీయ ఓటర్ల దినోత్సవం ఓ ప్రహసనంగా సాగుతోంది. దేశ ఓటర్లలో చైతన్యం కలిగించడంలో.. పక్కాగా ఆధార్ తరహాలో ఓటరు కార్డు అందించడంలో... కచ్చితంగా పౌరులంతా ఓట్లు వేసేలా చర్యలు తీసుకోవడంలో..ఎన్నికల సంఘం విఫలం అవుతూనే ఉంది. ఒక్క శేషన్ కాలంలో తప్ప ఎప్పుడు కూడా ఎన్నికల సంఘం పటిష్టంగా పనిచేయలేకపోయింది. ఎన్నికల సంఘం ఉందన్న బయం లేకుండా పోయింది. ఓట్లు నమోదు చేసుకోవడం మొదలు, ఓట్లను నిలబెట్టుకోవడం, అడ్రస్ మార్పించుకోవడం వంటివన్నీ ఓ ప్రహసనంగా మారాయి. ప్రజాస్వామ్యంలో బలమైన ప్రభుత్వం ఏర్పడడానికి ఓటే ఆయుధం. కానీ ఆ ఓటు బలంగా, నిర్భయంగా వేయగలిగేలా చర్యలు తీసుకోవడం లేదు. ఎన్నికల్లో 40,50 శాతం మించి ఓట్లు నమోదు కావడం లేదు. ఓటేయకున్నా ఫర్వాలేదన్న వాదన బలపడి పోయింది. ఓటేయకుంటే క్రమశిక్షణా చర్యలు లేవు. దేశంలో పక్కాగా ఓటు నమోదు..పక్కాగా ఓటరు కార్డు, ఓటేయకపోతే చర్యలు వంటివి ఉండాల్సిందే. అప్పుడే జాతీయ ఓటరు దినోత్సవానికి అర్థం ఉంటుంది. జాతీయ ఓటర్ల దినోత్సవాన్న ఏటా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఘనంగా నిర్వహిస్తున్నాయి. ప్రతి ఏటా జనవరి 25న భారతదేశం జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని జరుపుకుంటోంది. 1950లో భారత ఎన్నికల సంఘం స్థాపించిన రోజును గుర్తు చేసుకుంటూ కేంద్రం ప్రతి ఏటా వేడుకలు నిర్వహిస్తోంది. ఎన్నికల్లో ఓటర్లను భాగస్వామ్యం చేసేందుకు, ఓటింగ్ ప్రాముఖ్యత తెలియజేసేందుకు 2011 నుంచి ఈ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారు. దేశ భవిష్యత్తు యువతపై ఆధారపడి ఉన్న నేపథ్యంలో వారిని ఓటింగ్ వైపు పోత్సహించేలా ఏటా పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ ఏడాది 'నైథింగ్ లైక్ ఓట్.. ఐ ఓట్ ఫర్ ష్యూర్' థీమ్‌తో దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారు. అయితే ఓటేయకుండా ఉంటున్న వారిలో అత్యధిక శాతం యువతే అని గుర్తించాలి. దేశంలో యువతీ, యువకులు ఓటర్లుగా నమోదు చేసుకునేలా ప్రోత్సహించేందుకు 2011లో జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని ప్రవేశపెట్టారు. చాలా మంది అర్హత గల యువత ఓటర్లుగా నమోదు చేసుకోవడం లేదని అప్పటి కేంద్ర ప్రభుత్వం గుర్తించింది. ఈ సమస్యను అధిగమించేందుకు చొరవ చూపింది. ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ నేతృత్వంలోని అప్పటి ప్రభుత్వం.. యువతను ఓటర్లుగా నమోదు చేయించడం, వారికి ఓటర్ గుర్తింపు కార్డులు మంజూరు చేయడంపై దృష్టి పెట్టింది. ఈ మేరకు కేంద్ర ఎన్నికల సంఘం అమలు లోకి వచ్చిన రోజును ఒక ప్రత్యేక దినోత్సవంగా నిర్వహించాలని నిర్ణయించింది. దానికి జాతీయ ఓటర్ల దినోత్సవంగా నామకరణం చేసింది. అప్పటి నుంచి ప్రతి ఏటా జనవరి 25న వేడుకగా ఈరోజును క్రమం తప్పకుండా నిర్వహిస్తున్నారు. అయితే ప్రజల్లో నిర్లిప్తతత, రాజకీయాల ప్రమేయం వంటివన్నీ దీనిని నీరుగారుస్తున్నాయి. ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్క ఓటరూ బాధ్యతగా ఓటు హక్కును వినియోగించుకోవడం జాతీయ ఓటర్ల దినోత్సవం ప్రధాన ఉద్దేశం. అందు కోసం ఈ రోజున వారికి ఓటు హక్కు ప్రాముఖ్యతపై అవగాహన కల్పించి, 18సంవత్సరాలు నిండిన యవతను ఓటర్లుగా నమోదు చేయిస్తుంటారు. అలాగే ఎన్నికల ప్రక్రియలో వారంతా చురుకుగా పాల్గొనేలా ప్రోత్సహించడం ఓటర్ల దినోత్సవ ప్రధాన లక్ష్యం. మొదటిసారి ఓటర్‌గా నమోదు చేసుకునే వారికి సహాయం చేయడం, నూతన ఓటర్ గుర్తింపు కార్డులు అందించడం వంటి పనులు అధికారులు చేస్తుంటారు. అలాగే ఓటింగ్ ప్రాముఖ్యత తెలియజేసేలా బహిరంగ ర్యాలీలు, చర్చలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తుంటారు. ఓటింగ్ ప్రక్రియ, ఓటు ప్రభావం గురించి అవగాహన కల్పించే ప్రచారాలు చేస్తున్నారు. అలాగే అక్షరాస్యతను ప్రోత్సహించడంలోనూ జాతీయ ఓటర్ల దినోత్సవం కీలక పాత్ర పోషిస్తోంది. 'ప్రతి ఓటు లెక్కించబడుతుంది. మీ స్వంత ప్రజాస్వామ్యంలో ప్రేక్షకుడిగా ఉండకండి. మీ ఓటు హక్కును వినియోగించుకోండని జాతీయ ఓటర్ దినోత్సవం సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. బుల్లెట్ కన్నా బ్యాలెట్ బలమైనది. 'ఓటు విలువైనది. ఇది అత్యంత పవిత్రమైనది. ప్రజాస్వామ్యంలో మనకు ఉన్న అత్యంత శక్తివంతమైన సాధనం ఓటు అన్న విషయాన్ని ఏటేటా గుర్తు చేస్తున్నా..భారతీయ ఓటర్లలో నిర్లిప్తత తొలగించలేకపోతున్నాం. ఓ మంచి నేతను ఎన్నుకోవాలంటే ఓటు హక్కు ప్రజాస్వామ్యానికి మూలస్తంభం లాంటిది. అందుకే ప్రజలు కూడా ఓటు విలువ తెలుసుకోవాలి. లేకుంటే ఎవరో కొందరు ఎన్నికవుతూ..మనమీద స్వారీ చేస్తుంటారు. మనం ఓటు వేయ కున్నా పాలకులుగా ఉంటారు. ఇదిలావుంటే ఎన్నికల సంఘం అధికార పార్టీకి కీలుబొమ్మగా మారిందన్న విమర్శలు ఉన్నాయి. జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ఎన్నికల సంఘం పనితీరుపై భాజపా, కాంగ్రెస్‌ల మధ్య పోస్టల వార్ నడిచింది. ఈసీపై ప్రధాని నరేంద్ర మోదీ ప్రశంసలు కురిపించగా.. కాంగ్రెస్ నాయకులు విమర్శలు చేశారు. నిజానికి ఎవరు అధికారంలో ఉన్నా ఇసి పనిచేసుకునేలా చేయడం లేదు. వేలుపెట్టడం ఎక్కువైంది. జాతీయ ఓటర్ల దినోత్సవం అనేది శక్తిమంతమైన మన ప్రజాస్వామ్యానికి గుర్తు. ఇది ప్రతి పౌరుడికి తన ఓటు హక్కును వినియోగించుకొనే అవకాశాన్ని కల్పిస్తుంది. మన భవిష్యత్తుకు ఇది ఎంతో ప్రాముఖ్యమైనది. ఈ విషయంలో ఎన్నికల సంఘం పనితీరును మెరుగు పర్చుకుని స్వతంత్రంగా పనిచేస్తే మంచి ఫలితాలు వస్తాయి. పోలింగ్ ప్రక్రియను ఆధునికీకరించడంతో పాటు ప్రజలు స్వేచ్ఛగా ఓటేసేలా, ఓటు నమోదును పద్ధతిగా చేసేలా ప్రక్రియను బలోపేతం చేసేందుకు ఈసీ కృషి చేయాల్సి ఉంది. అయితే గత పదేళ్లుగా భారత ఎన్నికల సంఘం పనితీరు క్షీణించిందని కాంగ్రెస్ నేతలు ఆరోపించారు. ఎవరెన్ని విమర్శలు చేసినా... మన ఎన్నికల ప్రక్రియ ప్రపంచవ్యాప్తంగా ప్రశంసలందుకొని, ఆదర్శంగా నిలిచిందనే చెప్పాలి. ప్రతి పౌరుడికి ఓటుహక్కు అనేది పట్టణస్థాయి నుంచి అట్టడుగు స్థాయి వరకు విస్తరించింది. మన ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవడానికి మన సంస్థల స్వతంత్రతను కాపాడుకోవడం ముఖ్యం. అందుకు మరింతగా ఇసి బలోపేతం కావాల్సిన అవసరం ఉంది.

# 12మందికి పోలీస్ విశిష్ట సేవా మెడల్స్

హైదరాబాద్ :

స్వాతంత్ర్య, గణతంత్ర దినోత్సవాలను పురస్కరించుకుని కేంద్ర హోంశాఖ యేటా రెండు సార్లు పోలీసు పతకాలను ప్రకటిస్తుందనే విషయం తెలిసిందే. దీనిలో భాగంగా రిపబ్లిక్ డేను పురస్కరించుకుని తాజాగా పోలీసు పతకాలను ప్రకటించింది. దేశవ్యాప్తంగా మొత్తం 942 మంది ఇలా గ్యాలంట్రీ/సర్వీసు పతకాలకు ఎంపికయ్యారు. ఈ మేరకు శనివారం అవార్డుల జాబితాను ప్రకటించింది. ఇందులో 746 మందికి పోలీస్ విశిష్ట సేవా (మెడల్ ఫర్ మెరిటోరియస్ సర్వీస్), 101 మందికి రాష్ట్రపతి విశిష్ట సేవా పతకాలు, 95 మందికి మెడల్ ఫర్ గ్యాలంట్రీ, ఇద్దరికి ప్రెసిడెంట్ మెడల్ ఫర్ గ్యాలంట్రీ పతకాలను ప్రకటించింది. ఈ పతకాలలో తెలంగాణ నుంచి 12 మందికి పోలీస్ విశిష్ట సేవా (మెడల్ ఫర్ మెరిటోరియస్ సర్వీస్) మెడల్స్ దక్కాయి. అలాగే తెలంగాణ నుంచి పోలీస్ కమిషనర్ విక్రమ్ సింగ్ మన్, ఎస్పీ మెట్టు మాణిక్ రాజ్ రాష్ట్రపతి విశిష్ట సేవా పతకాలకు ఎంపికయ్యారు. ఇక ఏపీ నుంచి చీఫ్ హెడ్ వార్డర్ కడాలి అర్జున రావు, వార్డర్ ఉండ్రాజవరపు వీరవెంకట సత్యనారాయణకు కరెక్షనల్ సర్వీస్ విభాగంలో పోలీస్ విశిష్ట సేవా పతాలకు ఎంపికయ్యారు.

# దశాబ్దాల కల నెరవేరేనా..?

**- 1987లోనే మండల ప్రతిపాదనలో బోర్లగూడెం**
**- ప్రభుత్వాలు...పాలకులు మారిన ప్రస్తావనేదీ?**
**- మండలంగా ఏర్పాటు చేయాలని గిరిజనుల విన్నపాలు**
**- కాంగ్రెస్ సర్కార్‌లోనైనా కల సాకారమయ్యేనా...?**

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో (నినాదం):** దశాబ్దాలు మారినా.. గిరిజనుల కల మాత్రం కలగానే మిగిలిపోయింది.. రాష్ట్రంలో పరిపాలన రూపురేఖలు మారిన సమయంలోనే ఆ గిరిజన గ్రామాన్ని మండల ఏర్పాటుకు చేసిన ప్రతిపాదనలు ఇప్పటికి నెరవేరడం లేదు. ఆనాడు మండల కేంద్రాల ఏర్పాటు చేసే విషయంలో అటవీ ప్రాంతంలోని అన్ని గ్రామాలకు నడిబొడ్డున ఉండే జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలం బోర్లగూడెం మండల ఏర్పాటుకు తెరపైకి వచ్చింది. అయితే ఆ ప్రతిపాదనలు చివరి క్షణంలో తారుమారయ్యాయి. గత ప్రభుత్వం పరిపాలనా సౌలభ్యం కోసం చిన్న జిల్లాలు, మండలాలు, గ్రామ పంచాయతీల ఏర్పాటుకు శ్రీకారం చుట్టిన క్రమంలో బోర్లగూడెం వాసుల్లో ఆశలు చిగురించాయి. ఆనాడు మండలాల ఏర్పాటు జరిగినా మళ్లీ అన్యాయమే జరిగింది. మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వం మండలాల ఏర్పాటు ప్రక్రియ కొనసాగుతుండటంతో ఈ ప్రభుత్వంలోనైనా తమ గ్రామం మండలంగా రూపుదిద్దుకోకపోతుందానని ఆ గ్రామస్తులు ఎదురు చూస్తున్నారు. ఈ క్రమంలో మండలం ఏర్పాటు కోసం అనేక ప్రయత్నాలను మొదలు పెట్టారు.

## 1987లోనే బోర్లగూడెం ప్రతిపాదన

1987లో రాష్ట్రంలో పరిపాలన రూపు రేఖలు మారి తాలుకా వ్యవస్థ నుండి మండల వ్యవస్థగా రూపాంతరం చెందిన క్రమంలోనే బోర్లగూడెం ప్రతిపాదన తెరపైకి వచ్చింది. ఆ ప్రతిపాదనలు కాస్త చివరి క్షణంలో తారుమారు కావడంతో మండలాల్లో బోర్లగూడెం మండలంగా నోచుకోలేదు. ఆనాటి నుంచి ఆ గ్రామం గ్రామ పంచాయితీగానే మిగిలి పోయింది. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో చిన్న జిల్లాలు, మండలాలు, గ్రామపంచాయతీల ఏర్పాటు మొదలైంది. అయితే గత ప్రభుత్వంలో తమ గ్రామాన్ని మండలంగా ప్రకటిస్తారని ఆశలు పెట్టుకున్న గ్రామస్తులకు ఎదురుచూపులే మిగిలాయి. తాజాగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత కొత్త మండలాల ఏర్పాటుకు శ్రీకారం చుడుతుండడంతో గిరిజన వాసుల ఆశలు మళ్లీ చిగురిస్తున్నాయి. తమ గ్రామం కేంద్రంగా మండలాన్ని ఏర్పాటు చేయాలని, మారుమూల గ్రామాలకు ప్రభుత్వ సేవలు అందుబాటులోకి తీసుకురావాలన్న డిమాండ్ వినిపిస్తున్నారు.

గతంలో నక్సల్స్ ప్రభావిత గ్రామాలను దృష్టిలో పెట్టుకుని బోర్లగూడెంలో పోలీస్ ఔట్ పోస్టు, సీఆర్పీఎఫ్ క్యాంపులను ఏర్పాటు చేశారు. బోర్లగూడెం గ్రామాన్ని కేంద్ర బిందువుగా గుర్తించారని, అనేక విషయాల్లో ఈ గ్రామాన్ని సెంటర్ పాయింట్‌గా తీసుకున్న అధికారులు మండలంగా ఏర్పాటు విషయంలో ఎందుకు ఆలోచన చేయడం లేదనే వాదనలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వం అధికారులు బోర్లగూడెంను మండలంగా ఏర్పాటు చేస్తే పరిపాలన విషయంలో ప్రయోజనాలు ఉంటాయని పలువురు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు.

## 12 పంచాయితీలతో మండల ఏర్పాటుకు డిమాండ్

బోర్లగూడెం మండలంగా ఏర్పాటు అయితే 12 పంచాయితీలు, 15 శివారు గ్రామాలు, నాలుగు ఎంపీటీసీ స్థానాలు మండల పరిధిలోకి వస్తాయి. 15 వేల మంది ఓటర్లున్న గ్రామాల్లో 8 నుండి 10 వేల కుటుంబాలు, 30 వేల వరకూ జనాభా ఉంటుంది. ఈ ప్రాంత అభ్యున్నతి కోసం అధికారులు నూతన మండలంగా ప్రకటించాలన్న డిమాండ్ వినిపిస్తోంది. అంతే కాకుండా కిష్టాపూర్, గాజరాంపల్లి, పోచంపల్లి తండాలను పంచాయితీలుగా గుర్తించాల్సిన అవసరం ఉందని బోర్లగూడెం మండల సాధన సమితి డిమాండ్ చేస్తోంది. భౌగోళిక పరిస్థితులు, పరిపాలన సౌలభ్యం, ప్రజా అవసరాలను గుర్తించి బోర్లగూడెం కేంద్రంగా మండలం ఏర్పాటు చేయాలని మండల సాధన సమితీ బాధ్యులు డిమాండ్ చేస్తున్నారు.

## మండల సాధన సమితి ఏర్పాటు...

అనేక దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న బోర్లగూడెం మండల ఏర్పాటు కోసం గ్రామస్తులంతా కలిసి మండల సాధన సమితిని ఏర్పాటు చేసుకున్నారు. ఈ క్రమంలో గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వానికి తాజాగా కాంగ్రెస్ ప్రభుత్వానికి పాలకులకు తమ విన్నపాలు అందిస్తూనే ఉన్నారు. గత ఎన్నికల్లో ఆయా పార్టీల అభ్యర్థులు బోర్లగూడెంను మండలంగా ఏర్పాటు చేస్తామని ప్రకటించారని ఇచ్చిన హామీని నెరవేర్చాల్సిన అవసరం ఉందని అంటున్నారు. కేవలం రెండు ఎంపీటీసీ స్థానాలు, అతితక్కువ గ్రామ పంచాయితీలు ఉన్న పలిమెలను స్థానికుల అభ్యర్థన మేరకు మండల కేంద్రం ఏర్పాటు చేశారని అన్నారు. ఇదే పద్దతిలో తమ గ్రామాన్ని సైతం మండలంగా ప్రకటిస్తే రెట్టింపు గ్రామాలకు సేవలు దగ్గర అవుతాయనే విషయాన్ని అధికారులు గుర్తించాలని మండల సాధన సమితి కమిటీ కోరుతున్నారు.

మండల కార్యాలయంలో పనులు ఉన్నప్పుడు అవస్థలు తప్పడం లేదని చెబుతున్నారు. బోర్లగూడెం మండల కేంద్రం అయితే సమీపంలోని అనేక గ్రామాలకు రవాణా వ్యవస్థ మెరుగుపడుతుందని, ప్రభుత్వ సేవలు అందుబాటులోకి వస్తాయని అంటున్నారు. రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా ఏర్పాటు చేస్తున్న మండలాల జాబితాలో బోర్లగూడెం గ్రామాన్ని చేర్చాలని, బోర్లగూడెం వాసుల చిరకాల స్వప్నం నెరవేర్చాలని మండల సాధన సమితి బాధ్యులు కోరుతున్నారు.

## మేడారం మెయిన్ రోడ్ లో...

రెండేళ్లకోసారి వనదేవతల జాతర జరిగే మేడారంకు వెళ్లే ప్రధాన రహదారిలో ఉండే బోర్లగూడెంకు ఇప్పటి వరకు ఎలాంటి ప్రాధాన్యత లేదు. గిరిజనుల ఆరాధ్య దైవమైన సమ్మక్క సారలమ్మ జాతరకు చత్తీస్ గడ్, మహారాష్ట్రతో పాటు తెలంగాణాలోని పలు ప్రాంతాల నుండి పెద్ద ఎత్తున భక్తులు తరలివస్తుంటారు. అయితే మేడారంకు వెళ్లాలంటే బోర్లగూడెం మీదుగానే వెళ్లాలి. కాటారం, బోర్లగూడెం మీదుగానే మేడారం వచ్చిపోయే వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. జంక్షన్ గా మారిన బోర్లగూడెం గ్రామాన్ని మండల కేంద్రంగా అభివృద్ధి చేసినట్లయితే అన్ని రకాల సౌకర్యాలు మెరుగుపడతాయనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. తాలుకా వ్యవస్థ ఉన్నప్పుడు కూడా బోర్లగూడెం కేంద్రీకృతంగానే ప్రభుత్వ అధికార యంత్రాంగం సేవలందించిన చరిత్ర ఉందని. ఈ క్రమంలో ప్రభుత్వం పాలకులు ఆ దిశగా ఆలోచన చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.



## జిల్లా కేంద్రం కంటే మండలమే దూరం...

తమ గ్రామానికి జిల్లా కేంద్రం కంటే మండల కేంద్రమే ఐదు కిలోమీటర్ల ఎక్కువ దూరం ఉంటుందని గ్రామస్తులు చెబుతున్నారు. మండల కేంద్రానికి వెళ్లాలంటే 30 కిలో మీటర్ల దూరం వెళ్లాల్సి వస్తుండగా, అదే జిల్లా కేంద్రానికి మాత్రం 25 కిలో మీటర్ల దూరం మాత్రమేనని దీంతో

## బోర్లగూడెం కేంద్రంగా మండలం అవసరం

మాలోత్ నవరాం నాయక్, మండల సాధన సమితి కన్వీనర్ బోర్లగూడెం



మహాముత్తారం మండలం లోని మేజర్ గ్రామ పంచాయతీ అయిన బోర్లగూడెంను నూతన మండలంగా ప్రకటించాలని ప్రభూత్వాన్ని కోరుతున్నాం. బోర్లగూడెం చుట్టుపక్కల 12 గ్రామపంచాయతీలు, 4 ఎంపీటీసీ స్థానాలు ఉన్నాయని మరో మూడు నూతన గ్రామ పంచాయతీలు ఏర్పాటు చేసి యంపీటీసి స్థానాలు కూడా పెంచాలి.

## మండలంగా బోర్లగూడెం.... ఈ ప్రాంత ప్రజల చిరకాల వాంచ

అందె భాస్కరాచారి, మండల సాధన సమితి, కో_కన్వీనర్ బోర్లగూడెం



మండలంగా బోర్లగూడెం ఏర్పాటు కోసం ఈ ప్రాంత ప్రజలు సుదీర్ఘ కాలంగా ఎదురు చూస్తున్నారు. ఈ ప్రాంత వాసులకు కనీస వసలుతు కూడా కరువైనాయి. బీఆర్ఎస్ ప్రభుత్వం కూడా మండల ఏర్పాటుకు హామీ ఇచ్చి చివరకు నిరాశ మిగిల్చింది. మంత్రి శ్రీధర్ బాబు నూతన మండలం ఏర్పాటుకు కృషి చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాం.

यूनियन बैंक ऑफ इंडिया भारत सरकार का उपक्रम | Union Bank of India A Government of India Undertaking

గద్వాల్-II బ్రాంచ్ (Sol Id-01561) - మహబూబ్‌నగర్ రీజియన్

సంప్రదించు నెం.8847877121 ఇ-మెయిల్ ఐడి : ubin0801569@unionbankofindia.bank

Ref : 01561/SARFAESIA/Possession Notice/32214553/202024-25, తేది : 20.01.2025

**స్వాధీనతా ప్రకటన**
{సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్-2002లోని రూల్ 8(1)}
(స్థిరాస్తి కొరకు)

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (రెండవ) యాక్ట్ 2002 (యాక్ట్ నెం. 54 ఆఫ్ 2002) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, గద్వాల్-2 బ్రాంచ్ (Sol Id-01561)** వారు అధీకృత అధికారి అయిన క్రింది సంతకముదారు జారీ చేసిన **డిమాండ్ నోటీసు తేది : 30.10.2024** ప్రకారము దిగువ తెలిపిన రుణగ్రహీతలను నోటీసులో తెలిపిన బకాయి మొత్తం **రూ.12,52,042/- (రూపాయలు పన్నెండు లక్షల యాభై రెండు వేల నలభై రెండు మాత్రమే)** + ఈ తేది వరకు వడ్డీ మరియు ఇతర ఛార్జీలను సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించమనీ కోరడమైనది.

**దరఖాస్తుదారు: శ్రీమతి కె భవానీ భవానీ కేదాసు భర్త విజయ్ కుమార్ కె,**
**చిరునామా-1 :** ఇంటి నెం.7-44-99/2, కేశవ నగర్, గద్వాల్ పోస్ట్ మరియు జిల్లా, తెలంగాణ రాష్ట్రం-509125. **చిరునామా-2:** ఫ్లాట్ నెం.305, జివి హైట్స్, ధన ఫ్యాక్టరీ వెనుక, ప్లాట్ నెం.85, 86, 95 & 96, సర్వే నెం.770, గద్వాల్ పోస్ట్ & జిల్లా, తెలంగాణ రాష్ట్రం-509125, మొబైల్ నెం. 9912719391 & 9490164941.

**సహ-దరఖాస్తుదారు : శ్రీ కె విజయ్ కుమార్ తండ్రి కె వెంకయ్య,**
**చిరునామా-1 :** ఇంటి నెం.7-44-99/2, కేశవ నగర్, గద్వాల్ పోస్ట్ మరియు జిల్లా, తెలంగాణ రాష్ట్రం-509125. **చిరునామా-2:** ఫ్లాట్ నెం.305, జివి హైట్స్, ధన ఫ్యాక్టరీ వెనుక, ప్లాట్ నెం.85, 86, 95 & 96, సర్వే నెం.770, గద్వాల్ పోస్ట్ & జిల్లా, తెలంగాణ రాష్ట్రం-509125, మొబైల్ నెం. 9912719391 & 9490164941,

సదరు రుణగ్రహీత బకాయి మొత్తమును చెల్లించుటలో విఫలమైనందున, సదరు రూల్స్‌లోని రూల్ 8తో చదువబడు సదరు చట్టములోని సెక్షన్ 13(4) క్రింద అతనికి/ ఆమెకు సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ క్రింద తెలిపిన ఆస్తిని ఈ క్రింది సంతకముదారు **2025 జనవరి, 20వ తేదీన స్వాధీనము** చేసుకోవడమైనదని రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమైనది. కావున ప్రత్యేకించి రుణగ్రహీతను మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తితో ఎటువంటి లావాదేవీలు జరుపకూడదనియు, ఒక వేళ జరిపినట్లయితే **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, గద్వాల్-2 బ్రాంచ్ (Sol Id-01561)** వారికి చెందవల్సిన బకాయి మొత్తం **రూ.12,52,042/- (రూపాయలు పన్నెండు లక్షల యాభై రెండు వేల నలభై రెండు మాత్రమే)** మరియు దానిపై వ్యయాల క్రింద వర్తించును. సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు లభించే సమయానికి సంబంధించి సదరు చట్టములోని సెక్షన్ 13 యొక్క ఉప సెక్షన్ (8)లోని నిబంధనలను గమనించవలసిందిగా రుణగ్రహీతలను కోరడమైనది.

**ఆస్తి షెడ్యూల్**
**శ్రీమతి కె. భవాని (రుణగ్రహీత) భర్త విజయ్ కుమార్ కె.** కు చెందియుండి, తెలంగాణ రాష్ట్రం-509125, గద్వాల్ పోస్ట్ & జిల్లా, ధన ఫ్యాక్టరీ వెనుక, సర్వే నెం.770లో ప్లాట్ నెం.85, 86, 95 & 96పై జివి హైట్స్‌లో 1066.40 చ.గ.ల మొత్తం భూమి విస్తీర్ణంలో 38.08 చ.గ.ల విస్తీర్ణం గల భూమి అవిభాజ్యవాటాతో పాటు కామన్ ఏరియాతో కలిపి ప్లింత్ ఏరియా 1030 చ.అ.ల ఏరియా కలిగియుండి 3వ అంతస్తులోని ఫ్లాట్ నెం.305తో గల నివాస ఫ్లాట్ యావత్తు. **ఫ్లాట్ నెం.305 సరిహద్దులు : తూర్పు :** ఖాళీ ప్రదేశం, **పడమర :** కారిడార్, **ఉత్తరం :** ఫ్లాట్ నెం.304, **దక్షిణం :** ఖాళీ ప్రదేశం, **మొత్తం భూమి సరిహద్దులు : తూర్పు :** ప్లాట్ నెం.83 & 84, **పడమర :** ప్లాట్ నెం.87 & 94, **ఉత్తరం :** 33'-0" ఫీట్ల వెడల్పు రోడ్, **దక్షిణం :** 33'-0" ఫీట్ల వెడల్పు రోడ్.

తేది: 20-01-2025 | చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి,
ప్రదేశం: గద్వాల్ | యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, గద్వాల్-2 బ్రాంచ్ (Sol Id-01561)



**డిమాండ్ నోటీసు**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002 (ఇకపై "SARFAESI చట్టం" అని పిలుస్తారు) యొక్క రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వద్ద నమోదైన మరియు కంపెనీల చట్టము, 1956 క్రింద విలీనం చేయబడిన అస్సెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ (ఇండియా) లిమిటెడ్ (క్రింద పేర్కొన్న ట్రస్టులకు ట్రస్టీగా వ్యవహరిస్తున్నారు) (ఇకపై "ARCIL" అని పిలుస్తారు) యొక్క అధీకృత అధికారి మరియు క్రింద పేర్కొన్న చార్టులోని కాలమ్ నంబర్ 2లో పేర్కొన్న విధంగా రుణగ్రహీత/సహ-రుణగ్రహీతలు అసలు రుణదాతలు అయిన మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ నుండి రుణం పొందారు మరియు ARCIL ఇక్కడ క్రింద పేర్కొన్న రుణ ఖాతాలకు సంబంధించిన ఆర్థిక ఆస్తులను పొందిఉన్నారు మరియు ARCIL వారు SARFAESI చట్టం ప్రకారం సెక్యూర్డ్ క్రెడిటర్‌గా ఉన్నారు మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ నెం. 2తో చదువబడు సదరు చట్టంలోని సెక్షన్ 13(2) కింద ఇవ్వబడిన అధికారాలను వినియోగించుకొనుచూ డిమాండ్ నోటీసు జారీ చేశారు. క్రింద పేర్కొన్న విధంగా రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు సదరు నోటీసు తేదీ నుండి 60 రోజులలోపు నోటీసులలో పేర్కొన్న మొత్తాన్ని మరియు దానిపై వడ్డీతో తిరిగి చెల్లించవల్సిందిగా కోరబడుతున్నారు. కానీ వివిధ కారణాల వల్ల వారిలో కొందరికి నోటీసులు అందజేయబడలేదు.

| LANo/అసలు రుణదాత పేరు/డిమాండ్ నోటీసు తేదీ/ ట్రస్ట్ పేరు | రుణగ్రహీత/ సహ రుణగ్రహీత పేరు | డిమాండ్ నోటీసు తేదీ ప్రకారం INRలో మొత్తం బకాయిలు |
|---|---|---|
| **LAN: SVIJA0002660** **అసలు రుణదాత:** మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ **డిమాండ్ తేదీ నోటీసు:** 20-12-2024 **ట్రస్ట్ పేరు:** Arcil-రిటైల్ లోన్ పోర్ట్‌ఫోలియో-087-A-ట్రస్ట్ ("Arcil") | విజయలక్ష్మి కాటాబత్తుల (రుణగ్రహీత), ఉడత ఉదయ దుర్గా శివ గంగాధర వర ప్రసాద్ (సహ రుణగ్రహీత) | రూ. 30,63,471.17/- (రూపాయలు ముప్పై లక్షల అరవై మూడు వేల నాలుగు వందల డెబ్బై ఒకటి మరియు పైసలు పదిహేడు మాత్రమే) మరియు 14-05-2024 నుండి దానిపై తదుపరి వడ్డీ. |

**షెడ్యూల్:** 618 చదరపు అడుగుల ఫ్లాట్ ఉన్న మొత్తం యావదాస్తి. ఈ క్రింది విధంగా సరిహద్దు చేయబడింది: గుంటూరు జిల్లా, తెనాలి సబ్-రిజిస్ట్రీ, తెనాలి వద్ద ఉన్న తెనాలి టౌన్, మారీసుపేట, రవి వారి వీధి, వార్డు నెం.2, బ్లాక్ నెం.14, డి.నెం. 14-29-41, ఎన్‌టిఎస్ నెం. 445/3, "సాయి హోమ్ రెసిడెన్సీ" లోని 618 చ.అ.ల ప్లింత్ ఏరియాతో మొదటి అంతస్తులో ఫ్లాట్ నెం. 101తో పాటు మొత్తం 261.37 చదరపు గజాలు లేదా 218.53 చదరపు మీటర్ల విస్తీర్ణము గల స్థలములో 23-76 చ.గ.లు లేదా 19.86 చ.మీ.ల విస్తీర్ణము గల అవిభాజ్య మరియు అనిర్దేశిత వాటా. **సైట్ కోసం:** తూర్పు: బుచ్చి రామయ్య ఆస్తికి ఆనుకుని ఉన్న ప్రహారీ గోడ, పశ్చిమం: వీరా శ్రీ దేవి ఆస్తి. ఉత్తరం: మదు అమ్మయ్య సైట్. దక్షిణం: ఆస్తికి ఆనుకుని ఉన్న మున్సిపల్ రోడ్. **మొదటి అంతస్తులోని ఫ్లాట్ 101 కోసం:** తూర్పు: కామన్ కారిడార్ స్టెయిర్‌కేస్ మరియు లిఫ్ట్, పశ్చిమం: ఖాళీ ప్రదేశం, ఉత్తరం: ఈ ఆస్తికి మరియు ఫ్లాట్ నంబర్ 102 కి ఉమ్మడి గోడ, దక్షిణం : ఖాళీ ప్రదేశం.

ఈ నోటీసు ప్రచురించబడిన 60 రోజులలోపు సంబంధిత రుణగ్రహీత/సహ-రుణగ్రహీతకు ఎదురుగా పైన చూపిన విధంగా మొత్తం బకాయి మొత్తాన్ని చెల్లించమని వారిని కోరుతూ పైన పేర్కొన్న విధంగా రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలకు నోటీసు ఇవ్వబడింది. సంబంధిత రుణగ్రహీత/సహ-రుణగ్రహీత తదుపరి వడ్డీతో సహా మొత్తం బకాయి మొత్తాన్ని చెల్లించడంలో విఫలమైతే, చట్టం మరియు అందులో రూపొందించబడిన రూల్స్ ప్రకారం సూచించబడిన ఇతర పద్ధతులలో నోటీసును [illegible] ఇతర పద్ధతిలో బదిలీ చేయడం మరియు/లేదా వ్యవహరించడం నుండి మీరు నిరోధించబడ్డారని గమనించగలరు.

తేదీ: 26-01-2025 | సం/- అధీకృత అధికారి
స్థలం: గుంటూరు | అస్సెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ (ఇండియా) లిమిటెడ్. (ట్రస్టీగా హోదాలో)

Arcil Premier ARC
అస్సెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ (ఇండియా) లిమిటెడ్,
CIN- U65999MH2002PLC134884 వెబ్‌సైట్: www.arcil.co.in
నమోదిత కార్యాలయం: ది రూబీ, 10వ అంతస్తు, 29 సేనాపతి బాపట్ మార్గ్, దాదర్ (వెస్ట్), ముంబయి- 400028, టెలి: +91 2266581300


# చంద్రబాబు బృందానికి దారి ఖర్చులు కూడా రాలేదు : రోజా

- హింసాత్మక ఘటనలతో పెట్టుబడులకు వెనుకంజ



**అమరావతి,జనవరి25 (నినాదం న్యూస్) :** దావోస్ పర్యటన చేసిన చంద్రబాబు బృందానికి దారి ఖర్చులు కూడా దండగే అయ్యాయంటూ వైసీపీ నాయకురాలు ఆర్కే రోజా ఎద్దేవా చేశారు. పొరుగు రాష్ట్రాలు లక్షల కోట్ల పెట్టుబడులతో తిరిగి వస్తే...చంద్రబాబు ఉత్తచేతులతో ఇంటిముఖం పట్టారని ఘాటుగా విమర్శించారు. పెట్టుబడిదారులు ఆసక్తిచూపకపోవడానికి లోకేశ్ పదేపదే చెబుతున్న రెడ్‌బుక్ రాజ్యాంగమే కారణమన్నారు. ఏపీలో హింసాత్మక, కక్షపూరిత చర్యల కారణంగానే పెట్టుబడులు పెట్టేందుకు పారిశ్రామికవేత్తలు భయపడుతున్నారని రోజా విమర్శించారు. ఏపీ ముఖ్యమంత్రి దావోస్ పర్యటనపై మాజీమంత్రి రోజా చురకలంటించారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి ఎవరు ముందుకు రావడం లేదని ఆమె ఆరోపించారు. అధికారులపై అక్రమ కేసులుపెట్టి వేధిస్తుంటే పెట్టుబడులు పెట్టడానికి ఎవరు ముందుకొస్తారన్నారు. రాష్ట్రంలో నిత్యం దాడులు,అత్యాచారాలు ఎక్కువయ్యాయని....నేరాల సంఖ్య గణనీయంగా పెరిగిపోయిందని రోజా విమర్శించారు.ఇలాంటి రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి ఎవరికి మాత్రం ఆసక్తి ఉంటుందన్నారు. రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగం వల్లే పెట్టుబడులు రావడం లేదని దుయ్యబట్టారు.రాష్ట్రంలో శాంతిభద్రతలు అదుపులో లేవని...రోడ్లపైనే నరుక్కుంటున్నారని ఆమె ఘాటుగా విమర్శించారు. కోట్లు ఖర్చుపెట్టి విమానాల్లో దావోస్ వెళ్లిన చంద్రబాబు,లోకేశ్ ఒక్క ఒప్పందం కూడా చేసుకోలేకపోయారని రోజామండిపడ్డారు. రూ.20 కోట్లు ఖర్చు చేసి దావోస్ వెళ్లి ఉత్త చేతులతో ఊపుకుంటూ వచ్చారన్నారు. ప్రత్యేక విమానాలు, ఫైవ్‌స్టార్ హోటళ్లకు కోట్లు ఖర్చు చేశారన్నారు.

గతంలో జగన్ దావోస్ వెళ్లినప్పుడు లక్షా 20 వేల కోట్లు పెట్టుబడులు తెచ్చారని....విశాఖలో గ్లోబల్ సమ్మిట్ ద్వారా రూ.13.5 కోట్లు పెట్టుబడులు పెట్టించారని రోజా గుర్తు చేశారు.ఇప్పుడు ప్రధాని మోడీ ప్రారంభిస్తున్న ప్రాజెక్టులన్నీ గతంలో జగన్ తీసుకొచ్చినవేనని ఆమె గుర్తు చేశారు. ఉపముఖ్యమంత్రి పవన్ ఉండగా....చంద్రబాబు తన కుమారుడు లోకేశ్‌ను దావోస్ తీసుకెళ్లాడని రోజా ఆగ్రహం వ్యక్తం చేశారు. పవన్‌కల్యాణ్‌ను దావోస్ ఎందుకు తీసుకెళ్లలేదని ఆమె ప్రశ్నించారు. దావోస్‌లో ఒక్కటంటే ఒక్క ఒప్పందం జరగకపోవడం సిగ్గుచేటన్నారు. చంద్రబాబు ఏడు నెలల పాలనలో రాష్ట్రం సర్వనాశనం అయ్యిందన్నారు. పొరుగు రాష్ట్రం తెలంగాణలో లక్షా 32వేల కోట్లకు పైగా పెట్టుబడులు వచ్చాయని...ఏపీకి ఎందుకు రాలేదని ఆమె ప్రశ్నించారు. చంద్రబాబు చెప్పే కట్టుకథలు ఏపీ ప్రజలు విన్నారు గానీ..ప్రపంచవ్యాప్తంగా ఉన్న పారిశ్రామికవేత్తలు పట్టించుకోలేదని రోజా విమర్శించారు. వైఎస్ జగన్ పాలన చూసి అదానీ,అంబానీ, జిందాల్ పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చారని...చంద్రబాబు పాలన బేరీజు వేసుకుని పారిశ్రామికవేత్తలు పారిపోతున్నారని రోజా విమర్శించారు. పెట్టుబడులు తీసుకురాకుండా ఏ ముఖం పెట్టుకుని చంద్రబాబు బృందం ఏపీలో అడుగుపెట్టిందని రోజా ప్రశ్నించారు. దావోస్‌లో భారీ పెట్టుబడులు తెచ్చి 4 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని చంద్రబాబు ఊదరగొడితే యువత ఆశగా ఎదురుచూసిందని రోజా అన్నారు. తెలంగాణ రూ.1.32 లక్షల కోట్లు, మహారాష్ట్ర 15.7 లక్షల కోట్ల విలువైన పెట్టుబడులకు సంబంధించి ఒప్పందాలు చేసుకున్నాయని రోజా తెలిపారు. దేశంలో అందరికన్నా సీనియర్ రాజకీయ నాయకుడినంటూ గొప్పలు చెప్పుకునే చంద్రబాబు మాత్రం ఒక్క రూపాయి ఒప్పందం కూడా చేసుకోలేదన్నారు. తన కుమారుడిని ప్రమోట్ చేసుకునేందుకు దావోస్ తీసుకెళ్లారు తప్ప...పెట్టుబడులు సాధించడానికి కాదన్నారు.

# నిఘా నీడలో దేశరాజధాని

- కట్టుదిట్టంగా పరేడ్ పరిసరాలు
- 15000 మంది పోలీసుల మోహరింపు..
- 70 కంపెనీల పారామిలటరీ బలగాలు

**న్యూఢిల్లీ,జనవరి25(నినాదం న్యూస్) :** గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా దేశ రాజధాని నిఘా నీడలో ఉన్నది. దేశ రాజధాని రిపబ్లిక్ వేడుకలకు ముస్తాబవుతున్న తరుణంలో ఎలాంటి భద్రతా లోపాలు తలెత్తకుండా ఉండేందుకు 70 కంపెనీలకు పైగా పారామిలటరీ బలగాలు, 15,000 మందికి పైగా పోలీసులను మోహరించడంతో పాటు విస్తృత భద్రతా చర్యలు చేపట్టారు. సెక్యూరిటీ సిబ్బంది ఎక్కువగా ఉండటంతో పాటు డ్రోన్స్, సీసీటీవీ నిఘా, స్నైపర్ స్పెషలిస్టులతో నగర పర్యవేక్షణ ఉంటుంది. వేడుకలను సజావుగా నిర్వహించేందుకు ఆరు లేయర్ల తనిఖీలు, ఫ్రిస్కింగ్‌తో బహుళస్థాయి భద్రతా ఏర్పాట్లు ఉంటాయి. ఫేషియల్ రికగ్నిషన్ సిస్టమ్స్ (ఎఫ్ఆర్ఎస్)తో సహా వేలాది సీసీటీవీ కెమెరాలు, ప్రాంతాలను పర్యవేక్షించడానికి మొబైల్ ఎఫ్ఆర్ఎస్-అనుకూల వాహనాలను న్యూఢిల్లీలో ఏర్పాటు చేశారు. ఈ కెమెరాలు అనుమానాస్పద వ్యక్తులను వెంటనే గుర్తించడం కోసం క్రిమినల్ డేటాబేస్‌కు లింక్ చేయబడతాయి. పోలీసు బృందాలు పలు ఏజెన్సీలతో మాక్ డ్రిల్‌లు నిర్వహిస్తున్నాయి. అన్ని జిల్లాల డీసీపీలకు సమాచారమందించామనీ, ఎలాంటి అనుమానాస్పద కార్యకలాపాలు జరిగినా అధికారులు అప్రమత్తంగా ఉంటున్నారు. "మేము ఇప్పటికే బహుళ లేయర్ భద్రతా ఏర్పాట్లు చేశాం. మా వద్ద ఆరు పొరల తనిఖీ, ఫ్రిస్కింగ్ ఏర్పాట్లు ఉన్నాయి. ఇది కాకుండా, మేము బహుళ బారికేడింగ్ ఏర్పాటు చేశాం. న్యూఢిల్లీ జిల్లాలో ఫేషియల్ రికగ్నిషన్ సిస్టమ్‌తో వేలాది సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేశాం" అని సీనియర్ పోలీసు అధికారి తెలిపారు. న్యూఢిల్లీ, ఉత్తర, మధ్య జిల్లాల్లో దాదాపు 4,000 రూఫ్‌టాప్ సెక్యూరిటీ పాయింట్లను గుర్తించారు. పరేడ్‌కు హాజరైనవారికి భద్రతా స్టిక్కర్లను అందిస్తారు. పరేడ్ మార్గం, ఎర్రకోట ప్రాంతాలలో ఎఫ్ఆర్ఎస్‌తో దాదాపు 500 అధిక రిజల్యూషన్ తో కూడిన ఏఐ కెమెరాలు ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు ఢిల్లీ పోలీసులు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. అంతే కాకుండా డీసీపీలు రూట్ సర్వేలు, తనిఖీలు, రద్దీ ప్రాంతాల్లో నిఘా పెంచారు. శాంతిభద్రతల కోసం పరేడ్ మార్గాలు, డ్రోన్ పర్యవేక్షణ, సీసీటీవీ నిఘా ఉంటుంది. సంసిద్ధతను నిర్ధారించడానికి హోటళ్లు, మాల్స్ భద్రతా సిబ్బందితో ప్రత్యేక సమావేశం కూడా నిర్వహించామని చెప్పారు.

# బీజేపీ అభ్యర్థి పర్వేష్ వర్మ వినూత్న నిరసన

- యమునా నదిలో కేజ్రీవాల్ కటౌట్ ముంచి నిరసన
- యమునా నదిని శుభ్రం చేస్తానని కేజ్రీవాల్ హామీ ఏమైందని చురకలు

**న్యూఢిల్లీ, జనవరి25(నినాదం న్యూస్) :** దేశ రాజధాని ఢిల్లీలో అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్నాయి. దీంతో అధికారంలో ఉన్న ఆప్, ప్రతిపక్ష బీజేపీ మధ్య రాజకీయ విమర్శలు తీవ్రమయ్యాయి. యమునా నది కాలుష్యంపై బీజేపీ అభ్యర్థి పర్వేష్ వర్మ వినూత్నంగా నిరసన తెలిపారు. ఆప్ అధినేత, మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ కటౌట్‌ను కలుషిత యమునా నదిలో ముంచారు. న్యూఢిల్లీ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి కేజ్రీవాల్‌పై పోటీ చేస్తున్న పర్వేష్ వర్మ యమునా నది కాలుష్యంపై తన ప్రచారంలో దృష్టిసారించారు. ఈ నేపథ్యంలో శనివారం ఉదయం పార్టీ నేతలు, మీడియాతో కలిసి రెండు బోటుల్లో యమునా నదిలోకి వెళ్లారు. 'నేను విఫలమయ్యా నాకు ఓటు వేయవద్దు. 2025 నాటికి యమునా నదిని శుభ్రం చేయడంలో నేను విఫలమయ్యా' అని ఉన్న కేజ్రీవాల్ పెద్ద కటౌట్‌ను యమునా నదిలో పలుమార్లు ముంచారు. కాగా, ఈ సందర్భంగా మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్‌పై బీజేపీ అభ్యర్థి పర్వేష్ వర్మ మండిపడ్డారు. కలుషిత యమునా నదిని శుభ్రం చేస్తామని ఇచ్చిన హామీని ఆప్ నెరవేర్చలేదని విమర్శించారు. 'తల్లి యమునా నీటిని మనం పూర్తిగా శుభ్రం చేయగలం. దానిని శుభ్రం చేయడం రాకెట్ సైన్స్ కాదు. యంత్రాల ద్వారా బురదను తొలగించాలి. మురుగునీరు, నీటి శుద్ధి ప్లాంట్లను నిర్మించాలి. ప్రధాని మోదీ సబర్మతి నదీ తీరాన్ని నిర్మించినట్లే, యమునా నదీ తీరాన్ని కూడా అదే విధంగా నిర్మించవచ్చు. పదకొండు సంవత్సరాలు చాలా ఎక్కువ సమయం' అని వర్మ అన్నారు. మరోవైపు అరవింద్ కేజ్రీవాల్ భారీ కటౌట్‌ను పర్వేష్ వర్మ యమునా నదిలో ముంచిన వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది.

# చీనాబ్ వంతెనపై పరుగులు పెట్టిన వందేభారత్ రైలు

- విజయవంతమైన ట్రయల్‌రన్స్

**న్యూఢిల్లీ, జనవరి25(నినాదం న్యూస్) :** ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన రైల్వే వంతెన అయిన చీనాబ్ బ్రిడ్జ్‌పై వందేభారత్ రైలు పరుగులు పెట్టింది. ఈ వంతెనపై శనివారం వందేభారత్ రైలు ఫస్ట్ ట్రయల్ రన్స్ నిర్వహించారు. ట్రయల్ రన్స్‌లో భాగంగా శ్రీ మాతా వైష్ణో దేవి కత్రా స్టేషన్ నుంచి శ్రీనగర్ స్టేషన్ వరకూ వందే భారత్ రైలు పరుగులు పెట్టింది. కాగా, ఇప్పటికే సెమీ హైస్పీడ్ వందే భారత్ రైళ్లు దేశ వ్యాప్తంగా పలు మార్గాల్లో దూసుకెళ్తున్న విషయం తెలిసిందే. ఈ రైళ్లకు ప్రయాణికుల నుంచి ఆదరణ లభిస్తున్నది. దీంతో మరిన్ని మార్గాలకు ఈ రైళ్లను కేంద్ర విస్తరిస్తోంది. ఈ క్రమంలోనే ఉధంపూర్-శ్రీనగర్-బారాముల్లా రైల్ లింక్‌లో కశ్మీర్ నుంచి న్యూఢిల్లీకి అనుసంధానించే వందే భారత్ రైలును ఈ ఏడాది ప్రారంభించేందుకు కేంద్ర సిద్ధమైంది. మొత్తం 272 కిలోమీటర్ల మేర ఉధంపూర్-శ్రీనగర్-బారాముల్లా రైల్వే లింక్ ప్రాజెక్టును నిర్మించారు. ఈ లింక్ ప్రాజెక్ట్ దాదాపు పూర్తైంది. కత్రా, రిసియా మధ్య కొంత మేర పెండిరగ్‌లో ఉంది. ఇది మరికొన్ని రోజుల్లోనే పూర్తి [illegible] కానుంది. ఈ ప్రాజెక్ట్ పూర్తయ్యాక రైళ్లు రియాసి జిల్లాలోని అంజి వంతెన, చీనాబ్ వంతెన ద్వారా ఉధంపూర్, జమ్ము, కాత్రా గుండా వెళతాయి. సంగల్దాన్, బనిహాల్ మీదుగా నేరుగా శ్రీనగర్, బారాముల్లా చేరుకుంటాయి. దీంతో రోడ్డు మార్గంతో పోలిస్తే ఆరు గంటలు ఆదా అవుతుంది. ప్రయాణం కూడా చాలా సులభతరం. ఇక కశ్మీర్ లోయ వరకూ సౌకర్యవంతంగా ప్రయాణాన్ని అందించేందుకు ఈ మార్గంలో నడిచే మొదటి రైలుగా వందేభారత్‌ను ఎంపిక చేశారు. ఇందులో భాగంగానే ఈ రైలుకు ప్రత్యేక ఫీచర్లు అనుసంధానించారు. కశ్మీర్ లోయలో అత్యధిక స్థాయిలో ఉష్ణోగ్రతలు ఉంటాయి. దీంతో బయట విపరీతమైన మంచు కురుస్తున్నా లోపల ఉన్న ప్రయాణికులు వెచ్చదనాన్ని ఆస్వాదించేలా ఈ రైలును రైల్వే శాఖ ప్రత్యేకంగా రూపొందించింది. తక్కువ ఉష్ణోగ్రతల కారణంగా రైల్లోని నీరు గడ్డకట్టకుండా ఉండేందుకు అధునాతన వ్యవస్థను ఉపయోగిస్తున్నారు. ఇక వందేభారత్ టికెట్ ధర విషయానికి వస్తే.. ఢిల్లీ నుంచి కశ్మీర్‌కు కేవలం రూ.1,500 నుంచి రూ.2100గా నిర్ణయించినట్లు తెలుస్తున్నది. రైలు మార్గమధ్యలో జమ్మూ, శ్రీమాతా వైష్ణోదేవి కత్రాలో స్టాప్స్ ఉండనున్నట్లు సమాచారం.

# పూణేలో వణికిస్తున్న అరుదైన వ్యాధి

## పెరుగుతున్న కేసుల సంఖ్య

**ముంబై, జనవరి25 (నినాదం న్యూస్) :** మహారాష్ట్రలోని పూణేలో అరుదైన వ్యాధి కలకలం రేపుతోంది. గులియన్ బారే సింద్రోమ్ అనే నాడీ సంబంధిత వ్యాధి విజృంభిస్తోంది. ఈ వ్యాధి బారినపడుతున్న వారి సంఖ్య రోజు రోజుకూ పెరుగుతోంది. ఒక్క పూణేలోనే దాదాపు 73 మంది ఈ ప్రమాదకరమైన మెదడు వ్యాధి బారిన పడ్డారని సమాచారం..వీరిలో 47 మంది పురుషులు, 26 మంది స్త్రీలు ఉన్నారు. 14 మందిని వెంటిలేటర్లపై ఉంచినట్లు రాష్ట్ర ఆరోగ్య అధికారులు తెలిపారు. వ్యాధి ఒక్కసారిగా పెరగడానికి గల కారణాలను తెలుసుకునేందుకు ఆరోగ్య మంత్రిత్వ శాఖ ప్రయత్నిస్తోంది. మహారాష్ట్రలోని పలు ప్రాంతాల్లో ఆరోగ్యశాఖ అధికారులు ఇంటింటికీ వెళ్లి వ్యాధి సోకిన వారిని గుర్తిస్తున్నారు. ముందస్తుగానే ప్రజల్లో అవగాహన కలిపిస్తోంది. ఇంతకీ గులియన్ బారే సింద్రోమ్ ఎలా వ్యాపిస్తుంది. ఈ వ్యాధి లక్షణాలు ఎలా ఉంటాయనేది ఇక్కడ తెలుసుకుందాం..గులియన్ బారే సింద్రోమ్ కండరాల కదలికను నియంత్రించే నరాలను ప్రభావితం చేస్తుంది. ఇది కండరాల బలహీనత, కాళ్లు ,లేదా చేతుల్లో సంచలనాన్ని కోల్పోయేలా చేస్తుంది. మింగడం, శ్వాస తీసుకోవడంలో ఇబ్బందిగా మారుతుంది. ముఖ్యంగా రోగనిరోధక వ్యవస్థ, నాడీ వ్యవస్థపై దాడి చేస్తుందని నిపుణులు చెబుతున్నారు. ఇకపోతే, ఈ వ్యాధి లక్షణాలు పరిశీలించినట్టయితే, కాళ్లు , చేతుల్లో బలహీనత మొదలువుతుంది. శ్వాస తీసుకోవడంలో ఇబ్బందికి దారి తీస్తుందని చెబుతున్నారు. ఇది సాధారణంగా సంక్రమణ తర్వాత అభివృద్ధి చెందుతుందని వివరించారు. అయితే, ఈ కేసులు ప్రపంచ వ్యాప్తంగా నమోదవుతున్నాయని తెలిసింది. .కానీ ఒకే సారి పూణెలో కేసుల సంఖ్య పెరగడంతో అక్కడి ప్రభుత్వం అప్రమత్తమైంది. ఈ కేసులలో ఎక్కువగా నగరంలోని సింహగర్ రోడ్ ప్రాంతంలో కనుగొన్నారు. అయితే, ఈ వ్యాధి ఒక వ్యక్తి నుండి మరొకరికి సోకదని చెబుతున్నారు.. ఒకరి నుంచి మరొకరికి వ్యాపించదు. ఇది కొత్తగా నిర్ధారణ అయిన వ్యాధి కాదు, దీని గురించి భయపడాల్సిన అవసరం లేదని నిపుణులు సూచించారు. అయితే, ఈ వ్యాధికి ఖచ్చితమైన కారణం ఇంకా తెలియదని కూడా చెప్పారు. పూణే మునిసిపల్ కార్పొరేషన్ ఆరోగ్య విభాగం బాధిత రోగుల నుండి సేకరించిన నమూనాలను పరీక్ష కోసం పంపింది.

# కుంభమేళాలో సన్యాసం తీసుకున్న నటి

**న్యూఢిల్లీ, జనవరి25 (నినాదం న్యూస్) :** అలహాబాద్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న మహా కుంభమేళాలో మాజీ నటి మమతా కులకర్ణి సన్యాసం తీసుకుంది. జనవరి 24న మహాకుంభమేళాకు వెళ్లిన ఆమె మహామండలేశ్వర్ గా మారుతున్నట్లు ప్రకటించింది. తన జీవితం దేవుడికి అంకితం ఇస్తూ.. ఇక నుంచి ఆధ్యాత్మిక బాటలో ప్రయాణించాలి అనుకుంటున్నా అంటూ చెప్పుకొచ్చింది. ఈ సందర్భంగా తన పేరును శ్రీ యామై మమత నందగిరిగా మార్చుకుంది. బాలీవుడ్‌తో పాటు టాలీవుడ్‌లో ఒకప్పుడు అగ్రతారగా వెలుగు వెలిగింది మమత కులకర్ణి. తాను నటించిన కరణ్ అర్జున్, క్రాంతివీర్, సబ్‌సే బడా ఖిలాడి, కిస్మత్, నజీబ్ సూపర్ హిట్ కావడంతో స్టార్ హీరోయిన్‌గా గుర్తింపు తెచ్చుకుంది. తెలుగులో కూడా ప్రేమ శిఖరంతో పాటు మోహన్ బాబు హీరోగా వచ్చిన దొంగా పోలీస్ చిత్రంలో నటించింది ఈ భామ. అయితే సడన్‌గా తాను నటనకు గుడ్ బై చెబుతున్నట్లు ప్రకటించి అందరిని షాక్‌కి గురిచేసింది. ఇక 20 ఏండ్ల క్రితం నటనను వదిలేసి విదేశాల్లో వెళ్లి స్థిరపడిరది మమత.. తాజాగా మహకుంభమేళలో కనపడడం.. సన్యాసం తీసుకోవడం ప్రస్తుతం హాట్ టాపిక్‌గా మారాయి.


UNITY Small Finance Bank
**Unity Small Finance Bank Limited**
కార్పొరేట్ కార్యాలయము: సెంట్రమ్ హౌస్, విద్యానగరి మార్గ్, కలిన, సాంటాక్రుజ్ (ఈ), ముంబయి-400098

**స్వాధీనతా ప్రకటన** (స్థిరాస్తుల కొరకు) రూల్ 8(1) చూడుము

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ **యూనిటీ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకముదారు దిగువ తెలిపిన తేదీనా జారీ చేసిన డిమాండ్ నోటీసు ప్రకారం క్రింద తెలిపిన రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు/హామీదార్లను నోటీసులో తెలిపిన బకాయి మొత్తము నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించమని కోరడమైనది. కానీ దిగువ తెలిపిన రుణగ్రహీత/సహ-రుణగ్రహీతలు/హామీదారులు సదరు మొత్తమును చెల్లించుటలో విఫలమైనందున, సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8తో చదవబడు సదరు చట్టములోని సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ దిగువ సంతకముదారు క్రింద తెలిపిన **ఆస్తిని స్వాధీనము** చేసుకోవడమైనదని రుణగ్రహీత/ సహ-రుణగ్రహీతలు/ హామీదారులు మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమైనది. కావున ప్రత్యేకించి రుణగ్రహీతలను/సహ-రుణగ్రహీతలను మరియు హామీదారులను మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తితో ఎటువంటి లావాదేవీలు జరుపకూడదనియు, ఒక వేళ జరిపినట్లయితే **యూనిటీ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్** వారికి చెందవలసిన బకాయి మొత్తం మరియు దానిపై తదుపరి వడ్డీ క్రింద వర్తించును. సదరు చట్టములోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్ (8)లోని నిబంధనల క్రింద మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల లభ్యతను పొందగలరని రుణగ్రహీతలను/సహ-రుణగ్రహీతలను మరియు హామీదారులను కోరడమైనది.

| రుణగ్రహీత/సహ-రుణగ్రహీతలు/ హామీదారుల పేరు & రుణ ఖాతా నెం. | డిమాండ్ నోటీస్ తేది మరియు రావాల్సిన బకాయి మొత్తం |
|---|---|
| 1. గోటుకుల కవిత డైరీ ఫారం 2. గోటుకుల కవిత 3. గోటుకుల రాజేష్ రుణ ఖాతా సంబర్లు: - USFBVJWLOAN000005011206 స్వాధీనం రకం: లాంఛనప్రాయముగా స్వాధీనత తేదీ: 21-01-2025 | డిమాండ్ నోటీసు తేదీ 12.09.2024 12-09-2024 నాటికి రూ. 12,69,766/- (రూపాయలు పన్నెండు లక్షల అరవై తొమ్మిది వేల ఏడు వందల అరవై ఆరు మాత్రమే) మరియు వర్తించే వడ్డీ & ఇతర ఛార్జీలు. |

తనఖా పెట్టిన ఆస్తులు/సెక్యూర్డ్ ఆస్తి(ల) వివరణ: ఆర్‌సిసి 506 చ.అ.లు, సబ్ రిజిస్ట్రీ, ఏలూరు జిల్లా, ఏలూరు మండలం, ఏలూరు, చాటపూరు గ్రామం & గ్రామ పంచాయతీ, తిమ్మా రావు గూడెం, ఆర్.ఎస్.నెం. 552లోని డోర్ నెం. 9-46, అస్సెస్‌మెంట్ నెం. 1246 గల ఆర్‌సిసితో పాటు 290.4 చ.గ.ల విస్తీర్ణము గల స్థిరాస్తి యావత్తు. సరిహద్దులు: (తనఖా డాక్యుమెంట్ ప్రకారం): ఉత్తరం: ఎ.మాణిక్యాల రావు ఆస్తి, దక్షిణం: ఎస్.వీరభద్ర రావు ఆస్తి, తూర్పు: పంచాయతీ రోడ్డు, పడమర: పంచాయతీ రోడ్డు.

| | |
|---|---|
| 1. జీవన్ హెల్త్‌కేర్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ 2. చెనా అశ్విని కుమార్ 3. చెనా శ్రీదేవి రుణ ఖాతా సంబర్లు: - USFBHYDLOAN000005010595 | డిమాండ్ నోటీసు తేదీ 12.09.2024 12/09/2024 నాటికి రూ. 26,34,995.07/- (రూపాయలు ఇరవై ఆరు లక్షల ముప్పై నాలుగు వేల తొమ్మిది వందల తొంభై ఐదు మరియు |

పాటు 200 చ.అ.ల 2 కార్ పార్కింగ్ (ఒక్కొక్కటి 100 చ.అ.ల కార్ పార్కింగ్) మరియు 1665 చ.అ.ల (కామన్ ఏరియాలతో కలుపుకొని) విస్తీర్ణము గల బి-బ్లాక్‌లోని సగం పూర్తి అయిన నివాస ఫ్లాట్ నెం. బి-401 గల స్థిరాస్తి యావత్తు. సరిహద్దులు: (సేల్ డీడ్ ప్రకారం): ఉత్తరం: ఖాళీ ప్రదేశం, దక్షిణం: ఖాళీ ప్రదేశం, తూర్పు: ఖాళీ ప్రదేశం, పడమర: లిఫ్ట్ మరియు 6'6" వెడల్పు కారిడార్.

తేది: 26.01.2025, ప్రదేశం: ఆంధ్రప్రదేశ్/తెలంగాణ | సం/- అధీకృత అధికారి- యూనిటీ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్


# కరంనగర్‌లో బీఆర్‌ఎస్‌కు బిగ్‌షాక్

- కరీంనగర్ మేయర్ సునీల్‌రావు రాజీనామా - బండి సంజయ్ సమక్షంలో బీజేపీలోకి..

**కరీంనగర్, జనవరి25 (నినాదం న్యూస్) :** కరీంనగర్‌లో బీఆర్‌ఎస్‌కి బిగ్‌షాక్ తగిలింది. బీఆర్‌ఎస్‌కి కరీంనగర్ మేయర్ సునీల్‌రావు రాజీనామా చేశారు. శనివారం బీజేపీలో చేరనున్నారు మేయర్ సునీల్‌రావు. మేయర్‌తోపాటు మరో 10మంది బీఆర్‌ఎస్ కార్పొరేటర్లు సైతం బీఆర్‌ఎస్ తీర్థం పుచ్చుకోనున్నారు. బండి సంజయ్ సమక్షంలో వీళ్లంతా బీజేపీ గూటికి చేరబోతున్నారు. బీఆర్‌ఎస్‌పై సంచలన వ్యాఖ్యలు చేశారు కరీంనగర్ మేయర్ సునీల్‌రావు. అవినీతిని భరించలేకే పార్టీ వీడుతున్నట్టు చెప్పారు. రివర్ ఫ్రంట్, స్మార్ట్ సిటీ.. ఇతర పనుల్లో అవినీతి జరిగిందని..ఆ అవినీతి నేత పేరును త్వరలోనే వెల్లడిస్తానన్నారు. బీఆర్‌ఎస్ నేతల అవినీతి చిట్టా తన చేతిలో ఉందంటోన్న సునీల్‌రావు.. అవసరం వచ్చినప్పుడు గుట్టు విప్పుతానని టీవీ9తో చెప్పారు. కరీంనగర్ కార్పొరేషన్‌లో మొత్తం 60 డివిజన్లు ఉన్నాయి. బీఆర్‌ఎస్‌కు 24 మంది కార్పొరేటర్లు ఉండగా అందులో పది మంది పార్టీ వీడారు. దీంతో బీఆర్‌ఎస్ బలం 14కు పడిపోనుంది. బీజేపీకి ఇప్పటివరకు 16 మంది కార్పొరేటర్లు ఉండగా బీఆర్‌ఎస్ నుంచి 10 మంది చేరుతుండటంతో కమలం పార్టీ బలం 26కు చేరుతుంది. కాంగ్రెస్‌కు 12 మంది కార్పొరేటర్లు, ఎంఐఎంకు 8 మంది కార్పొరేటర్లు ఉన్నారు. ఈనెల 26తో కరీంనగర్ కార్పొరేషన్ పాలకమండలి గడువు ముగియనుంది. ఈ సమయంలో మేయర్, కార్పొరేటర్లు బీఆర్‌ఎస్‌ను వీడటం చర్చనీయాంశంగా మారింది. బీఆర్‌ఎస్ నేత గంగుల కమలాకర్‌కు తనకు గ్యాప్ లేదని కేంద్రమంత్రి బండి సంజయ్ ప్రకటించిన గంటల వ్యవధిలోనే బీఆర్‌ఎస్ నుంచి బీజేపీలోకి వలసలు మొదలవడం కరీంనగర్‌లో హాట్ టాపిక్‌గా మారింది. స్థానిక సంస్థల ఎన్నికలు దగ్గర పడుతుండటంతో కమలం పార్టీ ఆపరేషన్ ఆకర్ష్ మొదలుపెట్టినట్టు తెలుస్తోంది.

# ప్రభుత్వ పథకాల ప్రారంభోత్సవానికి ఏర్పాట్లు

- రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి
- నూతన పథకాల ప్రారంభ ఏర్పాట్లపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన సీఎస్



**ఖమ్మం, జనవరి 25(నినాదం న్యూస్):** నాలుగు నూతన పథకాల ప్రారంభోత్సవ కార్యక్రమానికి పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అన్నారు. శనివారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, నూతన పథకాల ప్రారంభ ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తో కలిసి ఖమ్మం కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నుంచి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ, గ్రామ, వార్డు సభలను సమర్థవంతంగా నిర్వహించినందుకు అధికారులకు ముందుగా అభినందనలు తెలిపారు. గణతంత్ర దినోత్సవం నుంచి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, నూతన రేషన్ కార్డుల జారీ పథకాలను లాంఛనంగా ప్రతి మండలంలో ఒక గ్రామంలో ప్రారంభించేందుకు ప్రభుత్వం నిర్ణయించిందని అన్నారు. జనవరి 26న ఎంపిక చేసిన గ్రామాలలో మధ్యాహ్నం ఒంటి గంటకు నాలుగు పథకాలను అధికారికంగా ప్రారంభించాలని అన్నారు. మండల ప్రత్యేక అధికారి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరగాలని, 4 పథకాలకు సంబంధించి సదరు గ్రామాల్లో అర్హులైన వారందరికీ లబ్ధి చేకూరేలా చూడాలని అన్నారు. నాలుగు నూతన పథకాల ప్రారంభోత్సవం లో అర్హులు మాత్రమే జాబితాలో ఉండేలా అప్రమత్తంగా ఉండాలని, గ్రామ సభలలో స్వీకరించిన నూతన దరఖాస్తులను సైతం పరిశీలించి అర్హులు ఉంటే రేపటి జాబితాలో చేర్చాలని అన్నారు. నూతన రేషన్ కార్డులజారీని తహసిల్దార్ బృందం, ఇందిరమ్మ ఇండ్ల జాబితాను ఎంపీడీవో బృందం, రైతు భరోసా జాబితా ను మండల వ్యవసాయ అధికారి బృందం, ఇందిరమ్మ రైతు భరోసా జాబితాను ఏపిఓ, నరేగా బృందం పరిశీలించి, ఆ జాబితాలో అర్హులు మాత్రమే ఉండేలా పటిష్ట చర్యలు తీసుకోవాలని అన్నారు.

నూతన పథకాల ప్రారంభోత్సవ కార్యక్రమం పండుగ వాతావరణంలో జరగాలని, నాలుగు పథకాలకు సంబంధించి లబ్దిదారులు ప్రారంభోత్సవ కార్యక్రమానికి వచ్చేలా చూడాలని, లబ్ధిదారుల వివరాలను గ్రామాలలో ప్రదర్శించాలని తెలిపారు. ప్రారంభోత్సవ కార్యక్రమానికి ప్రతి గ్రామంలో మంచి ఏర్పాట్లు చేయాలని, ముందస్తుగా ముఖ్యమంత్రి గారి సందేశాన్ని ప్రతి గ్రామంలో ప్రదర్శించాలని సీఎస్ అన్నారు. నాలుగు పథకాలకు సంబంధించిన మార్గదర్శకాలను ప్రజలకు మరోసారి వివరించాలని, ఎంపిక కాబడిన లబ్ధిదారులకు మంజూరు పత్రాలు జారీ చేయాలని, అనంతరం ప్రజా ప్రతినిధులు తమ సందేశాలు అందించాలని, ప్రారంభోత్సవ కార్యక్రమానికి స్థానిక ప్రజా ప్రతినిధులను, ప్రభుత్వ అడ్వైజర్లు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్ లను ఆహ్వానించాలని సీఎస్ పేర్కొన్నారు. నాలుగు పథకాల ప్రారంభోత్సవం కోసం ఎంపిక చేసిన గ్రామాలలో నిర్వహించిన గ్రామసభలో వచ్చిన దరఖాస్తులను సంబంధిత అధికారులకు పంపి, క్షేత్రస్థాయి విచారణ చేయాలని, ఆ దరఖాస్తులలో అర్హులు ఉంటే పేర్లు నమోదు చేసి ఆదివారం ప్రారంభోత్సవ కార్యక్రమంలో పథకాలను సంబంధిత లబ్ధిదారులకు వర్తింపజేయాలని అన్నారు. ప్రతి మండలంలో నాలుగు పథకాల ప్రారంభోత్సవం కోసం కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని, ఎక్కడ ఎటువంటి గందరగోళం జరిగేందుకు వీలు లేదని, ప్రభుత్వ పథకాలు అర్హులైన చివరి లబ్ధిదారుడు వరకు చేరతాయనే విశ్వాసాన్ని ప్రజలలో కల్పించాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సంబంధిత అధికారులతో మాట్లాడుతూ,లి ప్రతి మండలంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు పథకాలు అమలు తప్పనిసరిగా ప్రారంభం కావాలని అన్నారు. ఈ వీడియో సమావేశంలో డి.ఆర్.డి.ఓ. సన్యాసయ్య, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డి. పుల్లయ్య, జిల్లా పౌరసరఫరాల అధికారి చందన్ కుమార్, పౌర సరఫరాల జిల్లా మేనేజర్ జి. శ్రీలత, అధికారులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్యంలో ఓటు బలమైన ఆయుధం

- పాత కలెక్టరేట్ నుంచి పాత బస్టాండ్ వరకు ఓటర్ చైతన్య ర్యాలీ




**ఖమ్మం, జనవరి 25(నినాదం న్యూస్):** జిల్లాలో జాతీయ ఓటర్ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. శనివారం ఖమ్మం ప్రభుత్వ వైద్య కళాశాల (పాత కలెక్టరేట్) నుంచి పాత బస్టాండ్ వరకు ఓటు ప్రాముఖ్యత వివరిస్తూ ఓటర్ చైతన్య ర్యాలీ విజయవంతంగా జరిగింది. ర్యాలీ ముగింపు సందర్భంగా పాత బస్టాండ్ ఏరియాలో మానవ హారం నిర్వహించి ఓటు హక్కు గొప్పతనాన్ని అధికారులు వివరించారు. అనంతరం శ్రీ భక్త రామదాసు కళాక్షేత్రంలో జాతీయ ఓటర్ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలలో సీనియర్ సిటిజెన్ల కు సన్మానం చేశారు. ఓటుహక్కు ప్రాముఖ్యతపై పాఠశాలల్లో నిర్వహించిన వ్యాసరచన పోటీలలో విజేతలుగా నిలిచిన వారికి జిల్లా అధికారులు మెమెంటో, సర్టిఫికెట్లను అందచేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి సోమశేఖరశర్మ, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి రవిబాబు, జిల్లా క్రీడలు, యువజన సంక్షేమ అధికారి సునీల్ రెడ్డి, ఖమ్మం అర్బన్ తహసీల్దార్ రవికుమార్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించుకోవాలి

- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీజ




**ఖమ్మం, జనవరి 25(నినాదం న్యూస్):** ఎన్నికలలో ఓటు హక్కుని ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా వినియోగించుకోవాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ అన్నారు. శనివారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన జాతీయ ఓటర్ల దినోత్సవం కార్యక్రమంలో పాల్గొన్నారు. జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకొని భారత ఎన్నికల కమీషన్ సీఈఓ అందించిన సందేశాన్ని ప్రొజెక్టర్ ద్వారా ప్రదర్శించారు. ఈ సందర్భంగా అందరితో ఓటు హక్కు వినియోగం సంబంధించిన ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, మన దేశంలో కులం, మతం, ప్రాంతం, వర్గం, భాష, పేదరికం, ధనికులు అనే అంతరం లేకుండా అందరికీ సమానంగా ఓటు హక్కును కల్పించడం జరిగిందని అన్నారు. ఓటు ప్రాముఖ్యతను మరింత బలోపేతంగా ప్రజల్లోకి తీసుకెళ్లే దిశగా జాతీయ ఓటర్ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నామని, మనమంతా ప్రతిసారి ఎన్నికల్లో ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా ఓటు వేయాలని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారిణి ఎం. రాజేశ్వరి, జిల్లా అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఓటు హక్కు ప్రజాస్వామ్యానికి మెట్టు

- జాతీయ ఓటర్ల దినోత్సవం ర్యాలీలో డి.ఎస్.పి




**మణుగూరు, జనవరి 25( నినాదం న్యూస్) :** ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకుని ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్క పౌరుడుపై ఉందని మణుగూరు డిఎస్పి రవీంద్రారెడ్డి స్పష్టం చేశారు. శనివారం మణుగూరు పట్టణంలో జరిగిన జాతీయ ఓటర్ల దినోత్సవం ర్యాలీ పెద్ద ఎత్తున నిర్వహించారు. ఈ సందర్భంగా మణుగూరు సెంటర్లో ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద ర్యాలీలో పాల్గొన్న యువకులతో ప్రభుత్వ ఉద్యోగులతో ప్రతిజ్ఞ చేయించారు. యువకులతో ప్రతిజ్ఞ చేపిస్తూ భారతదేశ పౌరులమైన మేము ప్రజాస్వామ్యం పై విశ్వాసంతో, మన దేశ ప్రజాస్వామ్య సాంప్రదాయాలను నిలబెడతామని అన్నారు. అలాగే ఎన్నికల సమయంలో స్వేచ్ఛాయుత నిష్పక్షపాత ప్రశాంతి ఎన్నికల ప్రభావాన్ని నిలబెడతామని, మతం జాతి కులం వర్గం భాష లేదా ఎటువంటి ఒత్తిడి లకు ప్రభావితం కాకుండా ప్రతి ఎన్నికల్లో నిర్భయంగా ఓటు వేస్తామని ఇందుమూలంగా ప్రతిజ్ఞ చేస్తున్నామని వారు స్పష్టం చేశారు. ఓటు హక్కు అనేది ప్రతి పౌరుడికి రాజ్యాంగం కల్పించిన స్వేచ్ఛని దీనిని దుర్వినియోగం చేయకూడదని ఆయన స్పష్టం చేశారు. ఓటు హక్కుని భంగపరచడం అంటే ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమేనని ఆయన సందర్భంగా పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో ఓటర్లను ప్రభావితం చేసే విధంగా వచ్చే పరిస్థితులను యువత సమర్థవంతంగా ఎదుర్కోవాలని అని పిలుపునిచ్చారు. నిష్పక్షపాతంగా నిర్వహించే ఎన్నికల్లో వేసే ఓట్లే ప్రజాస్వామ్యాన్ని బ్రతికిస్తాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో యువత పౌరులు ఎటువంటి ప్రలోభాలకు లొంగకుండా నీతివంతంగా ఓట్లు నిర్భయంగా వేస్తే ప్రజాస్వామ్య యుతంగా దేశం ముందడుగు వేసే అవకాశం ఉన్నట్లు ఆయన పేర్కొన్నారు. భారత రాజ్యాంగంలో ఓటు హక్కు ఉన్న ప్రాధాన్యత ఏ ఇతర చట్టాలు పై కూడా లేదని ఆయన స్పష్టం చేశారు. భారత రాజ్యాంగం కల్పించిన స్వేచ్ఛను ప్రతి పౌరుడికి వినియోగించుకునే హక్కు ఉందని తద్వారా మంచి దేశాధినేతను ఎన్నుకునే హక్కు కూడా ఓటర్ల పైనే ఉందని ఆయన స్పష్టం చేశారు. సమావేశంలో మణుగూరు తాసిల్దార్ రాఘవరెడ్డి ఎంపీడీవో శ్రీనివాసరావు మరి ఇతర శాఖల అధికారులు ఉద్యోగస్తులు పెద్ద ఎత్తులో పాల్గొని ర్యాలీ నిర్వహించారు.

## వన్యప్రాణులను వేటాడితే కఠిన చర్యలు





- కలప స్మగ్లింగ్ చేస్తే చట్టరీత్య చర్యలు తీసుకోబడును
- డీఎఫ్ఓ కృష్ణ గౌడ్

**ఆళ్లపల్లి, జనవరి 25 నినాదం న్యూస్:** వన్యప్రాణులను సంరక్షించి వాటి సంఖ్య పెంచేందుకు చర్యలు తీసుకోవాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అటవీశాఖ అధికారి కృష్ణ గౌడ్ అటవీశాఖ అధికారులకు సూచించారు. శుక్రవారం ఆయన కిన్నెరసాని వైల్డ్ లైఫ్ డివిజన్ పరిధిలో నాలుగు రేంజ్ లు ఉన్నవి యానంబైలు, చాతకొండ అల్లపల్లి రేగళ్ల ఈ నాలుగు రేంజ్ పరిధిలో గల రేగళ్ల రేంజ్ పరిది నుండి డిఎఫ్ఓ క్రిష్టగౌడ్ రేంజర్ జశ్వంత్ ఆధ్వర్యంలోను చాతకోండ రేంజ్ పరిది నుండి ఎఫ్ డి ఓ బి.బాబు పరిధిలోని ఆళ్లపల్లి రేంజ్ పరిధిలో రేంజర్ కిరణ్ కుమార్ పరిధిలోను యానం బైల్ రేంజ్ కవిత, మాధురి ఆధ్వర్యంలో ఫారెస్ట్ సిబ్బంది వారి వారి రేంజ్ పరిధి నుండి అడవి బాటన కాలి నడకతో ఫారెస్ట్ సిబ్బందితో వైల్డ్ లైఫ్ అడివిలో జంతువుల వేటాడటం కొత్తగా పోడు భూములు నరికిన కలప స్మగ్లింగ్ చేసిన అడవిలో ఉన్న వణ్య ప్రాణుల నీటి కుంటలు, తొట్లను, వివిధ రకాల వృక్షజాతి మొక్కలను పరిశీలించుకుంటూ రంగాపురం బేస్ క్యాంప్ కు చేరుకొని డిఎఫ్ ఓ కృష్ణ గౌడ్ ఎఫ్ డి ఓ బాబు ఆధ్వర్యంలో ఫారెస్ట్ సిబ్బందికి వైల్డ్ లైఫ్ అడవిలో ఉన్న స్థితి గతులపై ముఖ్యంగా ఎండాకాలం వస్తున్న సమయంలో అడివిలో నిప్పంటించడం వీటి అన్నిటిపై నాలుగు రేంజ్ పరిధిలో ఉన్న ఫారెస్ట్ సిబ్బందికి అవగాహన కల్పించి వీటితో పాటుగా ఫారెస్ట్ సిబ్బంది ఎప్పుడు కూడా ప్రజలతో ఈ అడవిలో జంతువులను వేటాడటం కొత్త పోడు భూములు నరకటం అడవిని నాశనం, స్మగ్లింగ్ చేయడం వీటన్నిటి మీద ప్రజలకు అవగాహన కల్పించాలని, ఎవరు వైల్డ్ లైఫ్ అడవిలో ఏ విధంగా ఇబ్బందులు చేసిన చట్టరీత్య చర్యలు తీసుకోబడతాయని, మర్కోడు బీట్ పరిధిలోని నర్సరీని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అడవుల్లో వన్యప్రాణుల కోసం ఉచ్చులు ఏర్పాటు చేసిన, వేటాడిన కలప స్మగ్లింగ్ చేసిన, పోడు భూముల కోసం అడవులను నరికిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని రేంజర్లకు, కింది స్థాయి అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ డి ఓ బాబు, రేగళ్ల రేంజర్ జశ్వంత్ ప్రసాద్, ఆళ్లపల్లి రేంజర్ కిరణ్, ఫారెస్ట్ సిబ్బంది భాస్కర్, నారాయణ సింగ్, సెక్షన్ ఆఫీసర్ సురేష్, తదితర అటవిశాఖ అధికారులు పాల్గొన్నారు.

## వికలాంగుల చేయూత పథకం అందజేత



**ఆళ్లపల్లి, జనవరి 25 నినాదం న్యూస్ :** మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం ఆళ్లపల్లి మండల పరిధిలోని రాయపాడు గ్రామానికి చెందిన తుమ్మ లక్ష్మి కి వికలాంగుల చేయూత పథకం 50వేల రూపాయల చెక్కు పినపాక శాసనసభ్యులు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అందజేశారు. ఈ సందర్భంగా తదనంతరం వారు మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలు అందుతాయని, ప్రతి నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లులు విడతలవారీగా అందజేస్తామని ఎవరు అధైర్య పడకూడదని ఇది నిరంతర ప్రక్రియ అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కో ప్రచార కమిటీ అధ్యక్షులు వాసం శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు బహుమతుల ప్రధానం



**నిజామాబాద్ ప్రతినిధి, జనవరి 25 (నినాదం న్యూస్) :** ఆర్మూర్ పట్టణంలోని నారాయణ పాఠశాలలో మాస్టర్ ఓరాటర్ కాన్సెప్ట్ ప్రోగ్రాంను ఎం.ఆర్.గార్డెన్ లో ఘనంగా నిర్వహించారు. ఈ ప్రోగ్రామ్ లో ఆర్మూర్, నిజామాబాద్, నిర్మల్, భైంసా, ఆదిలాబాద్ కు చెందిన నారాయణ పాఠశాలలోని విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులందరూ చక్కని నృత్య ప్రదర్శనలు, నాటికలు ప్రదర్శించారు. ఇందులో గెలుపొందిన విద్యార్థులు చైత్రిక (1వ తరగతి), కె.శ్రేష్ట (ఒలింపియాడ్, 8వ తరగతి) మొదటి బహుమతి అందుకున్నారు. సి.హెచ్.నిత్య (రెండవ తరగతి), జె.నమన్(6వ తరగతి) రెండవ బహుమతిని అందుకోగా, పి.తన్వి(3వ తరగతి), జె.అపేక్ష (7వ తరగతి) మూడవ బహమతులను అందుకున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నారాయణ పాఠశాలల జీ.ఎం. గోపాల్ రెడ్డి , డీజీఎం రమణారెడ్డి, ఏజీఎం శివాజి, ప్రిన్సిపాల్ రజనీ,జ్యోత్స్న, సుమలత, హర్షవర్ధిని, ప్రభుసార్, కోఆర్డినేటర్స్ నరేష్, అజీమ, కల్పన, హెచ్.ఆర్. దుర్గా ప్రసాద్, సాఫ్ట్ స్కిల్స్ కు చెందిన రవితేజ, లక్ పతిలు పాల్గొన్నారు.

## మానసిక వికలాంగుల మధ్య జన్మదిన వేడుకలు జరుపుకోవడం సంతోషకరం



**నిజామాబాద్ ప్రతినిధి, జనవరి 25 (నినాదం న్యూస్) :** నగరంలోని స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రీకన్ స్ట్రక్షన్ లోని మానసిక వికలాంగుల మధ్య లక్ష్మీ కళ్యాణ్ కిష్టపురం, స్నేహలత కిష్టపురంల కుమారుడు కార్తికేయ మొదటి సంవత్సర జన్మదిన వేడుకలను నిర్వహించారు. నవీపేట్ కు చెందిన కళ్యాణ్ కిష్టపురం అమెరికా లో స్థిర పడ్డారు. తమ కుమారుడి మొదటి జన్మదిన వేడుకదు శనివారం స్నేహసొసైటీలో మానసిక, వికలాంగుల మధ్య కార్తికేయ కేక్ కట్ చేసి విద్యార్థులకు చాక్లెట్లు, బిస్కెట్లు అందజేశారు. అనంతరం విద్యార్థులకు అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్తికేయ తండ్రి కళ్యాణ్ మాట్లాడుతూ తమ కుమారుడి మొదటి జన్మదినం స్నేహ సొసైటీలో నిర్వహించుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. తమ కుమారుడి మొదటి జన్మదిన వేడుకలు స్నేహ సొసైటీలో జరుపుకోవడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. భవిష్యత్తు లో స్నేహ సొసైటీకి తన వంతు సహాయ సహకారాలు అందిస్తా నన్నారు. ఈ కార్యక్రమంలో స్నేహ సొసైటీ కార్యదర్శి ఎస్. సిద్ధయ్య, స్నేహ సొసైటీ సిబ్బంది పాల్గొన్నారు.

## సిఎస్‌సి సెంటర్ నిర్వహించే సేవలపై ప్రచారం



**ఖమ్మం, జనవరి25( నినాదం న్యూస్):** సిఎస్ సి సెంటర్ నిర్వహించే సేవలు గురించి పర్మిశెట్టి మంగయ్య వివరించారు. శనివారం రఘునాథపాలెం మండలం చిమ్మపూడి గ్రామంలో ప్రచార వారాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రచార వాహనం వచ్చి సిఎస్సి సెంటర్ నుండి పొందే సేవల గురించి క్లుప్తంగా వివరించారు ఇట్టి సేవలను ఎల్ఈడి స్క్రీన్ మీద చూపిస్తూ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## ప్రభుత్వం ఏర్పడి ఏడాదిలోపే సంక్షేమ పథకాలకు పెద్దపీట

- విలేకరుల సమావేశంలో పువ్వాళా, రాయల, పొట్ల



**ఖమ్మం, జనవరి25(నినాదం న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఏడాది కాలంలోనే అనేక సంక్షేమ పథకాలను ప్రజా రంజక పాలన అందిస్తున్న ప్రభుత్వంపై కొంతమంది బురదజల్లే కార్యక్రమాలు చేస్తున్నారుని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దుర్గాప్రసాద్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరావు అన్నారు. శనివారం స్థానిక సంజీవరెడ్డి భవన్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈరోజు వారందరికీ జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యాలయం నుంచి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్‌గా చెపుతున్న కాంగ్రెస్ పార్టీ ఏడాది కాలం లోనే అనేక సంక్షేమ పథకాలను అమలుపరిచిన ఘనత కాంగ్రెస్ పార్టీ దేనని గత బిఆర్ఎస్ ప్రభుత్వం లక్షల కోట్లు అప్పులు చేసి కష్టాన్ని దివాలా పరిస్థితి తీసుకెళ్లి ఈరోజు రాష్ట్రాన్ని పదేళ్ల పరిపాలనలో పూర్తిగా ధ్వంసం చేశారన్నారు. అనంతరం మాజీ ఎమ్మెల్సీ పొట్ల నాగేశ్వరరావు మాట్లాడుతూ.. ఈ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సంక్షేమ పథకాలు ప్రజలకు అందిస్తూ రాష్ట్ర్యాన్ని అభివృద్ధి పథంలో నిలుపుతున్నారన్నారు. రాష్ట్ర గిడ్డంగుల సంస్థ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ రాయల నాగేశ్వరరావు మాట్లాడుతూ... రాష్ట్ర పరిస్థితిని పదేళ్ల పరిపాలనలో అతలాకుతలం చేసే ఆర్థికంగా దెబ్బతీసే రాష్ట్రాన్ని దోచుకు తిన్న టిఆర్ఎస్ నాయకులు ఈరోజు కాంగ్రెస్ పార్టీ అందిస్తున్న సంక్షేమ పథకాలను రాష్ట్ర అభివృద్ధిని చూసి మింగుడు పడక కారు కూతలు కూస్తున్నారు తస్మాత్ జాగ్రత్త అని హెచ్చరించినారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు టీపీసీసీ సభ్యులు,ఓబీసీ సెల్ జిల్లా అద్యక్షులు,కామేపల్లి చైర్మన్ పుచ్చకాయల వీరభద్రం, ఐఎన్టియుసి, జిల్లా అధ్యక్షులు కొత్తా సీతారాములు, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, కాంగ్రెస్ నాయకులు సయ్యద్ గౌస్,సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, పాలకుర్తి నాగేశ్వరరావు, పాషా, జ ఉపాధ్యక్షులు గజ్జి సూర్యనారాయణ, నగర నరాల నరేష్,బాణాల లక్ష్మణ్,పర్వత శ్రీనివాస్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## జక్కంపూడి కుటుంబానికి పరామర్శ



**ఖమ్మం, జనవరి25 (నినాదం న్యూస్):** కామేపల్లి మండలం పండితాపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు జక్కంపూడి వెంకటేశ్వర్లు, జక్కంపూడి కోటయ్య మాతృమూర్తి జక్కంపూడి శ్యామలమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించారు. అంతేకాకుండా గత నెలలో భార్య చంద్రమ్మ అనారోగ్యంతో మరణించారు. ఈరోజు జరిగిన శ్యామలమ్మ దశదినకర్మ కార్యక్రమాలలో డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ పాల్గొని వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసి వారికి మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో బానోతు నరసింహ నాయక్, భూక్య నాగేంద్రబాబు, ఎస్.కె రబ్బానీ పాషా శీలం పుల్లయ్య పాటిబండ్ల ప్రసాదు, అంబడిపూడి భద్రయ్య, అంబడిపూడి మల్లికార్జున్ , చల్ల మల్లయ్య అంబటిపూడి వెంకటేశ్వర్లు అంబడిపూడి వెంకటయ్య, జక్కంపూడి నగేష్ జక్కంపూడి ఉపేందర్, పల్లె వెంకట రాములు బాదావత్ నాగరాజు మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఓటు హక్కు- మన హక్కు

- స్థానిక వైరా ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థుల ప్రతిజ్ఞ




**వైరా, జనవరి 25 (నినాదం న్యూస్):** ఓటు హక్కు ప్రజాస్వామ్యానికి జీవం అని స్థానిక వైరా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరిగిన జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు తెలియజేయడం జరిగింది. ఈరోజు దేశవ్యాప్తంగా నిర్వహించిన జాతీయ ఓటర్ల దినోత్సవ సందర్భంగా కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ శంకర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో విద్యార్థులకు జాతీయ ఓటర్ల దినోత్సవ ప్రాముఖ్యత వివరించడం జరిగింది. భారతదేశ పరోక్ష ప్రజాస్వామ్యంలో ఎన్నికల చాలా కీలకమని ఈ ఎన్నికల నిష్పక్షపాతంగా నిజాయితీగా జరపటానికి జనవరి 25, 1950న రాజ్యాంగం ప్రకారం భారతదేశంలో ఎన్నికల కమిషన్ను నియమించడం జరిగిందని ఎన్నికల కమిషన్ ఆధ్వర్యంలో నిజాయితీగా నిష్పక్షపాతంగా ఎన్నికల నిర్వహించడానికి ఏర్పాట్లు చేయడం జరుగుతుంది. 2011 సంవత్సరము నుంచి భారతదేశంలో దేశవ్యాప్తంగా ఎన్నికల కమిషన్ ఏర్పడిన జనవరి 25న తలుచుకుని జాతీయ ఓటర్ల దినోత్సవం నిర్వహిస్తున్నారని తెలిపారు. 18 సంవత్సరాల వయసు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకుని నిష్పక్షపాతంగా నిజాయితీగా ఓటు వేయాలని కోరారు. ఈ సందర్భంగా ఓటర్ల చేత ఓటు ప్రతిజ్ఞ చేపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు టీచింగ్ నాన్ టీచింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

## బీజేపీ ఆధ్వర్యంలో సంవిధాన్ గౌరవ అభియాన్



**నర్సంపేట, జనవరి25(నినాదం న్యూస్):** భారతీయ జనతా పార్టీ రూరల్ కమిటీ మండలం లోని నాగుర్లపల్లి గ్రామంలో "సంవిధాన్ గౌరవ అభియాన్"కార్యక్రమం శనివారం జరిగింది. మొదట గ్రామం లోని ఎస్సీ కాలనీలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి మండల అధ్యక్షులు తనుగుల అంబేద్కర్ పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా అంబేద్కర్ మాట్లాడుతూ భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలో కేంద్ర ప్రభుత్వం 26 నవంబర్ 2015 న తొలిసారి రాజ్యాంగ దినోత్సవాన్ని దేశవ్యాప్తంగా నిర్వహించిందన్నారు. ప్రతి సంవత్సరం రాజ్యాంగ దినోత్సవాన్ని జరుపుకుంటూ మనం రాజ్యాంగాన్ని గౌరవించుకుంటున్నామన్నారు. దేశంలోని ప్రతి పౌరుడికి రాజ్యాంగం అత్యంత పవిత్రమైనదని,సర్వోన్నతమైనదని పేర్కొన్నారు. గతంలో భారత రాజ్యాంగం 75 వ వార్షికోత్సవం పై పార్లమెంట్ ఉభయ సభలో సమగ్ర చర్చ జరిగింది ప్రధాని మోడీ నాయకత్వంలో రాజ్యాంగ నిర్మాత,భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గౌరవార్థం అభివృద్ధితో పాటు పేదలు అణగారిన వర్గాల సంక్షేమం కోసం అనేక పథకాల ద్వారా అనేక కార్యక్రమాలు నిరంతరం జరుగుతూన్నాయన్నారు. రాజ్యాంగ 75 వ వార్షికోత్సవ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పార్లమెంట్ లో చేసిన ప్రసంగం మనందరికీ స్ఫూర్తిదాయకమన్నారు.ప్రతి కార్యకర్త ఈ విషయాన్ని సామాన్య ప్రజలకు చేరువేయాలి అనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ యువమోర్చ కన్వీనర్ జూలూరి మనీష్ గౌడ్,బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి గంధం రాజు గౌడ్, నాగులపల్లి ఎస్సీ కుల పెద్దమనిషి అయితా కరుణాకర్ గారు,బూత్ అధ్యక్షులు రమేష్, రమేష్,కలవచర్ల విద్యాసాగర్, మిర్యాల హిట్లర్ గారు, తనుగుల రాజు, మామిళ్ల నరేష్, ఏదూల్ సుమన్, హనుమయ్య,దిలీప్, తదితరులు పాల్గొన్నారు.

## ఔషధ మొక్కల పెంపకం అభినందనీయం

**- తహసీల్దార్ శ్రీనివాస్**



**మహాముత్తారం, జనవరి 25(నినాదంన్యూస్):** పచ్చని మొక్కలతో ఆహ్లాదం పంచే ప్రకృతి వనంలో ఆరోగ్యానికి ఉపయోగపడే ఔషద మొక్కలను పెంచడం అభినందనీయమని తహశీల్దార్ దండు శ్రీనివాస్ అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండల కేంద్రంలో ఔషధ మొక్కల పల్లె ప్రకృతి వనంను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఔషద మొక్కల పెంపకం చేపట్టడం చాలా సంతోషకరమని అన్నారు. ఔషధ మొక్కల పెంపకం చేపట్టాలనే ఆలోచన రావడం గొప్ప విషయమని, భావితరాలకు ఉపయోగపడే ఇలాంటి కార్యక్రమాలు చేపట్టి అందరికీ ఆదర్శంగా నిలబడాలన్నారు. ప్రకృతి వనంలో ఔషధ మొక్కలు పెంచడం వల్ల అనేక ఉపయోగాలు ఉన్నాయన్నారు. రాబోయే కాలంలో ఔషధ చెట్లు మానవుడికి ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. మొక్కలు నాటి ప్రతిరోజు ఆ మొక్కలకు నీరు పోసి పెంచడం ఆషామాసి కాదని, మొక్కలను కాపాడుతున్న నిర్వహణ కమిటీకి ఆయన అభినందనలు తెలిపారు. ఆయన వెంట ఆర్ఐ బానోత్ భాస్కర్ నాయక్, జూనియర్ అసిస్టెంట్లు మధు, సాగర్, నరేష్ నిర్వహణ కమిటీ సభ్యులు ఉన్నారు.

## విద్యార్థులే దేశభవిష్యత్‌కు నిజమైన వాస్తుశిల్పులు

- ప్రతి విద్యార్థి దేశ ప్రగతి పోరాటంలో సైనికుడే
- ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్‌రెడ్డి, కేఆర్ నాగరాజు



**వరంగల్ బ్యూరో, (నినాదం న్యూస్):** నేటి విద్యార్థులే రేపటి దేశ భవిష్యత్‌కు నిజమైన వాస్తు శిల్పులని వర్ధన్నపేట ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు, వరంగల్ వెస్ట్ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డిలు అన్నారు. వరంగల్ జిల్లా ఐనవోలులోని ఏకశిల ఈ -టెక్నో విద్యా సంస్థల వార్షికోత్సవ వేడుకలకు వారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి విద్యార్థులే రేపటి నాయకులు, విద్యావేత్తలు, శాస్త్రవేత్తలు, ఆవిష్కర్తలని అన్నారు. మన దేశ భవిష్యత్తుకు రూపశిల్పులుగా విద్యార్థుల పాత్ర బలమైందని, క్రమశిక్షయుత జీవితమే ఉజ్వల భవిష్యత్తుకు నాంది అని అన్నారు. సాంకేతికత, సైన్స్‌లో ఆవిష్కరణల నుండి సామాజిక పురోగతి వరకు, విద్యార్థులదే ఘనమైన పాత్ర అన్నారు. కష్టపడి అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవడమే గెలుపు కాదని, ఆ గెలుపు ఓ నలుగురికి ఉపయోగపడినప్పుడు అదే అసలైన విజయం అని తెలిపారు. ఎంత ఎత్తుకు ఎదిగిన ఒదిగి ఉండాలనే లక్షణం ప్రతి ఒక్క విద్యార్థి అలవర్చుకోవాలన్నారు. విద్యార్థి జ్ఞానం పట్ల ఎంతైతే నిబద్ధతతో ఉంటారో దేశ భవిష్యత్తు పట్ల అంతే నిబద్ధతతో ఉండాలని హితవు పలికారు. బాల్యం చాలా అమూల్యమైనదని, మంచి అలవాట్లు, సత్ప్రవర్తన కలిగి భారత పౌరుడిగా దేశానికి సేవ చేసే దిశగా అడుగులు వేయాలని పిలుపునిచ్చారు. సభాధ్యక్షత వహించిన ఏకశిల విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ గౌరు తిరుపతి రెడ్డి మాట్లాడుతూ ఏకశిల విద్యాసంస్థలు విద్యార్థులు, తల్లిదండ్రుల కలలకు, అవకాశాలకు, ఆశలకు, ఆశయాలకు నిలయాలని అన్నారు. నిత్య నూతన ఒరవడితో, మంచి ఫలితాలతో,ఒక ప్రత్యేక శైలితో ముందుకు వెళ్తున్నాయని తెలిపారు. ప్రతి విద్యార్థి తాను జీవితంలో స్థిరపడడానికి కావలసిన వనరులు తమ ముందు ఎన్నో రకాలుగా ఉంటాయని కానీ వాటిని గుర్తించి, సద్వినియోగం చేసుకొని ఆ దిశగా పయనించినప్పుడే గెలుపు బావుట ఎగరేస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏకశిల విద్యాసంస్థల డైరెక్టర్ బేతి కొండల్ రెడ్డి, ఎథికల్ కెరియర్ గైడెన్స్ చైర్మన్ జి శివప్రసాద్ , తేజ ఇంటర్నేషనల్ స్కూల్ డైరెక్టర్ వివీ రమణ రెడ్డి, ప్రిన్సిపాల్ ఎండీ బాబా, వైస్ ప్రిన్సిపాల్ రవికిరణ్, బిక్షపతి, దీపక్, లవకుమార్, మణి కుమార్, అకాడమిక్ ఇంచార్జ్ కే శ్రీనివాస్, ఉపాధ్యాయులు, విధ్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## నిష్పక్షపాతంగా ఓటు హక్కును వినియోగించుకోవాలి

- జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్



**ములుగు ప్రతినిధి, (నినాదం న్యూస్):** నిష్పక్షపాతంగా ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలని 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఓటును మించి ఏమీ లేదు-నేను కచ్చితంగా ఓటు వేస్తాను అనే థీమ్ తో జరిగిన15వ జాతీయ ఓటర్ల దినోత్సవం కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ సిహెచ్ మహేందర్ జి, స్థానిక సంస్థలు అదరపు కలెక్టర్ సంపత్ రావులతో కలిసి ఆయన పాల్గొని ఓటర్ ప్రతిజ్ఞ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్య ఎన్నికల్లో ఓటర్లను భాగస్వామ్యం చేసేందుకు ఓటింగ్ ప్రాముఖ్యత ప్రతి ఒక్కరికి తెలియజేయడం కోసం జనవరి 25న జాతీయ ఓటర్ల దినోత్సవం జరుపుకుంటున్నామన్నారు. ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరు కుల మతాలకు రాగద్వేషాలకు అతీతంగా నిష్పక్షపాతంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్క ఓటరు బాధ్యతగా ఓటు హక్కును వినియోగించుకోవడం జాతీయ ఓటర్ల దినోత్సవ ప్రధాన ఉద్దేశం అని ఓటు హక్కు ప్రాముఖ్యతపై అందరికీ అవగాహన కల్పించి 18 సంవత్సరాలు నిండిన యువతకు ఓటు హక్కు కల్పించాలని పేర్కొన్నారు. జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా కలెక్టరేట్ ఆవరణలో రెవెన్యూ ఉద్యోగుల ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించగా పోటీలో గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై అధికారి రంపతి, డిసిఓ సర్దార్ సింగ్, ఎస్సీ కార్పొరేషన్ అధికారి తులా రవి,జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఏప్రిల్‌లోగా సరస్వతి పుష్కరాల పనులన్నీ పూర్తి చేయాలి

- కలెక్టర్ రాహుల్ శర్మ



**భూపాలపల్లి, జనవరి 25 (నినాదం న్యూస్):** ఏప్రిల్ 30వ తేదీ వరకు సరస్వతి పుష్కారాల పనులన్నీ పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు.శనివారం ఐడిఓసి కార్యాలయంలో సరస్వతి పుష్కారాలు, ఫిబ్రవరిలో నిర్వహించనున్న కుంభాభిషేకం కార్యక్రమాల నిర్వహణపై దేవాదాయ, రెవెన్యూ, పంచాయతి రాజ్, వైద్య, ఆర్ డబ్ల్యూఎస్ ఇంజినీరింగ్ విభాగాల అధికారులతో రివ్యూ మీటింగ్ నిర్వహించారు. ఈ మీటింగులో కలెక్టర్ మాట్లాడుతూ అన్ని పనులను సమర్థవంతంగా పూర్తి చేయడం ద్వారా పుష్కారాలకు విచ్చేయు భక్తులకు ఏ విధమైన ఇబ్బందులు లేకుండా చూడాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రతిభాగం సమన్వయంతో పని చేయాలని, ప్రణాళిక ప్రకారం అన్ని ఏర్పాట్లు ముందస్తుగా పూర్తి చేయాలని సూచించారు. కేటాయించిన పనులకు సోమవారం టెండర్ ప్రక్రియ చేయాలని ఆదేశించారు. ఇరిగేషన్ 4, మిషన్ భగీరథ 15, దేవాదాయ 28, విద్యుత్ 11, పంచాయతి రాజ్ ఇంజినీరింగ్ 7 మొత్తం 65 పనులకు పరిపాలన పరమైన అనుమతులు జారీ చేసినట్లు ఆయన తెలిపారు. ఫిబ్రవరి 7 నుండి 9వ తేదీల వరకు జరుగనున్న కుంభాభిషేకం మహోత్సవాలు నిర్వహణకు ఫిబ్రవరి 2వ తేదీ వరకు అన్ని పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, డిపిఓ నారాయణరావు, ఆర్ డబ్ల్యూ ఎస్ ఈ ఈ నిర్మల, జిల్లా వైద్యాధికారి డా మధుసూదన్, పీఆర్ ఈ ఈ వెంకటేశ్వర్లు, దేవస్థానం ఈఓ మారుతి తదితరులు పాల్గొన్నారు.

**ఓటు హక్కు ప్రజల చేతిలో వజ్రాయుధం**

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ...**

ఓటు హక్కు ప్రజల చేతిలో వజ్రాయుధం లాంటిదని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. శనివారం ఐడిఓసి కార్యాలయపు సమావేశపు హాలులో జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా నిర్వహించిన ఓటరు అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పాల్గొని నూతనంగా ఓటు హక్కు పొందిన యువ ఓటర్లకు గుర్తింపు కార్డులు, వయోవృద్ధులైన ఓటర్లుకు సన్మానం, ఓటుహక్కు వినియోగంపై విద్యార్థులకు నిర్వహించిన వ్యాస రచన, డ్రాయింగ్, వకృత్వ పోటీల్లో విజేతలకు, అలాగే ఎన్నికల విధుల్లో ప్రతిభ కనబరిచిన అధికారులకు బి.ఎల్.ఓ లకు ప్రశంషా పత్రాలు, మెమెంటోలు అందచేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు వజ్రాయుధం లాంటిదని ప్రజా స్వామ్య వ్యవస్థ పదిలంగా ఉండాలన్నా, ప్రజల గొంతుకలు వినపడాలన్న ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కు వినియోగించుకోవడం తప్పని సరి అని తెలిపారు. ప్రజాస్వామ్య భవిష్యత్తును నిర్ణయించే ఓటు హక్కును ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా నిష్పక్షపాతంగా ఓటు హక్కు వినియోగించుకోవాలని సూచించారు.ప్రజలకు ఓటు హక్కు ప్రాధాన్యత ను తెలిపేందుకు జిల్లాలో అనేక ఓటరు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు.

**జిల్లా కేంద్రంలో ఓటర్ అవగాహన ర్యాలీ...**

అంతకు ముందు జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ స్టేడియం నుండి జయ శంకర్ విగ్రహం వరకు నిర్వహించిన ఓటరు అవగాహన ర్యాలీని అధికారులతో కలిసి అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ జెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమంలో టీఎస్సెస్ కళాకారులు ఓటు హక్కు వినియోగంపై ఆట పాటలు ఆకర్షించాయి.ఈ కార్యక్రమంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, ఆర్డిఓ రవి, తహశీల్దార్ శ్రీనివాసరావు, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు అబ్బాస్, ఇమామ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవం



**మంగపేట, జనవరి 25 ( నినాదం న్యూస్ ) :** జాతీయ ఓటర్ల దినోత్సవ స్ఫూర్తిని చాటి చెప్పేలా, ఓటుహక్కు ప్రాముఖ్యతను వివరిస్తూ 15వ జాతీయ ఓటర్ల దినోత్సవ వేడుకలు మండల కేంద్రమైన మంగపేటలో శనివారం ఘనంగా జరిగాయి. ఓటుహక్కు ప్రాధాన్యతను నినాదాల ద్వారా వివరిస్తూ మంగపేట జడ్పీహెచ్ఎస్ పాఠశాల నుండి తెలంగాణ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించి మానవహారం ఏర్పాటు చేశారు. సీనియర్ సిటిజన్ ఓటర్లను శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. వ్యాస రచన పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు సర్టిఫికెట్లు అందించారు. ఉత్తమ బూత్ లెవెల్ ఆఫీసర్లకు ( బిఎల్ఓ ) ప్రశంస పత్రాలు అందించారు. ఓటరు ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా మంగపేట తహసీల్దార్ తోట రవీందర్ మాట్లాడుతూ ప్రజాస్వామ్య మనుగడకు, దేశాభివద్ధికి ఓటు మూల స్థంభం లాంటిదని అన్నారు. ఓటుహక్కు ప్రాధాన్యతను వివరించేందుకు, దేశంలోని ఓటర్లను ఎన్నికల ప్రక్రియలో పాల్గొనేలా ప్రోత్సహించేందుకు 2011 నుంచి ప్రతీ ఏటా జనవరి 25ను జాతీయ ఓటర్ల దినోత్సవంగా ప్రభుత్వం నిర్వహిస్తుందని అన్నారు. ప్రతీఒక్కరికీ ఓటు హక్కు కల్పించడమే కాకుండా, దానిని శత శాతం వినియోగించుకునే విధంగా ప్రతీ ఒక్కరికీ అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమం లక్ష్యమని అన్నారు. 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులు ప్రతీ ఒక్కరు ఓటు నమోదు చేసుకోవాలని, ఓటు హక్కు కలిగి ఉన్న ప్రతీ ఒక్కరు తమ ఓటు హక్కును సక్రమంగా వినియోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ తోట రవీందర్ , మండల విద్యా శాఖ అధికారిణి పొదెం మేనక, డిప్యూటీ తహసీల్దార్ మల్లేశ్వర రావు, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు ఏసుపాదం, శ్రీనివాస్, రెవెన్యూ కార్యాలయ సిబ్బంది కర్రి నర్సింహ మూర్తి , కర్రి నాగార్జున, రాము, పాగ బాబు, పాషా, గౌసియా, కంప్యూటర్ ఆపరేటర్ విష్ణు, ధరణి ఆపరేటర్ ఈశ్వర్, బూత్ లెవెల్ అధికారులు, టీచర్లు, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మాదిగల మహా ప్రదర్శనను విజయవంతం చేద్దాం



**మంగపేట, జనవరి 25 ( నినాదం న్యూస్ ) :** ఫిబ్రవరి 7న హైదరాబాద్ లో జరిగే వేయి గొంతులు, లక్ష డప్పుల మాదిగల మహా ప్రదర్శనను విజయవంతం చేయాలని ఎంఆర్పీఎస్ జిల్లా నాయకులు గుగ్గిళ్ల సురేష్ మాదిగ పిలుపునిచ్చారు. మండల కేంద్రమైన మంగపేటలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గుగ్గిళ్ల సురేష్ మాదిగ మాట్లాడుతూ లక్ష డప్పుల లాంగ్ మార్చ్ ప్రపంచ చరిత్రలో మునుపెన్నాడు జరగని అతిపెద్ద సాంస్కృతిక ఉద్యమాన్ని నిర్మించబోతున్న మాదిగల మహా నాయకుడు మంద కృష్ణ మాదిగ పిలుపుకు మంగపేట మండలంలో ప్రతి ఒక్క మాదిగ పారశుధ్య కార్మికులు, యువకులు డప్పు చంకన వేసుకొని వచ్చి విజయవంతం చేయాలన్నారు. 30 సంవత్సరాల నుండి జాతిని కాపాడుకుంటూ ఏబీసీడీ వర్గీకరణ పోరాటం చేసిన యోధుడు, ఆరోగ్య శ్రీ సృష్టికర్త, ఎస్సి వర్గీకరణ సారధి మంద కృష్ణ మాదిగ పిలుపు చిన్న పెద్ద తేడా లేకుండా డప్పు కొట్టాలని, ప్రతి మాదిగ అన్నలు యుద్దానికి డప్పులు సిద్ధం చేసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో లంజపెల్లి రవి మాదిగ, ఎంఈఎఫ్ మండల నాయకులు సత్తనపెల్లి అలివేలు మాదిగ, లంజపెల్లి పుల్లయ్య మాదిగ, లంజపెల్లి వెంకటేశ్వర్లు మాదిగ, లంజపెల్లి లక్ష్మి మాదిగ, లంజపెల్లి రాజు మాదిగ, లంజపెల్లి తరుణ్ మాదిగ, గుండెటి సత్యం మాదిగ, లంజపెల్లి సమ్మయ్య మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్య వ్యవస్థలో పాలకులను నిర్దేశించేది ఓటరే

- ఘనంగా జాతీయ ఓటరు దినోత్సవం
- పౌరులకు రాజ్యాంగం కల్పించిన హక్కు
- భవిత మార్చే ఓటరు
- ఆర్డిఓ గణేష్ బాబు,ఎమ్మార్వో సైదులు



**డోర్నకల్ /మరిపెడ జనవరి 25(నినాదం న్యూస్ ):** ప్రజాస్వామ్య వ్యవస్థలో పాలకులను నిర్దేశించేది ఓటరే..అభివృద్ధి వైపు ప్రయాణించాలన్న సరైన పాలకులను ఎన్నుకోవాలని ఓటరు చేతులనే ఉందనే మరిపెడ ఎమ్మార్వో సైదులు అన్నారు.15వ జాతీయ ఓటర్ దినోత్సవం పురస్కరించుకొని మహబూబాద్ జిల్లా మరిపెడ మండలంలో విద్యార్థులచే ఓటు పై అవగాహన ర్యాలీ నిర్వహించి ఎమ్మార్వో కార్యాలయం ఆవరణంలో విద్యార్థినిలచే ముగ్గుల పోటీ, వ్యాసరచన,ఉపన్యాస పోటీలను నిర్వహించి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు...అనంతరం వారు మాట్లాడుతూ ప్రజాస్వామ్యం విజయవంతం కావాలంటే ప్రతి ఒక్కరూ ఓటు వేయాలని,18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఫామ్ -6 ద్వారా ఓటు హక్కును నమోదు చేసుకోవాలని.. చదువుకున్న విద్యార్థులు ఓటు విలువను తల్లిదండ్రులకు వివరించాలన్నారు..కొత్తగా ఓటు హక్కు నమోదు చేసుకున్న వారు రాబోయే ఎన్నికల్లో ఎలాంటి ప్రలోభాలకు లోను కాకుండా ఓటు హక్కును వినియోగించుకోవడం ద్వారా మంచి నాయకుని ఎన్నుకోవడం జరుగుతుంది.తద్వారా అభివృద్ధి కూడా సాధ్యమవుతుందన్నారు.ఓటు హక్కు అనేది కీలకమైన ఆయుధం కావున ప్రతి సంవత్సరం ప్రభుత్వం,ఎన్నికల సంఘం ఓటు పై అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. అత్యధిక సార్లు ఓటు వేసిన సీనియర్ సిటిజన్ కు శాలువాతో సన్మానించారు.అలాగే 18 సంవత్సరాలు నిండి ఓటు హక్కు నమోదు చేసుకున్న కొత్త ఓటర్లకు ఓటర్ కార్డును అందజేసి ఓటు పై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో తొర్రూరు ఆర్డీవో గణేష్ బాబు,మరిపెడ మండల ఎంఈఓ అనిత,ఎంపీడీఓ,అర్ ఐ శరత్ చంద్ర ఉపాధ్యాయులు,బి ఎల్ ఓ లు, విద్యార్థులు,విద్యార్థినిలు ఇంకా తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులకి మొదటి విడతలో ప్రభుత్వ పథకాలు అందేలా చూడాలి

- టీయూడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా అధ్యక్షుడు క్యాతం సతీష్‌కుమార్



**భూపాలపల్లి, జనవరి 25 (నినాదం న్యూస్):** తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్న జర్నలిస్టులకు అధికారులు ఇందిరమ్మ ఇండ్లను వెంటనే సాంక్షన్ చేసే విదంగా నియోజకవర్గంలోని ఎమ్మెల్యేలు సపోర్ట్ చేయాలని తెలంగాణ రాష్ట్ర యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (ఐజేయు) జిల్లా అధ్యక్షులు క్యాతం సతీష్ కుమార్, సెక్రెటరీ సామంతుల శ్యామ్ లు కోరారు. జిల్లా కేంద్రంలోని కాకతీయ ప్రెస్ క్లబ్ లో శనివారం మాట్లాడుతూ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంతో పాటు, అన్ని మండలాల్లో పని చేస్తున్నటువంటి జర్నలిస్టు ఇందిరమ్మ ఇళ్లకు అప్లై చేసుకున్నట్లయితే వెంటనే వారికి ఇండ్లను మంజూరు చేయడం కోసం అధికారులతో పాటు ఆయా నియోజకవర్గ ఎమ్మెల్యేలు గండ్ర సత్యనారాయణరావు, మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సహకరించి వారికి లబ్ది చేకూరేలా సహాయం చేయాలన్నారు.తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం నిరంతరం శ్రమించిన జర్నలిస్టులకు ఎన్నో ఆశలు చూపించిన అప్పటి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మొండి చేయి చూపించిందని ఆవేదన వ్యక్తం చేశారు. నిరంతరం వృత్తిపైరమైన ఇబ్బందులను, ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటూ.. ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారిదిగా ఉంటూ ఫోర్త్ ఎస్టేట్ గా పిలవబడే జర్నలిస్ట్ వృత్తిని వారి మనుగడను కాపాడడం కోసం కనీసం ఈ ప్రభుత్వమైనా సంక్షేమ పథకాలు మొదటి దశలో జర్నలిస్టులకు అందే విధంగా చూడాలని భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గండ సత్యనారాయణరావు, మంథిని నియోజకవర్గ ఎమ్మెల్యే మంత్రి శ్రీధర్ బాబులను వారు అభ్యర్థించారు.అంతేకాకుండా భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ప్రెస్ క్లబ్ భవనం ఏర్పాటుకు సరైన స్థలాన్ని కేటాయించి భవన నిర్మాణం కోసం సహాయ సహకారాలు అందించాలని కోరారు.

## వ్యక్తిగత కారణాలతో వ్యక్తి మృతి



**వెంకటాపురం(నూగూరు), జనవరి 25, నినాదం న్యూస్:** మండల పరిధికి చెందిన వాడగూడెం గ్రామానికి చెందిన గుండారపు వెంకటేశ్వర్లు(46) అనే వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం వెంకటేశ్వర్లు కొంతకాలంగా అనారోగ్యంతో బాధ పడుతున్నాడు అని దీనితో పాటు తన భార్యకి కూడా ఆరోగ్యం సరిగా లేకపోవడంతో జీవితం మీద విరక్తి చెందిన తను ఈ నెల 23న వెంకటాపురంలోని తన కూతురి దగ్గరకి వెళ్లి వస్తా అని చెప్పి ఇంటి నుండి వెళ్లిన తను బెస్తగూడెం శివారులోని మరికలా రోడ్డులోని అటవీప్రాంతంలో కి వెళ్లి టాబ్లెట్స్ అధికంగా వేసుకొని ఆత్మహత్యకి పాల్పడ్డాడు అని తెలిపారు ఇదే విషయంపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎసై కొప్పుల తిరుపతిరావు తెలిపారు.

## ప్రజాసేవకు విరమణ ఉండదు

- పదవి లేకున్నా ప్రజలకు సేవలు అందించాలి
- కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి
- కోదాడ మున్సిపల్ పాలకవర్గానికి ఘనంగా సన్మానం



**కోదాడ, జనవరి 25(నినాదం న్యూస్):** పదవి ఉన్నా లేకున్నా ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండి సేవలు అందించాలని కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి అన్నారు. శనివారం కోదాడ పట్టణంలోని గుడుగుంట్ల అప్పయ్య ఫంక్షన్ హాల్ లో కోదాడ మున్సిపల్ పాలకవర్గం ముగుస్తున్న సందర్భంగా చైర్మన్ సామినేని ప్రమీల ఆధ్వర్యంలో వారిని శాలువా పూల బొకేలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోదాడ పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు పాలకవర్గం అన్ని విధాలుగా కృషి చేసిందని గత ఐదు సంవత్సరాలుగా ప్రజలకు మెరుగైన సేవలందించేందుకు ఎంతో కష్టపడి పనిచేశారని ఈ సందర్భంగా వారి సేవలను కొనియాడారు. కరోనా మహమ్మారి, ఇటీవల వచ్చిన వరదల్లో మున్సిపల్ అధికారులు, పాలకవర్గం, పారిశుద్ధ్య కార్మికులు తమ శక్తి వంచన లేకుండా అన్ని విధాలుగా పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి పట్టణ ప్రజల మన్ననాలను పొందారన్నారు. ప్రజాసేవకు విరమణ ఉండదు అని పదవి ఉన్నా లేకున్నా నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ ఏవైనా సమస్యలను తమ దృష్టికి తీసుకువస్తే తప్పక పరిష్కరిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సామినేని ప్రమీల, వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, కమిషనర్ రమాదేవి పాలకవర్గ సభ్యులు మున్సిపల్ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి



**చింతపల్లి, జనవరి 25(నినాదం న్యూస్) :** ఓటు హక్కు అనేది ఒక వజ్రాయుధం వంటిదని దాన్ని ప్రతి ఓటరు సద్వినియోగం చేసుకోవాలని స్థానిక కళాశాల ప్రిన్సిపాల్ ధన్ రాజు, తహసీల్దార్ రమాకాంత్ శర్మ లు అన్నారు.జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా శనివారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ ఎస్ ఎస్.ఆధ్వర్యంలో ఓటు పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ ఎస్.ప్రోగ్రాం ఆఫీసర్ వాసు రామ్, అధ్యాపకులు రామస్వామి, లింగస్వామి, ప్రభాకర్ రెడ్డి, అంజయ్య లావణ్య, కాంతయ్య, అండాలు, అనంతలక్ష్మి , విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజలకు మెరుగైన ఆరోగ్య సేవలు అందించడమే లక్ష్యం

- మేడ్చల్ జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ రఘునాథ్ స్వామి
- ప్రభుత్వ ఆరోగ్య అధికారులతో సమీక్ష సమావేశం..



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జనవరి25(నినాదం న్యూస్):** మల్కాజిగిరి డివిజన్ పరిధి బస్తీ దవాఖానలకు సంబంధించిన వైద్య అధికారులతో సమీక్ష సమావేశం జరిగింది. అంతాయిపల్లి లోని ఇంటిగ్రేటెడ్ జిల్లా కార్యాలయాల సముదాయంలో శుక్రవారం జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ రఘునాథ్ స్వామి ఆధ్వర్యంలో ఈ సమావేశం నిర్వహించారు. బస్తీ దవాఖానాల రోజువారీ ఔట్ పేషెంట్ వివరాలతోపాటు, ప్రస్తుతం ఉన్న హైపర్‌టెన్షన్ (హెచ్ టి ఎన్) డయాబెటిస్ మెల్లిటస్ (డిఎం) కేసుల సంఖ్య, ఫాలో-అప్ కేసుల సంఖ్య, బస్తీ దవాఖాన (బిడికే) లో పరీక్షించిన నమూనాల సేకరణల సంఖ్య, టీ హబ్‌కు పంపిన నమూనాల సంఖ్య, మందుల నిలువలు వివరాలు, ఈసీజీ, వైద్యాధికారుల పనితీరు, సమీక్ష చేశారు. డాక్టర్లు సమయ పాలన పాటిస్తూ ప్రజలకు అన్ని రకాల వైద్య సేవలు అందించాలని ఈ సందర్భంగా డాక్టర్ రఘునాథ్ స్వామి వైద్య అధికారులకు ఆదేశాలు చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శోభా రాణి, డాక్టర్ శ్రీదేవి, డాక్టర్ గీతా ప్రసాద్, డాక్టర్ పద్మావతి, డాక్టర్ కౌశిక్ , ఏపిఓ, ఎన్సీడీ పాల్గొన్నారు.

## ముత్యాలమ్మ దేవాలయ నిర్మాణం కోసం విరాళం



**మహేశ్వరం, జనవరి 25 (నినాదం న్యూస్) :** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం కోరంతకుంట తండా గ్రామపంచాయతీకి చెందిన పోతురాజుకుంట తాండ ముత్యాలమ్మ దేవాలయ నిర్మాణం కోసం 50వేల రూపాయలు ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా తెలంగాణ రాష్ట్ర మాజీ మిషన్ భగీరథ చైర్మన్ మరియు తలకొండపల్లి జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ గారు మాజీ సర్పంచ్ మరియు తలకొండపల్లి సర్పంచ్ల సంఘం అధ్యక్షుడు గోపాల్ నాయక్ ద్వారా తండావాసులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రవి నాయక్ రవీందర్ రమేష్ రవి తావుర్య నాయక్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## అరుణ బాయికి ఘన సన్మానం




**మహేశ్వరం, జనవరి 25 (నినాదం న్యూస్):** ప్రతి తండాల్లో తెలంగాణ రాష్ట్రంలో ప్రతి గ్రామ వాడల్లో ఆల్ ఇండియా బంజారా సేవ సంఘ్ (ఏ ఐ బి ఎస్ ఎస్) రాష్ట్ర అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ సభ్యులు తెలంగాణ అగ్రికల్చర్ అండ్ ఫార్మర్స్ వెల్ఫేర్ కమిషన్ సభావాత్ రాములు నాయక్ టి సి ఎల్ ఈసీఎల్ లో బంజారా మహిళా అధ్యక్షురాలు అరుణ బాయి కి శాలువతో ఘనంగా సత్కరించారు. శనివారం సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఆల్ ఇండియా బంజారా సేవ సంఘ్ (ఏ ఐ బి ఎస్ ఎస్) జనవరి 30 న 1953 లాల్ బహదూర్ శాస్త్రి చేతుల మీదగా స్థాపించబడిన ఆదివాసుల గిరిజనుల దినోత్సవం వేడుకలు 72 వ సంవత్సరం పూర్తి చేసుకుని 73 వ సంవత్సరం తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్ నగరంలో అత్యంత వైభవంగా ఉత్సవాలు ఆల్ ఇండియా బంజారా సేవా సంఘ్ (ఏ ఐ బి ఎస్ ఎస్) జెండా ఆవిష్కరణ చేపడుతుందన్నారు. హైదరాబాద్ నగరంలో పీపుల్ ప్లాజా న్యూ డాక్టర్ అంబేద్కర్ ఆదర్శ నగర్ ఆవరణలో ఉచిత రక్తదానం నిర్వహించనున్నారు. బషీర్ బాగ్ లో ముఖ్య అతిథులు నాయకులు సమావేశము నిర్వహించనున్నారు. లంబాడా గిరిజన నాయకులు పెద్దలు హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు కిషన్ రాథోడ్, గోపి, భారత్ గోర్ బంజారా సేవ సమితి రాష్ట్ర చైర్మన్ డాక్టర్ జగన్ నాయక్ విస్లావత్, అభిమానులు పెద్దలు కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారి ఆలయంలో అన్నప్రసాద కార్యక్రమాన్ని ప్రారంభించిన కూన శ్రీనివాస్ గౌడ్



**కుత్బుల్లాపూర్, జనవరి 25 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారంలోని శ్రీ చిత్తారమ్మ దేవి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తజనం కోసం ఏర్పాటుచేసిన అన్న కార్యక్రమానికి వేలాదిగా భక్తులు తరలివచ్చారు. అమ్మవారి ఆలయంలో ఏర్పాటు చేసిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని కేకేఎం ట్రస్ట్ చైర్మన్ కూన శ్రీనివాస్ గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఆలయ కమిటీ చైర్మన్ కూన అంత ఎగౌడ్ ప్రధాన కార్యదర్శి రాచకొండ బాలరాజులు మాట్లాడుతూ 24వ తేదీ వరకు జాతర స్వర్ణోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించామన్నారు. వేలాదిగా తరలివచ్చిన భక్తులు అమ్మవారికి తమ మొక్కులు చెల్లించుకుని ఓడి బియ్యం కానుకలు సమర్పించుకున్నారు. జనవరి 19న అమ్మవారి ప్రధాన ఘట్టం కార్యక్రమం ముగిసిన అనంతరం వివిధ కార్యక్రమాలు విజయవంతంగా పూర్తి చేసామని పేర్కొన్నారు. నిర్వహించిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమానికి శ్రీ చిత్తారమ్మ దేవి పై భక్తులకు ఉన్న అపార నమ్మకంతో అన్న ప్రసాదం పొందుటకు భక్తులు వేలాదిగా తరలివచ్చి నిలబడి అన్నప్రసాదాలు భక్తితో స్వీకరించారు. ఈ అన్న ప్రసాద వితరణ 30 క్వింటాళ్ల బియ్యంతో తయారుచేసిన అన్న ప్రసాదం స్వీకరించుటకు సుమారుగా 20,000 మంది భక్తులు హాజరైనట్లు ఆలయ కమిటీ వివరించారు. అమ్మవారి జాతర స్వర్ణోత్సవ వేడుకలు విజయవంతం చేయుటకు సహకరించిన అధికారులు, నాయకులు, స్వచ్ఛంద సేవకులు, ఆలయ అభివృద్ధి ప్రోత్సాహకులు, భక్తులందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు అంతయ్య గౌడ్, ఆర్ బాలరాజ్, శంకర్ రెడ్డి, ఇంద్రసేనారెడ్డి, జి నరసింహ, ఆర్ నరసింహ, సంజీవరెడ్డి, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## పీహెచ్‌సీలో వైద్య సేవలు ప్రారంభం



**అల్వాల్, జనవరి 25 (నినాదం న్యూస్):** పాత అల్వాల్ పట్టణ పరిధిలో నూతనంగా నిర్మించిన భవనంలో వైద్య సేవలు ప్రారంభం కావడంతో అల్వాల్ పట్టణ ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అల్వాల్ లో పూర్తిస్థాయి ఆరోగ్య సేవలు అందుబాటులోకి వచ్చాయని అల్వాల్ ప్రజలు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని అల్వాల్ కేంద్రం వైద్యాధికారి డాక్టర్ యాకేందర్ రెడ్డి తెలిపారు. త్వరలోనే ప్రసూతి కేంద్రం కూడా అందుబాటు లోకి వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జేపీసీ సురేందర్ రెడ్డి. డాక్టర్ శైలజ, సూపర్వైజర్ జగన్, అరుణ, మారియా, సంగీత సృజన సిబ్బంది పాల్గొన్నారు.

# దుండిగల్ మున్సిపాలిటీ అభివృద్దే ధ్యేయం

- ఎమ్మెల్యే కేపీ వివేకానంద





**కుత్బుల్లాపూర్, జనవరి 25 (నినాదం న్యూస్):** కుత్బుల్లపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ బౌరంపేట్ 18వ వార్డులో భ్రమరాంబిక మల్లికార్జున ఫంక్షన్ హాల్ మల్లన్న ఆలయం వద్ద రూ.90 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే కేపీ వివేకానంద, దుండిగల్ పురపాలక చైర్-పర్సన్ శంభీపూర్ క్రిష్ణవేణి క్రిష్ణ లు ముఖ్య అతిథులుగా హాజరై పనులు ప్రారంభించారు. అనంతరం గ్రామంలోని కమాన్ నుండి బొడ్డురాయి వరకు కోటి పది లక్షలతో నూతనంగా నిర్మించిన సిసి రోడ్డును రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. గ్రామ బస్ స్టాప్ నుండి బొడ్డురాయి వరకు గ్రామంలో రూ.45లక్షలతో నూతనంగా నిర్మించనున్న సిసి రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించారు.ఈ సందర్భంగా 18వ వార్డు కౌన్సిలర్ పల్వనూరి మౌనిక విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ గడిచిన ఐదు సంవత్సరాలలో మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, ఎమ్మెల్యే కేపీ వివేకానంద, చైర్ పర్సన్ శంభీపూర్ క్రిష్ణవేణి క్రిష్ణ సహాయ సహకారాలతో ఎంతో అభివృద్ధి జరిగిందని తెలిపారు.వారి సహాయ సహకారం ఎల్లప్పుడూ గ్రామానికి ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ పద్మారావు, పాక్స్ చైర్మన్ మిద్దెల బాల్ రెడ్డి, కౌన్సిలర్లు శంభీపూర్ క్రిష్ణ, బెంబడి వనిత బుచ్చిరెడ్డి, నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, నాచారం సునీత మురళి యాదవ్, బాలమణి కృష్ణ రెడ్డి, పాక్స్ డైరెక్టర్లు భీమ్ రెడ్డి, సత్తిరెడ్డి, మహిపాల్ రెడ్డి, సీనియర్ నాయకులు సురేందర్ రెడ్డి, దర్శన్ రెడ్డి, ధర్మా రెడ్డి, యాదయ్య, రాజిరెడ్డి, మల్లేష్, జంగారెడ్డి, చింత వెంకట్, రాఘవ రెడ్డి, సుధాకర్ రెడ్డి, రంగా రెడ్డి, శ్రీశైలం, యాదగిరి, మహేష్ యాదవ్, రాజు గౌడ్, పద్మారెడ్డి, సునీల్, బాల్వంత్ రెడ్డి, శ్రీనివాస్,వార్డు ప్రెసిడెంట్లు మన్నె శేఖర్, కామేష్, సోమరాజు, గ్రామ పెద్దలు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## యాడాదికి నాలుగు సార్లు ఓటరు నమోదు కార్యక్రమం






- అర్హులైన ప్రతిఒక్కరూ ఓటు హక్కు ఉండాలనేదే లక్ష్యం
- మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జనవరి25(నినాదం న్యూస్):** 15వ జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకొని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో డిఆర్ఓ హరిప్రియతో కలిసి జిల్లా అదనపు కలెక్టరు ఉద్యోగులందరితో ఓటరు ప్రతిజ్ఞ చేయించారు. డిఆర్ డిఏ ఆధ్వర్యంలో 15 వ జాతీయ ఓటరు దినోత్సవాన్ని నిర్వహించారు. అనంతరం పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు, విద్యార్థులు, యువకులు, అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టరు మాట్లాడుతూ, ఎన్నికల సంఘం ఇప్పుడు ప్రతి ఏడాదికి నాలుగు సార్లు ఓటరుగా నమోదుకు అవకాశం కల్పించడం జరుగుతుందన్నారు. ఓటరుగా నమోదుకు సమీపంలోని పోలింగ్ కేంద్రానికి వెళ్లి బిఎల్ఓలను సంప్రదించి ఓటరు నమోదుకు ఫామ్ - 6 తో పాటు, ఫామ్ - 6బి ద్వారా ఓటర్ గుర్తింపు కార్డుకు ఆధార్ అనుసంధానం చేసుకోవాలని తెలియజేశారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా తమ పేరు నమోదు చేసుకోని, ఎన్నికలలో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకొని మంచి ప్రజా ప్రతినిధులను ఎన్నుకున్నట్లయితే మన నియోజకవర్గాన్ని, జిల్లాను, రాష్ట్రాన్ని చక్కగా అభివృద్ధి పరచుకోగలుగుతామన్నారు . ఈ కార్యక్రమంలో లా ఆఫీసర్ చంద్రావతి, జిల్లా భూసేకరణ అధికారి శంకర్ కుమార్, డిఆర్ డిఓ సంబశివరావు, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.ఓటు హక్కు పై నిర్వహించిన రంగోళీ పోటీలలో పాల్గొన్న విజేతలకు, స్వీప్ కార్యక్రమాలను బాగా ప్రచారం చేసిన టిఎస్ఎస్ కళాకరులకు జిల్లా అదనపు కలెక్టరు సర్టిఫికెట్లు, మెమెంటోలను ప్రధానం చేసారు.

# దేశ భవిష్యత్తు ఓటర్ల చేతుల్లో ఉంది

- కలెక్టర్ సిక్తా పట్నాయక్



**నారాయణపేట ప్రతినిధి, జనవరి 25(నినాదం న్యూస్):** భారత దేశం అతి పెద్ద ప్రజాస్వామ్య దేశమని, దేశ భవిష్యత్తు ఓటర్ల చేతుల్లో ఉన్నదని, ప్రతిఒక్కరు తప్పనిసరిగా తమ ఓటు హక్కును నమోదు చేసుకొని సక్రమంగా వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ తెలిపారు. శనివారం 15 వ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా కలెక్టరేట్ నుంచి సత్య నారాయణ చౌరస్తా వరకు నిర్వహించిన ఓటర్ల అవగాహన ర్యాలీని జిల్లా కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. ర్యాలీలో జిల్లా అధికారులు,విద్యార్థులు పాల్గొని ప్లే కార్డులు చేతబట్టి మన ఓటు - మన హక్కు, ఓటు ఈజ్ యువర్ వాయిస్ వంటి నినాదాలతో ఓటు ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. తర్వాత సత్య నారాయణ చౌరస్తాలో విద్యార్థులంతా మానవహారంగా ఏర్పాటు చేయగా, ఆర్డీవో రామచందర్ నాయక్ ర్యాలీలో పాల్గొన్న వారందరి చేత ఓటరు దినోత్సవ ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన జాతీయ ఓటరు దినోత్సవ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... 18 ఏళ్లు నిండిన ప్రతీ ఒక్కరికి ఓటరుగా నమోదు చేయించి, ఓటు హక్కును వినియోగించుకునేలా అవగాహన కల్పించాలన్నారు. ఎమ్మెల్యే, ఎంపీ ఎన్నికలు జిల్లాలో ప్రశాంతంగా జరిగాయని తెలిపారు. 2023, 2024 సంవత్సరాలలో ఎన్నికల ప్రక్రియ కొనసాగిందన్నారు. ప్రతీ సంవత్సరం జిల్లాలో స్పెషల్ సమ్మర్ రివిజన్ నిర్వహించి చనిపోయిన ఓటర్ల పేర్లు తొలగించి, కొత్త ఓటర్ల పేర్లు నమోదు చేయడం జరుగుతుందని చెప్పారు. నాన్ ఎలక్షన్ సిజన్ లోనూ ప్రతీ ఏటా ఓటరు జాబితాలను అప్ డేట్ చేయడం జరుగుతుందన్నారు. కేవలం ఎన్నికలకు ముందే జాబితాలో చేర్పులు మార్పులు చేయడంతో పొరపాట్లు జరిగే అవకాశం ఉందన్నారు. ప్రతి సంవత్సరం జనవరి 25 న అవగాహన కల్పించడానికిజాతీయ ఓటరు దినోత్సవాన్ని నిర్వహిస్తామన్నారు. ఎస్ డబ్లు ఈ ఈ పీ (స్వీప్) కార్యకలాపాలలో భాగంగా పాఠశాల కళాశాలల స్థాయిలో విద్యార్థులకు ఉపన్యాస,వ్యాసరచన పోటీలను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఓటరు దినోత్సవం సందర్భంగా ఇటీవలే ప్రభుత్వ డిగ్రీ, జూనియర్ కాలేజ్, పాఠశాలల్లో విద్యార్థులకు నిర్వహించిన ఉపన్యాస, వ్యాసరచన పోటీలలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు జిల్లా కలెక్టర్ జ్ఞాపికతో పాటు ప్రశంసా పత్రాలనూ అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో జెడ్పి సీఈవో భాగ్యలక్ష్మి, డిప్యూటీ సీఈవో జ్యోతి, డిఆర్డిఓ. మొగులప్ప, డి.ఎస్.పి. నల్లపు లింగయ్య, డిఇఓ గోవిందరాజులు, సీ సెక్షన్ అధికారులు అఖిల ప్రసన్న, సిఐ శివ శంకర్, తహసిల్దార్ అమరేంద్ర కృష్ణ, మున్సిపల్ కమిషనర్లు సునీత, భోగిశ్వర్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఊరేళ్ళ గ్రామాన్ని మున్సిపల్‌లో కలుపొద్దు

- చేవెళ్ల రెవెన్యూకు ఊరేళ్ల బహుదూరం
- అవసరమైతే ఆమరణ నిరాహారదీక్షకు దిగుతాం



**చేవెళ్ల, జనవరి 25 (నినాదం న్యూస్):** చేవెళ్ల మున్సిపల్ లో ఊరేళ్ల గ్రామాన్ని కలుపొద్దని, ఇది పూర్తిగా అశాస్త్రియమంటు మాజీ వైస్ ఎంపిపి కర్నె శివ ప్రసాద్ ఆధ్వర్యంలో మాజీ సర్పంచ్ లు ఎండి జహంగీర్, ఉరడి నర్సింలు, మాజీ ఉప సర్పంచ్ విట్టలయ్య, వార్డు మెంబెర్ చాను, మహిళలు, యువకులు, గ్రామ పెద్దలు, వార్డు మెంబర్లు శాసన సభ్యులు కాలే యాదయ్యను కలిసి వినతిపత్రాన్ని ఇచ్చారు. శనివారం ఎమ్మెల్యే స్వగ్రామం చించెల్ పెట్ కు సుమారు ఐదు వందల మంది గ్రామస్తులతో కలిసి వెళ్లి ఈ మేరకు ఆయనకు విన్నవించారు. ఇందుకు ఆయన సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఊరేళ్ల గ్రామం ఇంకా గ్రామీణ పల్లె వాతావరణం గానే ఉందన్నారు. 300 మంది ఉపాధి హామీ కూలీలు రోజు కూలీ పనులకు వెళ్తారన్నారు. మున్సిపల్ లో గ్రామం ను కలిపితే ఉపాధి హామీ పథకం గ్రామంలో రద్దవుతుందన్నారు మున్సిపల్ లో మా గ్రామాన్ని కలిపితే అన్ని విధాలుగా నష్టం జరుగుతుందని తెలిపారు. పల్లేలకు వచ్చే ప్రత్యేక నిధులు ఆగిపోతయాని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంటి పన్నులు, వ్యాపార పన్నులు విపరీతంగా పెరిగిపోతయాని వివరించారు. అదేవిధంగా ఊరేళ్ల గ్రామం చేవెళ్ల రెవెన్యూ కు చాలా దూరంగా ఉందని చెప్పారు. చేవెళ్లకు అత్యంత సమీపంలో ఉండి, రెవెన్యూ కలిసి ఉన్న మల్లారెడ్డి గుడా, కందవాడ, పల్గుట్ట, పామేన గ్రామాలను వదిలి మా ఊరేళ్ల గ్రామాన్ని మున్సిపల్ లో కలపడం సహేతుకంగా లేదన్నారు. మా గ్రామస్థుల అభిప్రాయాలు, మనోభావాలు గౌరవించాలని ఎమ్మెల్యే యాదయ్యకు విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం మొండిగా ఊరేళ్లను మున్సిపల్ లో కలిపేందుకు ముందుకు వెళ్తే అవసరమైతే ఆమరణ నిరాహారదీక్షలకు దిగుతామని వారు పేర్కొన్నారు.

# ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవం



**చేవెళ్ల, జనవరి 25 (నినాదం న్యూస్):** మన భారతదేశంలో ప్రజాస్వామ్యానికి నాంది పలికే శక్తి,ఒక్క ఓటు ఉందని ఎమ్మార్వో కృష్ణయ్య సిఐ భూపాల్ శ్రీధర్ ఎంఈఓ పురం దాస్ పేర్కొన్నారు.జాతీయ ఓటర్ దినోత్సవాన్ని పురస్కరించుకొని చేవెళ్ల పట్టణ కేంద్రంలోని రెవెన్యూ, పోలీస్, విద్యా శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం సీనియర్ సిటిజన్ లను తహశీల్దార్ కృష్ణయ్య, సీఐ భూపాల్ శ్రీధర్, మండల విద్యాధికారి పురన్ దాస్ పూలమాలలు వేసి శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ సంతోష్ రెడ్డి, బీజేపీ మండల అధ్యక్షులు అత్తెల్లి అనంత్ రెడ్డి, చేవెళ్ల పంచాయతీ కార్యదర్శి రాఘవేందర్ తదితరులు ఉన్నారు.

## ప్రజల్లో ప్రత్యేకమైన గుర్తింపు రావాలంటే ప్రజల సంక్షేమం, అభివృద్ధికై పనిచేయాలి

- ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



**కుత్బుల్లాపూర్, జనవరి 25 (నినాదం న్యూస్) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కొంపల్లి మున్సిపాలిటీ పాలకవర్గం పదవి కాలం పూర్తయిన సందర్భంగా పాలకవర్గం సభ్యులు ఏర్పాటుచేసిన వీడ్కోలు సమావేశానికి కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై పాలకవర్గం సభ్యులను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల్లో ప్రత్యేకమైన గుర్తింపు రావాలంటే ప్రజాప్రతినిధులు ప్రజలతో మమేకమై వారి అభివృద్ధికి, సంక్షేమానికి కృషిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ శ్రీహరి, చైర్మన్ సన్న శ్రీశైలం యాదవ్, వైస్ చైర్మన్ గంగయ్య నాయక్, కౌన్సిలర్లు, కో- ఆప్షన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్యానికి పునాది ఓటు హక్కు

- ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా కోశాధికారి యంజాల వినోద్



**చేవెళ్ల, జనవరి 25(నినాదం న్యూస్):** ప్రజాస్వామ్యానికి పునాది హక్కు అని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా కోశాధికారి యంజాల వినోద్ కుమార్ అన్నారు.జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం చేవెళ్ల పట్టణ కేంద్రంలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రంగారెడ్డి జిల్లా కోశాధికారి యంజాల వినోద్ మాట్లాడుతూ ప్రపంచ మేధావి, భారతరత్న, భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ గారు రాజ్యాంగంలో ఓటు హక్కును పొందుపరచడం వల్లనే ఈరోజు ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు ఓటు హక్కు భారతదేశ ప్రజలకు వజ్రాయుధం అయిందని అన్నారు. భారత ఎన్నికల సంఘం వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకుని ఏటా జనవరి 25న భారతదేశంలో జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని జరుపుకుంటారు . ఎక్కువ మంది యువ ఓటర్లను రాజకీయ ప్రక్రియలో పాల్గొనేలా ప్రోత్సహించడానికి భారత ప్రభుత్వంచే స్థాపించబడింది.ఈ సందర్భంగా ప్రభుత్వ ఆవరణలో ర్యాలీలు జరిగాయి. ప్రతి సంవత్సరం జనవరి 1 నాటికి 18 ఏళ్లు నిండిన అర్హులైన ఓటర్లందరినీ గుర్తించేందుకు ఎన్నికల సంఘం గట్టి కసరత్తు చేపట్టాలని నిర్ణయించింది. అదేవిధంగా జనవరి 26వ తేదీన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి చిత్రపటాన్ని తప్పనిసరిగా పెట్టాలని అన్నారు.

## నేడు కోస్గికి సీఎం రేవంత్‌రెడ్డి రాక

- శంకర్ నాయక్ మాజీ కౌన్సిలర్



**కొడంగల్, జనవరి25(నినాదం న్యూస్):** గణతంత్ర దినోత్సవం పురస్కరించుకుని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆదివారం కొడంగల్ నియోజకవర్గ పరిధిలోని కొస్గి మండలం చంద్రవంచ గ్రామానికి రానున్నట్లు కొడంగల్ మున్సిపల్ మాజీ కౌన్సిలర్ శంకర్ నాయక్ తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ డా"బాబాసాహెబ్ అంబేద్కర్ రాసిన భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75ఏళ్ళు పూర్తిచేసుకుంటున్న సందర్భంగా ప్రజాపాలన పథకాలు రైతుభరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డుల జారీ వంటి సంక్షేమ పథకాలను లాంఛనంగా ముఖ్యమంత్రి ప్రారంభించనున్నట్లు ఆయన తెలిపారు. కావున రేపు మధ్యాహ్నం1 గంటలకు నియోజకవర్గ పరిధిలోని కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు చంద్రవంచ గ్రామానికి చేరుకోవాలని పిలుపునిచ్చారు.

## అన్నిదానాల అన్నదానం మిన్న



**అల్వాల్, జనవరి, 25 (నినాదం న్యూస్):** బాలాజీ వెంకటేశ్వర స్వామి ఆలయం దేవుని అల్వాల్ లో షటిల్త ఏకాదశి శనివారం పురస్కరించుకొని కుసుగుండ్ల సునీత, మల్లారెడ్డి దంపతులు వారి కుటుంబ సభ్యులు కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించి, ఏర్పాటుచేసిన అన్న వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మంజుల, సాయి ,గోపాల్ రెడ్డి, ,కుసుగుండ్ల పాపిరెడ్డి ,జె నరసింహారెడ్డి, ఏ.నారపురెడ్డి మల్లికార్జున్ గౌడ్, సురేందర్ రెడ్డి, కృష్ణ,,ఆలయ సిబ్బంది భక్తులు పాల్గొన్నారు.

## సీపీఎం రాష్ట్ర 4వ మహాసభలను విజయవంతం చేయండి

- మండల కేంద్రంలో సిపిఎం జెండా ఆవిష్కరణ
- సిపిఎం మండల కార్యదర్శి చెల్పూరి రాము



**జమ్మికుంట, జనవరి 25 (నినాదం న్యూస్):** సిపిఎం పార్టీ రాష్ట్ర 4వ మహా సభలను విజయవంతం చేయాలని శనివారం ఇల్లంత కుంట మండల కేంద్రంలో సిపి ఎం పార్టీ జెండాను ఆవిష్కరిం చిన సిపిఎం మండల కార్యదర్శి చెల్పూరి రాము. ఈ సందర్భంగా రాము మాట్లాడుతూ, భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు (సిపిఎం) 4 వ మహాసభలు సంగారెడ్డి పట్టణంలో జనవరి 25 నుంచి 28 వరకు 4 రోజుల పాటు జరుగుతున్నాయని తెలిపారు. ఈ మహాసభలలో గత మూడు సంవత్సరాలలో ప్రజా సమస్యలపై సిపిఎం చేసిన పోరాటాలను, చర్చించి రాష్ట్ర సమగ్ర అభివృద్ధి కోసం చేయవలసిన పోరాటాలకు రూపకల్పన చేస్తారని అన్నారు. ప్రజల మధ్య విద్వేషాలు సృష్టించే మతోన్మాత భావజాలానికి వ్యతిరేకంగా ప్రజలను ఐక్యంగా సంఘటితం చేసేందుకు భవిష్యత్ కార్యాచరణను రూపొందించనున్నట్లు ఆయన చెప్పారు. ఈ భహిరంగ సభకు రాష్ట్ర నలుమూలల నుండి ప్రజలు అధిక సంఖ్యలో హాజరు అవుతారని ఆయన అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన 6 గ్యారంటీలు 420 హామీలను పూర్తి స్థాయిలో అమలు చేయలేదని బాధ్యతరాహితంగా వ్యవహరిస్తున్నదని విమర్శించారు. హామీల అమలు విస్మరించి ప్రజాస్వామిక హక్కులపై నిర్బంధాలు కొనసాగిస్తే గత బిఆర్ఎస్ పార్టీ కి పట్టిన గతే కాంగ్రెస్ కు పడుతుందన్నారు. ఈ మహాసభలలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను, చర్చించి వాటి పరిష్కార మార్గాలను,ప్రత్యామ్నాయ విధానాలను ప్రజల ముందు ఉంచుతామని చెప్పారు. రాష్ట్ర సమగ్రాబివృద్ధి కోసం జరిగే ఈ మహాసభలకు సిపిఎం పోలిట్ బ్యూరో సభ్యులు బృందాకారత్,బీవీ రాఘవులు, విజయ రాఘవన్ తో పాటు పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం 25 ఈ రోజున జరిగే బహిరంగ సభలో ప్రసంగిస్తారని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు తిప్పరబోయిన శ్రీకాంత్, కొత్తూరి మల్లయ్య, గ్యారంపల్లి సంతోష్, రాజేందర్ పాల్గొన్నారు.

## అధైర్యపడకండి మళ్లీ అందరిని గెలిపించుకునే బాధ్యత నాది

- పదవి లేకపోయినా ప్రజా క్షేత్రంలో ఉండండి
  మునిసిపల్ పాలకవర్గ వీడ్కోలు సమావేశంలో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి



**జమ్మికుంట, జనవరి 25 (నినాదం న్యూస్):** హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో బిఆర్ఎస్ కౌన్సిలర్లను మళ్లీ గెలిపించుకునే బాధ్యత తాను తీసుకుంటానని హామీ ఇచ్చారు. శనివారం హుజురాబాద్ మున్సిపల్ కార్యాల యంలో ఏర్పాటు చేసిన పాలకవర్గ పదవీ విరమణ సన్మాన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గత ఐదు సంవత్సరాల్లో కౌన్సిలర్లు తమ తమ వార్డుల్లో ప్రజలకు అభివృద్ధి పనులు అందించారని కొనియాడారు. పదవీ విరమణ తర్వాత కూడా ప్రజల సమస్యలపై పోరాడుతూ, సంబంధాలను కొనసాగించాలంటూ కౌన్సిలర్లకు సూచించారు. "ప్రజా సమస్యలపై ఎప్పుడూ స్పందిస్తాను" ఎమ్మెల్యేగా తనను గెలిపించడానికి కృషి చేసిన కౌన్సిలర్లను మళ్లీ గెలిపించుకోవడం తన బాధ్యత అని పాడి కౌశిక్ రెడ్డి చెప్పారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఎల్లప్పుడూ ముందుంటానని హామీ ఇచ్చారు. బీఆర్ఎస్ కార్యాలయానికి వచ్చే ప్రజా సమస్యలపై వెంటనే చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్‌కు సూచించారు.రాబోయే ఎన్నికల వరకు ప్రజల మధ్యలోనే ఉంటూ, వారి అవసరాలను తీర్చడంలో తాను కీలక పాత్ర పోషిస్తానని తెలిపారు. ప్రభుత్వ సంబంధిత సమస్యలు వచ్చినప్పుడు ప్రజలకు అండగా నిలుస్తానని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ గందె రాధిక శ్రీనివాస్, వైస్ చైర్పర్సన్ కొలిపాక నిర్మల శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ సమ్మయ్యతో పాటు వివిధ వార్డుల కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మున్సిపల్ చైర్మన్



**జమ్మికుంట, జనవరి 25 (నినాదం న్యూస్):** జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని 14వ వార్డులో బతుకమ్మ వేడుకల కోసం అవసరమైన పనులను మున్సిపల్ చైర్మన్ తక్కలపల్లి రాజేశ్వరరావు శనివారం ప్రారంభించారు. 14 వార్డులోని మహిళలు బతుకమ్మ వేడుకలు జరుపుకునేందుకు సరైన స్థలం లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో చెరువు కట్టపై బతుకమ్మ ఆడేందుకు అనువైన స్థలాన్ని పరిశీలించడంతోపాటు దానికి అవసరమైన ఐదు లక్షల రూపాయల నిధులను మంజూరు చేసి బతుకమ్మ వేడుకలు జరుపుకునేందుకు అవసరమైన పనులను శనివారం మున్సిపల్ చైర్మన్ తక్కలపల్లి రాజేశ్వరరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా భోగం వెంకటేష్ మాట్లాడుతూ ఈ వార్డులోని మహిళలు బతుకమ్మ ఆడుకునేందుకు ప్రతి సంవత్సరం ఇబ్బందులు ఎదుర్కొనే వారిని మున్సిపల్ చైర్మన్ సహాయ సహకారాలతో నిధులు కేటాయించి బతుకమ్మ ఆడుకునేందుకు తగిన ఏర్పాట్లు చేయడం జరుగుతుందని రానున్న రోజుల్లో జరిగే బతుకమ్మ పండుగను ఇక్కడ జరుపుకునే విధంగా అన్ని రకాల ఏర్పాట్లు చేస్తున్నట్లు పేర్కొన్నారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ తక్కలపల్లి రాజేశ్వరరావును భోగం వెంకటేష్ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ అధ్యక్షులు పొన్నగంటి సంపత్ తో పాటు కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద పట్టభద్రులకు సంక్షేమ నిధి ఏర్పాటు

- విద్యారంగంలో నూతన ప్రమాణాలకై కృషిచేస్తా
- ప్రైవేటు యాజమాన్యాల సమస్యలు పరిష్కరిస్తా
- పట్టభద్రులు ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి



**కరీంనగర్, జనవరి 25(నినాదం న్యూస్):** రానున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనను గెలిపిస్తే నిరుపేద ఉపాధ్యాయుల కోసం సంక్షేమానికి నిధి ఏర్పాటు చేసి వారి అభ్యున్నతికి తోడు పడతానని కరీంనగర్ ఆదిలాబాద్ నిజామాబాద్ మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ వి నరేందర్ రెడ్డి స్పష్టం చేశారు.. శనివారం కరీంనగర్ పట్టణంలో పలువురి పట్టభద్రులను కలిసి రానున్న ఎన్నికల్లో తనకు మద్దతు తెలుపాలని కోరారు. పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న పలువురి పట్టభద్రులకు, ఉపాధ్యాయులకు వివిఎన్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూపొందించిన స్టడీ మెటీరియల్ ను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రైవేటు విద్యారంగం నుండి పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.. తాను గెలిస్తే ఒక ప్రైవేటు టీచర్ గెలిచినట్టేనని తెలిపారు.. ప్రైవేటు విద్యాసంస్థల సంక్షేమానికి వారు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి తాను ఎల్లవేళల కృషి చేస్తానని ప్రైవేటు ఉపాధ్యాయులకు ఉద్యోగ భద్రత తో పాటు, హెల్త్ కార్డుల మంజూరీకి కృషి చేస్తానని ని వెల్లడించారు.ప్రైవేటు పాఠశాలల అనుమతుల మంజూరి సమయంలో ఉన్న నిబంధనలను సరళీకృతం చేసేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. ప్రైవేటు జూనియర్ డిగ్రీ పిజి కళాశాలల యాజమాన్యాలు ఫీజు రీయింబర్స్ మెంటు బకాయిలు, విద్యార్థులకు స్కాలర్షిప్పులు రాక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారి సమస్యలను ప్రభుత్వంతో మాట్లాడి పరిష్కరించేందుకు కృషి చేస్తానని అన్నారు. నిరుద్యోగ యువతకు అండగా ఉండేందుకు ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్నట్టు వెల్లడించారు.. గత ఐదు నెలలుగా ఉమ్మడి నాలుగు జిల్లాల పరిధిలో గ్రంధాలయాలను సందర్శించి చాలాచోట్ల మౌళిక సదుపాయాలు కల్పించాలని...కొన్నిచోట్ల దూర ప్రాంతాల నుండి గ్రంధాలయాలకు వచ్చే విద్యార్థుల విజ్ఞప్తి మేరకు తాను స్వచ్ఛంగా మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు.. పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగ యువతకు స్టడీ మెటీరియల్ ను కూడా అందించినటు వెల్లడించారు.. ప్రైవేటు విద్యారంగం నుండి ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్నట్టు..రాజకీయ రంగంలో కూడా నూతన ఒరవడిని సృష్టిస్తానని పేర్కొన్నారు..రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

# ఇందిరమ్మ' పేరు పెడితే ఇండ్లు ఇచ్చే ప్రసక్తే లేదు

- మోదీ ప్రభుత్వం మంజూరు చేసే ఇండ్లకు ఇందిరమ్మ పేరెట్లా పెడతారు?
- కొత్త రేషన్ కార్డులపై సీఎంతోపాటు ప్రధాని ఫొటో కూడా ఉండాల్సిందే
- కేంద్రం ఉచితంగా బియ్యం ఇస్తుంటే పీఎం ఫోటో ఎందుకు పెట్టడం లేదు?
- రేషన్ కార్డుపై ప్రధాని ఫోటో పెట్టకపోతే రాష్ట్రానికి ఉచిత బియ్యం ఎందుకివ్వాలి?
- బండి సంజయ్ సమక్షంలో కరీంనగర్ మేయర్ సునీల్ రావు, ఇద్దరు కార్పొరేటర్లు చేరిక



**కరీంనగర్, జనవరి 25(నినాదం న్యూస్ ):** ప్రధానమంత్రి ఆవాస్ యోజన పేరుతో కేంద్రం మంజూరు చేసే ఇండ్లకు 'ఇందిరమ్మ' పేరు పేడతానంటే ఒక్క ఇల్లు కూడా మంజూరు చేసే ప్రసక్తే లేదని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ సంచలన వ్యాఖ్యలు చేశారు. కేంద్ర ప్రభుత్వం ఉచితంగా బియ్యం పంపిణీ చేస్తుంటే రేషన్ బియ్యంపై ప్రధాని ఫోటో ఎందుకు పెట్టడం లేదని ప్రశ్నించారు. ఇకపై కొత్త రేషన్ కార్డులపై సీఎంతోపాటు ప్రధానమంత్రి కూడా పెట్టాల్సిందేనని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్ర ప్రభుత్వానికి ఉచిత బియ్యం ఎందుకు సరఫరా చేయాలని ప్రశ్నించారు. అవసరమైతే కేంద్రమే నేరుగా పేదలకు ఉచితంగా బియ్యం పంపిణీ చేసే విషయాన్ని ఆలోచిస్తామని స్పష్టం చేశారు. దావోస్ వేదికగా లక్షల కోట్ల రూపాయల పెట్టబడులపై ఎంఓయూలు జరిగాయంటూ జరుగుతున్న ప్రచారమంతా హంబక్ అని కొట్టిపారేశారు. గత పదేళ్లలో 5 లక్షల కోట్ల రూపాయలకుపైగా పెట్టబడులు రాబోతున్నాయని అవగాహన ఒప్పందాలు చేసుకున్నారని, ఆచరణలో మాత్రం పదో వంతు కూడా రాలేదని ఎద్దేవా చేశారు. "రాష్ట్ర ప్రభుత్వానికి ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్నా 2014 నుండి నేటి వరకు దావోస్ పెట్టుబడులకు సంబంధించి ఎంత మొత్తంలో ఎంఓయూలు జరిగాయి? ఎంత మందికి ఉద్యోగాలిస్తామన్నారు. ఆచరణలో ఎన్ని పెట్టబడులు వచ్చాయి? ఎంత మందికి ఉద్యోగాలు ఇచ్చారో శ్వేత పత్రం విడుదల చేయాలి" అని సవాల్ విసిరారు. కరీంనగర్ లోని ఎస్ బీఎస్ ఫంక్షన్ హాలులో నిర్వహించిన కార్యక్రమంలో మేయర్ సునీల్ రావుతోపాటు ఇద్దరు కార్పొరేటర్లు, వందలాది మంది బీఆర్ఎస్ నాయకులు బండి సంజయ్ సమక్షంలో బీఆర్ఎస్ లో చేరారు. వారందరినీ బీజేపీలో సాదరంగా ఆహ్వానిస్తూ బండి సంజయ్ కాషాయ కండువా కప్పారు. అనంతరం వారిని ఉద్దేశించి ప్రసంగించారు. ఏమన్నారంటే.... నరేంద్రమోదీ నాయకత్వంపై నమ్మకంతో, పార్టీ సిద్ధాంతాలు నమ్మి బీజేపీలో చేరుతున్న కరీంనగర్ మేయర్ సునీల్ రావు, కార్పొరేటర్లు స్వప్న, శ్రీదేవిలకు సాదర స్వాగతం. బీజేపీలో మీ చేరిక వందకు వంద శాతం ఉపయోగపడుతుంది. బీజేపీలో చేరుతామని చాలా మంది వస్తున్నారు... కరీంనగర్ అభివృద్ధికి నిధులు తెచ్చిందెవరో నిన్నటి కేంద్ర మంత్రి రాకతో ప్రజలకు తేటతెల్లమైంది. ఇకపై ఎప్పుడు ఎన్నికలు జరిగినా కరీంనగర్ కార్పొరేషన్ బీజేపీదే. కేంద్రం నుండి నిధులు తెచ్చినా గత 10 ఏళ్లుగా ఏనాడూ బీఆర్ఎస్ నన్ను పిలవలేదు. స్మార్ట్ సిటీ పైసలు రాకుండా నేను కొట్లాడి తెస్తే. నన్ను పిలవకుండా బీఆర్ఎస్ నేతలు కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించారు. స్మార్ట్ సిటీ నిధులను దారి మళ్లిస్తే నేను కొట్లాడితేనే ఆ నిధులను కేసీఆర్ మంజూరు చేశారు. ఇంత కష్టపడ్డా నన్ను ఏనాడూ ప్రభుత్వ కార్యక్రమాలకు పిలవకుండా ఇబ్బంది పెట్టారు.

## ప్రజా పాలనలో ప్రతీ ఇంటికి సంక్షేమ పథకాలు





- అధైర్య పడకండి అర్హులందరికీ సంక్షేమ ఫలాలు
- 10 ఏళ్లలో టిఆర్ఎస్ చేసింది ఏమీ లేదు
- నేటి నుండి నాలుగు సంక్షేమ పథకాలు ప్రారంభం
- ప్రజల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ నేతలు పని చేయాలి
- కౌశిక్ రెడ్డి ఎమ్మెల్యే వా వీధి రౌడీ వా?
- త్వరలో జమ్మికుంట మార్కెట్ కమిటీ ప్రమాణస్వీకారం
- కాంగ్రెస్ కౌన్సిలర్ల సన్మానంలో ప్రణవ్

**జమ్మికుంట, జనవరి 25 (నినాదం న్యూస్):** గత నాలుగు రోజుల నుండి నిర్వహిస్తున్న గ్రామ సభలలో ప్రజలు నుండి వచ్చిన ప్రతి దరఖాస్తును పరిశీలించి అర్హులైన ప్రతి లబ్ధిదారునికి ప్రభుత్వ పథకాలు అందేలాగా చూస్తామని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు.శనివారం రోజున జమ్మికుంట పట్టణంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో కౌన్సిలర్లుగా ఐదు సంవత్సరాలు పదవి కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా కాంగ్రెస్ కౌన్సిలర్లను ఘనంగా సన్మానించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ పదవీ లేకపోయినా ప్రజాక్షేత్రంలో ఉండి ప్రజా సమస్యలపై పోరాడాలని సూచించారు.ప్రజా ప్రభుత్వంలో ప్రజలు తమ సమస్యలు చెప్పుకునేందుకే గ్రామ సభలు నిర్వహించామని,ఇది నిరంతర ప్రక్రియ అని అన్నారు.ఇలాంటి మంచి కార్యక్రమాలు చూసి ఓర్వలేని స్థానిక ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు.పదేళ్లపాటు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం,నాయకులు ఒక్కరోజు కూడా ఇలాంటి గ్రామసభలు గ్రామాల్లో నిర్వహించలేదని,నిర్వహించకపోగా తమ ప్రభుత్వం చేస్తున్న మంచిని ఓర్వలేకనే చిల్లర ఆరోపణలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.మూడేళ్ల పాటు ఎమ్మెల్సీగా,ప్రభుత్వ విప్ గా ఉన్న కౌశిక్ రెడ్డి హుజురాబాద్ ప్రాంతంలో ఏ ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఇల్లు అర్హులైన పేద ప్రజలకు ఇచ్చాడా అని ప్రశ్నించారు.ప్రజలు ఎవరు అధర్యపడవద్దని అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి ప్రభుత్వ పథకాలు అందేలాగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.స్థానిక ఎమ్మెల్యే వీధి రౌడీ లాగా ప్రవర్తించి హుజురాబాద్ పరువు తీస్తున్నాడని,ఇకపై కాంగ్రెస్ కార్యకర్తల జోలికి వస్తే ఊరుకునేదే లేదని తీవ్రంగా హెచ్చరించారు.మరోవైపు గ్రామ సభల్లో ప్రజలే ఎమ్మెల్యేను స్వచ్ఛందంగా అడ్డుకుంటున్నారని అన్నారు.అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం మార్కెట్,దేవాలయాల అభివృద్ధికి కట్టుబడి ఉందని త్వరలోనే జమ్మికుంట మార్కెట్ చైర్మన్ పదవి స్వీకరణ కార్యక్రమం ఉంటుందని అన్నారు.

## ఐదు సంవత్సరాల సేవలు అభినందనీయం

- పదవులు శాశ్వతం కాదు ప్రజలే ముఖ్యం
- మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగురాలి
- కాంగ్రెస్ కౌన్సిలర్ల సన్మాన కార్యక్రమంలో ప్రణవ్



**జమ్మికుంట, జనవరి 25 (నినాదం న్యూస్):** గత ఐదు సంవత్సరాలు ప్రజల చేత ఎన్నుకోబడి ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పనిచేసిన ప్రతి మున్సిపల్ కౌన్సిలర్ కు శుభాకాంక్షలు తెలిపిన హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ప్రణవ్. శనివారం పట్టణంలోని వినాయక గార్డెన్ ఫంక్షన్ హాల్ లో పదవి కాలం పూర్తి చేసుకున్న కౌన్సిలర్ల ను ప్రణవ్ సన్మానించి సత్కరించారు. ఈ సందర్భంగా ప్రణవ్ మాట్లాడుతూ, నాయకులకు పదవులు ముఖ్యం కాదని ప్రజలే ముఖ్యమని అధికారం లేకున్నా ప్రజాక్షేత్రంలో ఉండి ప్రజల సమస్యలు పరిష్కరించాలని ఆయన వారికి సూచించారు. రాబోయే రోజుల్లో జమ్మికుంట మున్సిపాలిటీ పై కాంగ్రెస్ జెండా ఎగరాలని ఇప్పటినుండే పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్లాలని ఆయన సూచించారు. కలిసికట్టుగా ఉంటే సాధించలేనిది ఏమీ ఉండదని ప్రజల చూపు కాంగ్రెస్ వైపే ఉందని ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా వారికి దగ్గరగా ఉండి వారి సమస్యలను పరిష్కరించాలని ఆయన తెలిపారు. అనంతరం ఒక్కొక్క కౌన్సిలర్ ను సన్మానించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట మున్సిపల్ వైస్ చైర్మన్ దేశిని స్వప్నకోటి కౌన్సిలర్లు పొన్నగంటి మల్లయ్య పొన్నగంటి సారంగం బొంగోని వీరన్న కుతాడి రాజయ్య పిట్టల శ్వేతా రమేష్ ఎలగందుల స్వరూప శ్రీహరి గుల్లి పూలమ్మ మొగిలయ్య బిట్ల కళావతి మోహన్ దిద్ది రాము రావికంటి రాజకుమార్ పొనగంటి రాము మారేపల్లి బిక్షపతి మేడిపల్లి రవీందర్ తో పాటు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సుంకరి రమేష్ మహిళా అధ్యక్షురాలు పూదరి రేణుకా శివకుమార్ గౌడ్ మండలాధ్యక్షుడు వీరమనేని పరశురాం తదితరులు పాల్గొన్నారు.

## ప్రొటోకాల్ అంశంలో అధికారుల నిర్లక్ష్యం సరికాదు

- ఉనికిని చాటుకునేందుకు బిఆర్ఎస్, బిజెపి ప్రభుత్వాన్ని బద్నామ్ చేస్తున్నవి
- ఎంపీగా ఉన్నప్పుడు బండి సంజయ్ కి అభివృద్ధి గుర్తుకు రాలేదు
- సుడా చైర్మన్ కోమిటి రెడ్డి నరేందర్ రెడ్డి



**కరీంనగర్, జనవరి 25(నినాదం న్యూస్):** జండాలు పక్కకు పెడుదాం అభివృద్ధి జండా పడుదాం అన్న కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్, కరీంనగర్ నగర ప్రజలను తప్పుదోవ తెరలేపాడని శాతవాహన అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్, నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ఆరోపించారు. శనివారం నగరంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నరేందర్ రెడ్డి బిజెపి, బిఆర్ఎస్ పార్టీలపై ఫైర్ అయ్యారు. హౌసింగ్ బోర్డ్ కాలనీలో శుక్రవారం నిర్వహించిన అభివృద్ధి సభలో జెండాలను పక్కనపెట్టి అభివృద్ధి ఎజెండాగా పనిచేస్తామని చెప్పిన సంజయ్, బిజెపి ఎన్నికల ప్రచార సభ మాదిరిగా నగరంలో ఫ్లెక్సీలు కట్టి, హోర్డింగులతో నింపడమే నిదర్శనం అన్నారు. ఎంపీగా ఉన్నప్పుడు బండి సంజయ్ కి అభివృద్ధి గుర్తుకు రాలేదని స్థానిక ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని అకస్మాత్తుగా నగర ప్రజలపై సవతి తల్లి ప్రేమను మొలకపోసినట్టు ఇప్పుడు అకస్మాత్తుగా జ్ఞానోదయం కలగడం హాస్యాస్పదమన్నారు. సభ సక్సెస్ అయిన, సంజయ్ సఫలం కాలేదని చెప్పారు. సుమారు 800 కోట్ల రూపాయలతో స్మార్ట్ సిటీ అభివృద్ధి పనులు జరగగా ఇందులో కేంద్రం వాటా 50% రాష్ట్ర ప్రభుత్వ వాటా 50 శాతం ఉంటుందని కేవలం కేంద్ర ప్రభుత్వ నిధులతోనే స్మార్ట్ సిటీ అభివృద్ధి జరిగి నట్టు ప్రజలను కేంద్రమంత్రిగా ఉన్న బండి సంజయ్ మభ్యపెట్టడం సిగ్గుచేటు అన్నారు. కేంద్ర మంత్రిగా ఉన్న సంజయ్ కి ఇప్పటికే నా చిత్తశుద్ధి ఉంటే ఒక్క పనైనా కరెక్ట్ గా చేసి పూర్తి చేయాలని సవాల్ విసిరారు. 800 కోట్లలో 400 కోట్లు రాష్ట్ర ప్రభుత్వ భాగస్వామ్య వాటా లేదా అని ప్రశ్నించారు. మొన్నటికి మొన్న స్మార్ట్ సిటీ పనులను వేగవంతం చేయడంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం తన వాటాగా డబ్బులను విడుదల చేసిన విషయాన్ని నరేందర్ రెడ్డి గుర్తు చేశారు. గుండటి శ్రీనివాస్ రెడ్డి, మామిడి సత్యనారాయణ రెడ్డి,నర్సి రెడ్డి,తమ్మిడి ఎర్రా,కుర్ర పోచయ,కీర్తి కుమార్,కొట్టె ప్రభాకర్,అజయ్,మసుమ్, ఖలీల్,భారీ, బషీర్, సాయిరాం, అస్తపురం తిరుమల, ఊరడి లత,షబానా, రజిత రెడ్డి,జ్యోతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మేయర్ సునీల్ రావు రూపంలో బిఆర్ఎస్ పార్టీకి పట్టిన శని వదిలింది


- హరిప్రసాద్ బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు



**కరీంనగర్, జనవరి 25 (నినాదం న్యూస్ ):** మేయర్ సునీల్ రావు బిఆర్ఎస్ పార్టీని వదలి బిజెపి లో చేరడం ద్వారా కరీంనగర్ బిఆర్ఎస్ పార్టీకి పట్టిన శని వదిలిందని ఈ రోజు జరిగిన విలేకరుల సమావేశంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు హరిప్రసాద్ అన్నారు.కాంగ్రెస్ పార్టీలో రాజకీయంగా ఎదిగి అక్కడ కూడ మోసం చేసి బిఆర్ఎస్ పార్టీ చేరిన సునీల్ రావును మాజీ మంత్రివర్యులు, ఎమ్మెల్యే గంగుల కమలాకర్, మాజీ పార్లమెంట్ సభ్యులు ఎంపీ బోయినిపల్లి వినోద్ కుమార్, మాజీ మేయర్ సర్దార్ రవీందర్ సింగ్ వద్ద నమ్మకంగా ఉండి పదవులు పొంది పదవీకాలం ముగియగానే నిన్నటికదా బిజెపిని తిట్టిన సునీల్ రావు తన పదవీకాలం ముగియగానే తన మీద ఉన్న కేసుల భయంతో బిజెపిలో చేరుతున్నారు.సునీల్ రావు బిజెపిలో నేడు అధికారికంగా మాత్రమే ఈరోజు చేరుతున్నాడు కానీ వారు గత పార్లమెంట్ ఎన్నికల సమయంలోనే సునీల్ రావు బిజెపి పార్టీ ఎంపి అభ్యర్థి అయిన బండి సంజయ్ తో చీకటి ఒప్పందం చేసుకుని సునీల్ రావును మేయర్ స్థానంలో కూర్చోబెట్టిన బోయినపల్లి వినోద్ కుమార్ నే వెన్నుపోటు పొడిచిన చరిత్ర సునీల్ రావుకే దక్కింది ఉసరవెల్లి కూడ సిగ్గు పడే విధంగా ప్రొద్దు తిరుగుడు పువ్వును కూడ మించిపోయి తన స్వలాభం కోసం అధికారం ఎక్కడ ఉండే అక్కడ వలిపోయే సునీల్ రావు బిజెపిలో కూడ ఎక్కువ కాలం ఉండదు అయిన రాజకీయ చరిత్రనే వెన్నుపోటులతో మొదలైంది జగపతిరావు దగ్గర నుండి మొదలు పెడితే వినోద్ కుమార్ వరకు ఒక డజను మంది నాయకులను వెన్నుపోటు పొడిచిన చరిత్ర సునీల్ రావు కు ఉంది.గత అసెంబ్లీ ఎన్నికలలో గంగుల కమలాకర్ ను కూడ స్నేహితుడు అనికూడ చూడకుండా అసెంబ్లీ ఎన్నికలలో ఓడించటానికి ప్రయత్నం చేసిన చరిత్ర సునీల్ రావుదే. ఇప్పుడు మాత్రం బిఆర్ఎస్ పార్టీలో ప్రతి నాయకుడు, పార్టీ కార్యకర్తలు చాలా సంతోషంగా ఉన్నారు ఎందుకంటే ఈరోజు కరీంనగర్ లో బిఆర్ఎస్ పార్టీకి పట్టిన శని వదిలిందని వారు సంబరాలు చేసుకునే పరిస్థితి వచ్చిందని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గుంజపడుగు హరిప్రసాద్ అన్నారు.

## ఆమ్ ఆద్మీ, బిజెపి కుమ్మక్కై ఢిల్లీ ప్రజలను మోసం చేస్తున్నాయి


- కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి రోహిత్ చౌదరిని గెలిపించండి
- ఢిల్లీలో వెలిచాల రాజేందర్ రావు గడప గడపకు ఎన్నికల ప్రచారం



**కరీంనగర్,జనవరి 25(నినాదం న్యూస్ ):** ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జ్ వెలిచాల రాజేందర్ రావు రెండో రోజు శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. నాంగ్లోయ్ జాట్ నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి రోహిత్ చౌదరికి మద్దతుగా లక్ష్మీ పార్క్, ఎఫ్ హెచ్ బ్లాక్ లో ఇంటింటికీ, గడపగడపకు వెళ్లి ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా వెలిచాల రాజేందర్ రావు మాట్లాడుతూ నిత్యం ప్రజల్లో ఉండి సమస్యల పరిష్కారానికి కృషి చేసే రోహిత్ చౌదరిని భారీ మెజార్టీతో గెలిపించాలని స్థానికులకు వెలిచాల విజ్ఞప్తి చేశారు. బీజేపీ, ఆమ్ ఆద్మీ పార్టీ విధానాల వల్ల విధ్వంసమైన ఢిల్లీ పునరుజ్జీవం కోసం కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టాలని కోరారు. ఆ రెండు పార్టీలు కలిసి ఢిల్లీ ప్రజలను మోసం చేస్తున్నాయని పేర్కొన్నారు. ఒకరికొకరు పరస్పర సహకారంతోనే ఆ రెండు పార్టీలు పనిచేస్తున్నాయని ఓటర్లకు వివరించారు. కాంగ్రెస్ పార్టీతోనే దేశ భవిష్యత్తు మెరుగ్గా ఉంటుందని ఈసారి కాంగ్రెస్ కు అవకాశం ఇవ్వాలని అభ్యర్థించారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలను విజయవంతంగా అమలు చేస్తున్నదని, ఢిల్లీ గడ్డపై కూడా కాంగ్రెస్ జెండా ఎగరవేస్తే ఇక్కడ కూడా గ్యారంటీలు అమలు అవుతాయని భరోసా కల్పించారు. ప్రధానంగా స్ట్రీట్ వెండర్స్, బస్తీలు, వివిధ మార్కెట్లలో వెలిచాల రాజేందర్ రావ్ ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే ఢిల్లీ మరింత అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. దేశంలో అభివృద్ధికి బాటలు వేసిందే కాంగ్రెస్ పార్టీ అని చెప్పారు. ఇందుకు రోహిత్ చౌదరిని ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. వెలిచాల రాజేందర్ రావు వెంట పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, యువకులు ఉన్నారు.

# రోజూ ఈ గింజలు తింటే కొవ్వు ఐస్‌లా కరిగిపోతుంది తెలుసా..?

ఈ మధ్య కాలంలో చాలామంది హై కొలెస్ట్రాల్ సమస్యను ఎదుర్కొంటున్నారు. రక్తంలో కొవ్వు సమస్యతో బాధపడుతున్నారు. మారిన జీవన విధానం ఆహారపు అలవాట్లే ఇందుకు కారణమని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. అధిక కొలెస్ట్రాల్ కారణంగా గుండె జబ్బుల బారినపడే ప్రమాదం ఉంది. కొలెస్ట్రాల్ తగ్గడానికి కొన్ని రకాల గింజలు మేలు చేస్తాయి. వాటిలో ఫైబర్‌తోపాటు మన శరీరానికి అవసరమయ్యే ఎన్నో పోషకాలు ఉంటాయి. ఆ గింజలను ఆహారంగా తీసుకోవడంవల్ల కొవ్వు సమస్య నుంచి ఈజీగా బయటపడొచ్చు. మరి ఆ గింజలు ఏమిటో ఇప్పుడు తెలుసుకుందాం. అవిసె గింజలు గుండె ఆరోగ్యానికి చాలా మేలు చేస్తాయి. వీటినే లిన్ సీడ్స్ అని కూడా అంటారు. ఈ గింజల్లో ఒమెగా-3 ఫ్యాటీ యాసిడ్స్ ఎక్కువగా ఉంటాయి. గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో ఇవి తోడ్పడతాయి. కొలెస్ట్రాల్ సమస్యను తగ్గించడంలో చియా విత్తనాలు కూడా దోహదపడతాయి. వీటిలో కూడా ఒమెగా-3 ఫ్యాటీ యాసిడ్స్, యాంటీ ఆక్సిడెంట్స్ పుష్కలంగా ఉంటాయి. చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించి గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో ఇవి దోహదపడతాయి.




అదేవిధంగా జనపనార విత్తనాలను తీసుకోవడంవల్ల కూడా మంచి ఫలితం ఉంటుంది. వీటిలో ప్రోటీన్‌తోపాటు గామా లినోలెనిక్ యాసిడ్ ఉంటుంది. కొలెస్ట్రాల్‌ను తగ్గించి గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో ఇవి చక్కగా పనిచేస్తాయి. గుమ్మడి గింజలు కూడా కొవ్వును తగ్గించడంలో బాగా పనిచేస్తాయి. ఈ గింజల్లో ఒమెగా-6 ఫ్యాటీ యాసిడ్స్, మోనో శాచురేటెడ్ కొవ్వులు ఉంటాయి. నువ్వులకు కూడా కొవ్వును తగ్గించే గుణం ఉంది. వీటిలో యాంటీ ఇన్ ఫ్లామేటరీ లక్షణాలు పుష్కలంగా ఉంటాయి. కడుపులో మంటను తగ్గించడంలో, కొవ్వును కరిగించడంలో ఇవి సాయపడతాయి. రక్తంలో కొవ్వు సమస్యతో బాధపడేవారు పొద్దుతిరుగుడు గింజలను తీసుకోవడంవల్ల కూడా మంచి ఫలితం ఉంటుంది. వీటిలో విటమిన్ 'ఇ' తోపాటు మోనో శాచురేటెడ్ కొవ్వులు ఉంటాయి. గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గించడంలో ఇవి సాయపడతాయి. నల్ల నువ్వులను తీసుకోవడం వల్ల కూడా చెడు కొవ్వు తగ్గుతుంది. వీటితో రోగనిరోధక శక్తి పెరగడంతో పాటు క్యాన్సర్ ముప్పు కూడా తగ్గుతుంది.

అవని

## పచ్చి బఠానీలను రోజూ ఒక కప్పు
# ఉడకబెట్టి తినండి..


**ఏం జరుగుతుందో తెలుసా..?**

ఏ పచ్చి బఠానీలు అంటే చాలా మందికి ఇష్టంగానే ఉంటుంది. వీటిని ఉడకబెట్టి లేదా వేయించుకుని తింటుంటారు. ఇలా తింటే ఇవి ఎంతో రుచిగా ఉంటాయి. ఇక అనేక రకాల మసాలా వంటకాలు, రైస్ వంటకాల్లోనూ పచ్చి బఠానీలను వేస్తుంటారు. పచ్చి బఠానీలతో చేసే కూరలు చాలా రుచిగా ఉంటాయి. అయితే పచ్చి బఠానీల్లో వాస్తవానికి ఎన్నో పోషకాలు ఉంటాయి. ముఖ్యంగా మన శరీరానికి ఉపయోగపడే అనేక రకాల విటమిన్లు, మినరల్స్‌తోపాటు ఫైబర్ కూడా సమృద్ధిగా లభిస్తుంది. ఈ క్రమంలోనే పచ్చి బఠానీలను తినడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. వీటిని రోజూ ఒక కప్పు మోతాదులో ఉడకబెట్టి తింటే ఎన్నో లాభాలు కలుగుతాయని పోషకాహార నిపుణులు చెబుతున్నారు.



**అధిక బరువు తగ్గుతారు..**

పచ్చి బఠానీల్లో అనేక పోషకాలు ఉంటాయి. అనేక విటమిన్లు, మినరల్స్ ఉంటాయి. ఇవి మన శరీరానికి శక్తిని, పోషణను అందిస్తాయి. వీటిని ఏ ఆహారంలో అయినా సరే కలిపి తినవచ్చు. లేదా ఉడకబెట్టి నేరుగానే తినవచ్చు. ఒక కప్పు పచ్చి బఠానీలను తినడం వల్ల సుమారుగా 50 నుంచి 60 క్యాలరీలు మాత్రమే లభిస్తాయి. అలాగే ఎక్కువ సేపు ఉన్నా కడుపు నిండిన భావనతో ఉంటారు. అంతగా ఆకలి వేయదు. దీంతో ఆహారం తక్కువగా తింటారు.



ఫలితంగా ఇది బరువు తగ్గేందుకు సహాయం పడుతుంది. కనుక అధిక బరువు ఉన్నవారు బరువు తగ్గాలని చూస్తుంటే వీటిని కచ్చితంగా ఆహారంలో భాగం చేసుకుంటే ఫలితం ఉంటుంది. పచ్చి బఠానీలను తింటుంటే ప్రోటీన్లు సమృద్ధిగా లభిస్తాయి. నాన్ వెజ్ తినలేని వారికి ఇవి మంచి ప్రోటీన్లను అందిస్తాయి. ఒక కప్పు పచ్చి బఠానీలను తింటే సుమారుగా 30 గ్రాముల మేర ప్రోటీన్లను పొందవచ్చు. దీంతో శక్తి లభిస్తుంది. కండరాలు ఉత్తేజం అవుతాయి.

**ఎముకల బలానికి..**

పచ్చి బఠానీల్లో క్యాల్షియం కూడా ఎక్కువగానే ఉంటుంది. ఒక కప్పు పచ్చి బఠానీలను తింటే సుమారుగా 20 మిల్లీగ్రాముల మేర క్యాల్షియం లభిస్తుంది. ఇది ఎముకలను దృఢంగా, ఆరోగ్యంగా ఉంచుతుంది. పచ్చి బఠానీలను ఒక కప్పు మోతాదులో తింటే ఐరన్ 5 మిల్లీగ్రాముల మేర లభిస్తుంది. ఇది రక్తం తయారయ్యేలా చేస్తుంది. దీంతో రక్తహీనత తగ్గుతుంది. వీటిని తింటే ఫైబర్ సమృద్ధిగా లభిస్తుంది. ఒక కప్పు మోతాదులో వీటిని సేవిస్తే సుమారుగా 10 నుంచి 15 గ్రాముల మేర ఫైబర్ లభిస్తుంది. ఇది జీర్ణ వ్యవస్థ పనితీరును మెరుగు పరుస్తుంది. అజీర్తి, గ్యాస్, మలబద్దకం సమస్య నుంచి ఉపశమనం అందిస్తుంది. అలాగే బరువు తగ్గేందుకు కూడా ఈ ఫైబర్ ఎంతగానో సహాయ పడుతుంది.

**విటమిన్ ఎ..**

పచ్చి బఠానీలను ఒక కప్పు మోతాదులో తింటే మనకు రోజుకు కావల్సిన విటమిన్ ఎలో 4 శాతం వరకు లభిస్తుంది. అదే విటమిన్ కె అయితే 20 శాతం, విటమిన్ సి 15 శాతం, మాంగనీస్ 20 శాతం మేర లభిస్తాయి. పచ్చి బఠానీల్లో ఉండే విటమిన్ ఎ కంటి చూపును మెరుగు పరుస్తుంది. వీటిల్లోని విటమిన్ కె ఎముకలను బలంగా ఉంచడంతోపాటు గాయాలు అయినప్పుడు రక్తం త్వరగా గడ్డ కట్టేలా చేస్తుంది. దీంతో తీవ్ర రక్త స్రావం అవకుండా జాగ్రత్త పడవచ్చు. వీటిల్లో ఉండే విటమిన్ సి చర్మాన్ని సంరక్షించడంతోపాటు రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. దీంతో వ్యాధుల నుంచి రక్షణ లభిస్తుంది. ఇలా పచ్చి బఠానీలను తరచూ ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల ఎన్నో అద్భుతమైన ప్రయోజనాలను పొందవచ్చు.

## గోరు చిక్కుడును లైట్ తీసుకోకండి..
## వీటితో కలిగే లాభాలు తెలిస్తే ఆశ్చర్యపోతారు..!

మనం రోజూ అనేక కూరగాయలను తింటుంటాం. మాంసాహారం కన్నా శాకాహారం తినేవారే ఎక్కువ కాలం జీవించవచ్చని సైంటిస్టుల అధ్యయనాలు సైతం చెబుతున్నాయి. అందుకనే చాలా మంది మాంసాహారం వదిలి శాకాహారులుగా మారిపోతున్నారు. అయితే మనకు అందుబాటులో ఉన్న కూరగాయలను తింటే భిన్న రకాల ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. అయితే కొన్ని రకాల కూరగాయలను చాలా మంది చూసీ చూడనట్లు వ్యవహరిస్తుంటారు. వాస్తవానికి అలాంటి కూరగాయల్లోనే అనేక ఔషధ గుణాలు ఉంటాయి. అలాంటి కూరగాయల్లో గోరు చిక్కుడు కూడా ఒకటి. వీటిని ప్రాంతాలను బట్టి రకరకాల పేర్లతో పిలుస్తుంటారు. అయితే గోరు చిక్కుడు మనకు అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. వీటిల్లో అనేక పోషకాలు ఉంటాయి. గోరు చిక్కుడును ఆహారంలో భాగం చేసుకుంటే అనేక లాభాలను పొందవచ్చని పోషకాహార నిపుణులు సైతం చెబుతున్నారు.

**పోషణ, శక్తి..**

గోరుచిక్కుడులో కార్బొహైడ్రేట్లు తక్కువగా ఉంటాయి. క్యాలరీలు కూడా తక్కువగానే లభిస్తాయి. అందువల్ల బరువు తగ్గాలనుకునే వారికి ఇవి బెస్ట్ ఆప్షన్ అని చెప్పవచ్చు.



తరచూ గోరు చిక్కుడును ఆహారంలో భాగం చేసుకుంటే అధిక బరువును చాలా సులభంగా తగ్గించుకోవచ్చు. గోరు చిక్కుడులో ప్రోటీన్లు, కొవ్వు, క్యాల్షియం, ఫాస్ఫరస్, విటమిన్లు ఎ, సి, కె సమృద్ధిగా ఉంటాయి. ఇవి మనకు పోషణను, శక్తిని అందిస్తాయి. దీంతో రోగాలు రాకుండా ఉంటాయి. గోరు చిక్కుడును తరచూ ఆహారంలో భాగం చేసుకుంటే అనేక పోషకాలను పొందవచ్చు. దీంతో పోషకాహార లోపం తలెత్తకుండా ఉంటుంది.

**రక్తం గడ్డ కట్టదు..**

రక్తంలో చిక్కదనం పెరిగితే రక్తనాళాల్లో రక్తం గడ్డ కడుతుంది. ఈ పరిస్థితిని డీప్ వీన్ థ్రాంబోసిస్ (డీవీటీ) అంటారు. అయితే ఈ సమస్య ఉన్నవారికి గుండె పోటు వచ్చే చాన్స్ ఎక్కువగా ఉంటుంది. కానీ గోరు చిక్కుడును ఆహారంలో భాగం చేసుకుంటే ఔషధంలా పనిచేస్తుంది. ఇది రక్తం పలుచగా అయ్యేలా చేస్తుంది. దీంతో రక్తనాళాల్లో రక్తం గడ్డ కట్టదు. ఫలితంగా హార్ట్ ఎటాక్ రాకుండా చూసుకోవచ్చు. అలాగే రక్త నాళాల్లోని కొవ్వును కరిగించడంలోనూ గోరు చిక్కుడు అద్భుతంగా పనిచేస్తుంది. కనుక వీటిని తరచూ తినుటుండాలి. ఇక వీటిని తింటే ఫైబర్ సమృద్ధిగా లభిస్తుంది. ఇది జీర్ణ వ్యవస్థ పనితీరును మెరుగు పరుస్తుంది. దీంతో మలబద్దకం నుంచి ఉపశమనం లభిస్తుంది. రోజూ సుఖ విరేచనం అవుతుంది.

**కొలెస్ట్రాల్, షుగర్‌కు చెక్..**

గోరు చిక్కుడులో ఉండే ఫైబర్ జీర్ణ సమస్యలను తగ్గిస్తుంది. తిన్న ఆహారం సరిగ్గా జీర్ణం అయ్యేలా చేస్తుంది. దీంతో అజీర్తి నుంచి బయట పడవచ్చు. అలాగే గ్యాస్, అసిడిటీ కూడా తగ్గుతాయి. వీటిని తింటే గర్భిణీలకు కావల్సిన పోషకాలు లభిస్తాయి. దీంతో శిశువు ఆరోగ్యంగా పెరుగుతుంది. పుట్టుక లోపాలు రాకుండా చూసుకోవచ్చు. అలాగే గోరు చిక్కుడును తింటే కొలెస్ట్రాల్, షుగర్ లెవల్స్‌ను అదుపులో ఉంచుకోవచ్చు. దీంతో గుండె ఆరోగ్యంగా ఉంటుంది. గుండె పనితీరు మెరుగు పడుతుంది. హార్ట్ ఎటాక్ రాకుండా గుండెను రక్షించుకోవచ్చు. గోరు చిక్కుడులో క్యాల్షియం సమృద్ధిగా ఉంటుంది. కనుక విరిగిన ఎముకలు అతుక్కుంటున్న వారు తరచూ వీటిని తింటే ఎముకలు త్వరగా అతుక్కుంటాయి. ఇలా గోరు చిక్కుడుతో అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. కనుక వీటిని తరచూ తప్పక తింటుండాలి.

నినాదం మార్కెట్ NINADAM MARKET

## కేవలం రూ.5000 ఆదా చేస్తే
# రూ.8 లక్షలు పొందవచ్చు..

- **అద్భుతమైన స్కీమ్!**

పోస్టాఫీసులలో రకరకాల పథకలు అందుబాటులో ఉన్నాయి. ఒకప్పుడు కేవలం ఉత్తరాలకే పరిమితమైన పోస్టాఫీసులు.. ఇప్పుడు ప్రజలకు మంచి రాబడి అందించే పథకాలను ప్రవేశపెడుతున్నాయి. పోస్టల్ శాఖలో ప్రవేశపెడుతున్న పథకాల్లో రికరింగ్ డిపాజిట్ స్కీమ్ ఒకటి. ఇందులో మంచి రాబడి పొందవచ్చు. ప్రతి ఒక్కరూ తమ ఆదాయంలో కొంత మొత్తాన్ని పొదుపు చేయాలని కోరుకుంటారు. వారు అద్భుతమైన రాబడిని పొందుతూ తమ డబ్బు సురక్షితంగా ఉన్న ప్రదేశాలలో పెట్టుబడి పెట్టాలని కోరుకుంటారు. ఈ విషయంలో పోస్టాఫీసు సూక్ష్మ పొదుపు పథకాలు బాగా ప్రాచుర్యం పొందాయి. ఇందులో పోస్ట్ ఆఫీస్ రికరింగ్ డిపాజిట్ ఒకటి. ఇందులో మీరు నెలకు రూ. 5000 మాత్రమే పెట్టుబడి పెట్టడం ద్వారా పెద్ద మొత్తంలో రూ. 8 లక్షల వరకు సేకరించవచ్చు. విశేషమేమిటంటే, ఈ పథకంలో పెట్టుబడి కోసం రుణాలు కూడా సులభంగా అందుబాటులో ఉంటాయి. గత సంవత్సరం, 2023లో, పోస్ట్ ఆఫీస్ రికరింగ్ డిపాజిట్ స్కీమ్ వడ్డీ రేట్లను పెంచడం ద్వారా ప్రభుత్వం పెట్టుబడిదారులకు ప్రత్యేక బహుమతిని ఇచ్చింది. కొత్త వడ్డీ రేటు అక్టోబర్-డిసెంబర్ మూడు నెలలకు వర్తిస్తుంది ఈ పథకంలో పెట్టుబడిపై వడ్డీ రేటు 6.7 శాతంగా ఉంది. ప్రభుత్వం ప్రతి మూడు నెలలకోసారి పోస్టాఫీసు మైక్రో సేవింగ్స్ స్కీమ్‌పై వడ్డీ రేట్లను సవరిస్తుంది. ఈ పథకం చివరిసారిగా సెప్టెంబర్ 29న సవరించబడింది. పోస్ట్ ఆఫీస్‌లో పెట్టుబడి, వడ్డీని లెక్కించడం ద్వారా భారీ మొత్తంలో రాబడి పొందవచ్చు. ఈ పథకం కింద నెలకు రూ. 5,000 జమ చేయడం ద్వారా మీరు రూ. 8 లక్షల వరకు పొందవచ్చు. ఈ స్కీమ్ మెచ్యూరిటీ తర్వాత, మీరు నెలకు రూ. 5,000 పెట్టుబడి పెట్టవచ్చు. మీరు మొత్తం 3 లక్షలు డిపాజిట్ చేస్తారు. 6.7 శాతం చొప్పున 56,830. అంటే మొత్తంగా ఐదేళ్లలో మీ మూలధనం రూ.3,56,830 అవుతుంది. ఈ ఆర్డీ ఖాతాను మరో ఐదేళ్లు పొడిగించుకోవచ్చు. తదుపరి ఐదు సంవత్సరాలకు పొడిగిస్తే 10 సంవత్సరాలలో మీ డిపాజిట్ రూ. 6,00,0 అదనంగా, డిపాజిట్‌పై వడ్డీ 6.7 శాతం చొప్పున రూ.2,54,272 అవుతుంది. ఈ లెక్కన, 10 సంవత్సరాలలో డిపాజిట్ చేసిన మీ మొత్తం మూలధనం రూ. 8,54,272. పెట్టుబడిదారులు 3 సంవత్సరాల తర్వాత ప్రీ-మెచ్యూర్ టెర్మినేషన్ పొందవచ్చు. ఇది రుణ సౌకర్యాలను కూడా అందిస్తుంది. ఖాతా ఒక సంవత్సరం పాటు యాక్టివ్‌గా ఉన్న తర్వాత, డిపాజిట్ మొత్తంలో 50 వరకు రుణం తీసుకోవచ్చు. అయితే, డిపాజిట్‌పై వడ్డీ రేటు కంటే రుణాలపై వడ్డీ రేటు 2 శాతం ఎక్కువగా ఉంటుందని గుర్తుంచుకోండి. 50 శాతం వరకు రుణాలు: మీరు సమీపంలోని ఏదైనా పోస్టాఫీసును సందర్శించడం ద్వారా పోస్ట్ ఆఫీస్ రికరింగ్ డిపాజిట్‌లో పథకంలో ఖాతాను తెరవవచ్చు. ఆర్డీ పదవీకాలం ఐదేళ్లు. అయితే, మీరు గడువు తేదీకి ముందే ఖాతాను మూసివేయాలనుకుంటే ఈ సేవింగ్స్ స్కీమ్‌లో కూడా ఈ సౌకర్యం అందుబాటులో ఉంది. పెట్టుబడిదారులు 3 సంవత్సరాల తర్వాత ప్రీ-మెచ్యూర్ టెర్మినేషన్ పొందవచ్చు. ఇది రుణ సౌకర్యాలను కూడా అందిస్తుంది. ఖాతా ఒక సంవత్సరం పాటు యాక్టివ్‌గా ఉన్న తర్వాత, డిపాజిట్ మొత్తంలో 50% వరకు రుణం తీసుకోవచ్చు. అయితే, డిపాజిట్‌పై వడ్డీ రేటు కంటే రుణాలపై వడ్డీ రేటు 2 శాతం ఎక్కువగా ఉంటుందని గుర్తుంచుకోండి.



## రిటైర్డ్ బ్యాంక్ మేనేజర్‌కు మోసగాళ్ల టోకరా..
## ఇన్సూరెన్స్ పాలసీ పేరుతో 2.22 కోట్ల స్కామ్

ఇటీవల కాలంలో ఆన్‌లైన్ స్కామ్‌లు భారీగా పెరిగాయి. గతంలో ఎక్కడికైనా వెళ్తే దారి కాచి దోచుకునే బందిపోట్లలా ఇప్పుడు సైబర్ కేటుగాళ్లు తయారయ్యారు. తాజాగా పూణేకు సంబంధించిన ఓ రిటైర్డ్ బ్యాంకు మేనేజర్‌ను ఇన్సూరెన్స్ పాలసీల పేరుతో మోసగించారు. ఏకంగా 2.22 కోట్లు కొల్లేశారు. ఈ తాజా స్కామ్ గురించి మరిన్ని వివరాలను తెలుసుకుందాం. పూణేలో సైబర్ మోసానికి సంబంధించిన కొత్త కేసు నమోదైంది. మోసగాళ్ల బారిన పడి 62 ఏళ్ల రిటైర్డ్ బ్యాంక్ మేనేజర్ రూ. 2.22 కోట్లు పోగొట్టుకున్నారు. అనేక నెలపాటు సాగిన ఈ స్కామ్‌లో స్కామర్లు ప్రభుత్వ అధికారులుగా నటిస్తూ అధిక మెచ్యూరిటీ వస్తాయని మబ్బ బహుళ పాలసీలను కొనుగోలు చేసేలా చేశారు. 2023 సంవత్సరం చివర నుంచి ఈ స్కామ్ ద్వారా బాధితురాలిని మభ్య పెడుతూ సొమ్ము కొట్టేశారు. బాధితుడికి ఆర్థిక మంత్రిత్వ శాఖ, భారత బీమా నియంత్రణ, అభివృద్ధి అథారిటీ (ఐఆర్‌డీఏఐ), నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌పీసీఐ) వంటి ప్రభుత్వ ఏజెన్సీల నుంచి ప్రభుత్వ అధికారులుగా నటిస్తున్న వ్యక్తుల నుంచి అనేక కాల్స్ వచ్చాయి. అధిక మెచ్యూరిటీ ప్రయోజనాలతో బాధితుడికి అనేక బీమా పాలసీలను ఆఫర్ చేయడంతో బాధితురాలు వాటి కొనుగోలుకు ఆసక్తి చూపించింది. తమను నమ్మేందుకు తమకు వివిధ ప్రభుత్వ బిరుదులు ఉన్నాయని బాధితురాలిని మభ్యపెట్టారు. ముఖ్యంగా ఈ పాలసీలు ప్రత్యేకంగా రిటైర్డ్ ఉద్యోగుల కోసమేనంటూ చెప్పారు. కాల్స్‌లో మాట్లాడిన వ్యక్తులు చాలా ప్రొఫెషనల్‌గా మాట్లాడడంతో బాధితుడు వాటిని నమ్మాడు. కాలక్రమేణా, బాధితుడు వివిధ బీమా పాలసీలను కొనుగోలు చేశాడు. జీఎస్టీ, ఆదాయపు పన్ను, టీడీఎస్, లావాదేవీల రుసుములు, ప్రాసెసింగ్ ఛార్జీలు, ఎన్ఓసీ ఛార్జీలతో సహా వివిధ ఛార్జీలను చెల్లించమని కోరడంతో బాధితురాలు చెల్లించింది. స్కామర్లు 19 వేర్వేరు విధానాల ద్వారా డబ్బు పంపమని సూచించారు. పాలసీల కోసం డబ్బు పంపడానికి బాధితురాలు ప్రయత్నించిన ప్రతిసారీ స్కామర్లు ప్రాసెసింగ్ లేదా రికవరీ ఫీజుల పేరుతో అదనపు నిధులను బదిలీ చేయమని అడిగారు. తర్వాత కొన్ని రోజులకు గత చెల్లింపులు మోసపూరిత ఖాతాలకు మళ్లాయని, క్లెయిమ్ చేసిన అధికారుల నుంచి కాల్స్ కూడా రావడం ప్రారంభించాయి. ఆ నిధులను రికవరీ చేసేందుకు, మరిన్ని చెల్లింపులు చేయాల్సిందిగా సూచించారు. అనంతరం స్కామర్లు బెదిరింపులకు దిగడంతో తన వద్ద ఉన్న పొదుపు సొమ్మునంతా స్కామర్లకు బదిలీ చేసింది. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నామని ప్రకటించారు. బీమా, ఆర్థిక ప్రయోజనాలతో కూడిన సైబర్ మోసాలు దేశంలో చాలా సాధారణం అవుతున్నాయని, ప్రజలు చాలా జాగ్రత్తగా వ్యవహరించాలని కోరుతున్నారు.



# నిరుద్యోగులకు గుడ్ న్యూస్..
## ఆ రంగంలో భారీగా ఉపాధి అవకాశాలు..!

దేశంలో నిరుద్యోగ యువతకు గుడ్ న్యూస్. వారికి ఓ రంగంలో ఉపాధి అవకాశాలు రానున్న రోజుల్లో భారీగా పెరగనున్నాయి. అదే పర్యాటక, ఆతిథ్య రంగం. ఇప్పటికే ఈ రంగం శరవేగంగా విస్తరిస్తోంది. టీమ్‌లీజ్ నిర్వహించిన తాజా సర్వేలో.. రానున్న రోజుల్లో తమ కంపెనీల్లో ఉద్యోగుల సంఖ్యలో విస్తరించనున్నట్లు 66 శాతం కంపెనీలు వెల్లడించాయి. బలమైన వృద్ధిని సాధిస్తోంది. తాజా సర్వేలో ఈ రంగంలో ఉపాధి అవకాశాలు పుష్కలంగా ఉన్నట్లు తేలింది. టీమ్‌లీజ్ సర్వీసెస్ నిర్వహించిన సర్వేలో 66 శాతం కంపెనీలు తమ వర్క్‌ఫోర్స్‌ను విస్తరించాలని యోచిస్తున్నట్లు తెలిపాయి. ఆ మేరకు ఆ రంగంలో ఉపాధి అవకాశాలు భారీగా పెరగనున్నాయి. ఆ మేరకు టీమ్‌లీజ్ సర్వీసెస్ విడుదల చేసిన ఎంప్లాయిమెంట్ ఔట్‌లుక్ రిపోర్ట్ (%ఉమ్మడిముంపు =ఏజూశీబీ%)లో వెల్లడించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరపు రెండో అర్థ సంవత్సరంలో పర్యాటక, ఆతిథ్య రంగాల్లో 8.2 శాతం నికర ఉపాధి మార్పుని అంచనా వేసింది. ఉపాధి కల్పనలో ట్రావెల్ అండ్ హాస్పిటాలిటీ రంగంలో మెరుగైన అవకాశాలు ఉంటాయని ఈ గణాంకాలు తేటతెల్లం చేస్తున్నాయి. దీంతో భారత పర్యాటక పరిశ్రమకు ముందు ముందు అన్నీ మంచిరోజులే అన్న సంకేతాలు వెలువడుతున్నాయి. భవిష్యత్తులో భారత దేశ జీడీపీ వృద్ధిలో పర్యాటక, ఆతిథ్య రంగాల్లో కీలక పాత్ర పోషించనున్నాయి. 2024లో దేశ జీడీపీలో పర్యాటక, ఆతిథ్య రంగం వాటా 9 శాతం (11 ట్రిలియన్ల అమెరికా డాలర్లు)గా ఉంది. ఇది మునుపటి సంవత్సరంతో పోలిస్తే 12 శాతం వృద్ధిని నమోదుచేసుకోవడం విశేషం. ద్వితీయ, తృతీయ శ్రేణి నగరాల్లో తీర్థయాత్రలు చేపట్టే దేశీయ పర్యాటకుల సంఖ్య గణనీయంగా పెరుగుతోంది. పర్యాటక రంగాన్ని ప్రోత్సహించేందుకు ఉద్దేశించిన స్వదేశ్ దర్శన్ స్కీమ్, థీమ్ ఆధారిత టూరిస్ట్ సర్క్యూట్ డెవలప్‌మెంట్, ప్రసాద్ స్కీమ్ తదితర ప్రభుత్వ పథకాలతో పాటు విమానాశ్రయ మౌలిక సదుపాయాలు, ప్రాంతీయ కనెక్టివిటీలో గణనీయమైన పెట్టుబడుల వంటి ప్రభుత్వ కార్యక్రమాలు ఈ తీర్థయాత్రలు చేపట్టే వారి సంఖ్య గణనీయంగా వృద్ధి చెందడానికి దోహదపడుతోంది. గ్లోబల్ టూరిజం వృద్ధి సాధించడంలోనూ భారత పర్యాటకులు కీలక పాత్ర పోషిస్తున్నారు. విదేశీ పర్యాటక స్థలాల సందర్శనకు వెళ్లే భారతీయుల సంఖ్య గత కొన్నేళ్లుగా గణనీయంగా పెరిగింది. పర్యాటక, ఆతిథ్య రంగాన్ని ప్రోత్సహించేందుకు నిర్దేశిస్తున్న ప్రత్యేక సదస్సులు, ప్రోత్సాహకాలు ఈ రంగం వృద్ధికి దోహదపడుతున్నాయి.



## భావోద్వేగాల మధ్య ముగిసిన చివరి సమావేశం...!

- రానున్న రోజుల్లో రామగుండం రూపు రేకలు మారుస్తా
  ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్
- కంట తడి పెట్టిన మహిళా కార్పొరేటర్లు



**గోదావరిఖని జనవరి 25 (నినాదం న్యూస్ ):** రామగుండం కార్పొరేషన్ లో చివరి సర్వ సభ్య సమావేశం సందర్భంగా మేయర్ బంగి అనిల్ కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సర్వ సబ్య సమావేశానికి ముఖ్య అతిథిగా రామగుండం ఎమ్మెల్యే పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, రామగుండం కార్పొరేషన్ లో కార్పొరేటర్లు గా ప్రజలకు సేవ చేయడానికి ఇన్ని రోజులుగా వీరందరికి అవకాశం రావడం జరిగింది , ఇప్పటి వరకు రామగుండం అభివృద్ధి కోసం మీరు ఎంతగానో కృషి చేసారు. అలాగే అనేక సూచనలు, సలహాలు ఇవ్వడం జరిగింది. మీరు ఇక ముందు కూడా ప్రజా జీవితంలో ప్రజలకు సేవ చేసే అవకాశం ఉంది.అలాగే రామగుండం అభివృద్ధి నా బాధ్యత, రామగుండం నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందే విధంగా మీ అందరి అభిప్రాయలు తీసుకొని ముందుకు పోతానని ఎమ్మెల్యే అన్నారు.రామగుండంలో మార్పు మొదలైందని రానున్న రోజుల్లో సింగరేణి, ఎన్టీపీసీ, ఆర్ ఎఫ్ సి ఎల్, మున్సిపల్ శాఖ, సహకారంతో రామగుండానికి పూర్వ వైభవం తీసుకువస్తామని ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ అన్నారు. ఈ మేరకు పెద్దపల్లి జిల్లా రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం కౌన్సిల్ హాల్ లో నగర మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్ అధ్యక్షతన 16 వ సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ తో పాటు ఇన్చార్జి కమిషనర్ జిల్లా అదనపు కలెక్టర్ అరుణశ్రీ, కార్పొరేటర్లు, కోఆప్షన్ సభ్యులు, సింగరేణి, ఎన్టీపీసీ,ఆర్ ఎఫ్ సి ఎల్ అధికారులు పాల్గొన్నారు. రేపటితో పదవీకాలం ముగియడంతో కొందరు కార్పొరేటర్లు గత స్మృతులను గుర్తుచేసుకొని కంటతడి పెట్టుకున్నారు. మిగతా కార్పొరేషన్ల మాదిరిగా కాకుండా రామగుండం కార్పొరేషన్ లో పూర్తిగా ఐదు సంవత్సరాల పాటు ఇలాంటి అవిశ్వాసం పెట్టకుండా పాలకవర్గాన్ని కొనసాగించిన కార్పొరేటర్లకు మేయర్ అనిల్ కుమార్ ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా తమ తమ డివిజన్ల లో పెండింగ్ లో ఉన్న పనులతో పూర్తిచేసేలా ఎమ్మెల్యే సహకరించాలని పలువురు కార్పొరేటర్లు రాజ్ ఠాకూర్ ను కోరారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ... ఎమ్మెల్యేగా తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని, తనపై నమ్మకంతో ఘన విజయాన్ని అందించిన నియోజకవర్గ ప్రజలకు ఎల్లవేళలా సహాయ సహకారాలు అందిస్తూ, అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలను చేరవేస్తూ, నగర అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు.

## ఫిబ్రవరి 10లోపు ఆర్మీ ప్రవేశ శిక్షణ కోసం దరఖాస్తు చేసుకోవాలి

### -కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**పెద్దపల్లి, జనవరి25(నినాదం న్యూస్):** ఆర్మీ ప్రవేశ పరీక్షలకు శిక్షణ కోసం ఆసక్తి గలవారు ఫిబ్రవరి 10 లోపు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఫిబ్రవరి నెలలో వెలువడే ఆర్మీ నోటిఫికేషన్ ను పురస్కరించుకుని స్థానిక యువతకు ఆర్మీలో ఉద్యోగం సాధించడానికి శిక్షణ నిమిత్తం అభ్యర్థులకు ఉచిత వసతి తో కూడిన శిక్షణను అందిస్తున్నామని, ఈ గొప్ప అవకాశాన్ని పెద్దపల్లి జిల్లాలోని యువత సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఆర్మీ ప్రవేశ ఉచిత శిక్షణ కోసం దరఖాస్తులను జనవరి 26వ నుండి ఫిబ్రవరి 10 వరకు స్వీకరించడం జరుగుతుందని, పెద్దపల్లి జిల్లాకు చెందిన వారిని అర్హులుగా నిర్ణయించడం జరిగిందని అన్నారు.ఉచిత శిక్షణ సంబంధించి మరిన్ని వివరాలకై గ్రామ పంచాయితీ సెక్రటరీ లేదా సంబంధిత మండల పోలీస్ ఎస్.ఐ ను సంప్రదించాలని , ఇతర వివరాలకు ఫోన్ నెంబర్ 8309435264, 8333044460 9573688952 నందు సంప్రదించాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## నేటితో ముగిసిన మున్సిపల్ కౌన్సిలర్ల పదవీ



**మంథని టౌన్ జనవరి 25 నినాదం న్యూస్:** మంథని పట్టణ మున్సిపల్ కౌన్సిలర్ల పదవీకాలం నేటితో ఆదివారం ముగిసింది. గతంలో నిర్వహించిన మున్సిపల్ ఎన్నికల్లో చైర్పర్సన్ గా ఎంపికైన టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా పుట్ట శైలజ 4 సంవత్సరాలు పదవి కాలానికి అవిశ్వాసం ప్రవేశపెట్టి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ చైర్పర్సన్ పదవిని కైవాసం చేసుకుంది. పెండ్రు రమాదేవి సురేష్ రెడ్డి చైర్ పర్సన్ గా ఎంపిక కావడంతో ఒక సంవత్సరకాలం పదవి బాధ్యతలు చేపట్టారు. కాగా మంథని మున్సిపాలిటీ పరిధిలో 13 మంది కౌన్సిలర్లు ఉండగా వారి పదవి కాలం ఐదు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఆదివారంతో వారి పదవీకాలం ముగిసింది. అయితే మంథని మున్సిపల్ ప్రత్యేక అధికారిక స్థానిక ఆర్డిఓకు ఇన్చార్జి బాధ్యతలు ప్రభుత్వం ఇవ్వనున్నట్లు సమాచారం.

## ప్రజలకు సేవ చేసే దృక్పథం ఉన్న వారిని ప్రజలు మళ్ళీ ఆశీర్వదిస్తారు

- పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణరావు
- సుల్తానాబాద్ మున్సిపల్ కౌన్సిల్ ఆత్మీయ వీడ్కోలు సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే



**సుల్తానాబాద్, జనవరి 25 (నినాదం న్యూస్):** ప్రజలతో మమేకమై సేవ చేసే దృక్పథం ఉన్న వా రిని ప్రజలు మళ్ళీ ఆశీర్వదిస్తారు అని పెద్దపల్లి ఎ మ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు ప్రజా ప్రతినిధు లకు సూచించారు. శనివారం సుల్తానా బాద్ మండల కేంద్రంలోని మున్సిపల్ కార్యాల యంలో మున్సిపల్ కౌన్సిల్ ఆత్మీయ వీడ్కోలు సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,ప్రజాస్వా మ్యంలో ప్రజలకు సేవ చేసేందుకు ప్రజాప్రతినిధు లకు గొప్ప అవకాశం ఉంటుందని అన్నారు. కోట్ల ఆస్తులు ఉన్న ఎవరూ నమస్తేపెట్టరని, నిరుపేద అయినప్పటికీ ప్రజా ప్రతినిధికి పదిమంది నమ స్కారం చేస్తారని అన్నారు.నిరంతరం ప్రజల కోసం శ్రమించిన సుల్తానాబాద్ మున్సిపల్ కౌన్సిలర్లు, ప్రజల ఆశీర్వాదంతో తిరిగి కౌన్సిల్ కు రావాలని కోరుకున్నారు. ప్రజలతో మమేకమై సేవ చేసే దృ క్పథం ఉన్న వారిని ప్రజలు మళ్ళీ ఆశీర్వదిస్తారని అన్నారు. సుల్తానాబాద్ పట్టణ ప్రజలకు సేవలు అందించిన కౌన్సిల్ సభ్యులకు ధన్యవాదాలు, కృ తజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిప ల్ చైర్పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు, మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్,వైస్ చైర్మన్ బిరుదు స మత కృష్ణ,మున్సిపల్ పాలకవర్గం సభ్యులు, అధి కారులు తదితరులు పాల్గొన్నారు.

**పాలకవర్గాన్నిసన్మానించిన మార్కెట్ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు....**

మున్సిపల్ కౌన్సిల్ పాలకవర్గం పదవి కాలం పూర్త యిన సందర్భంగా శనివారం ఏర్పాటుచేసిన వీ డ్కోలు సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన మార్కెట్ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, కాంగ్రెస్ శ్రేణులు సాయిరి మహేందర్, కందుకూరి ప్రకాష్ రావు, పట్టణ అధ్యక్షుడు వేగోళం అబ్బయ్య గౌడ్ పాలకవర్గాన్ని శాలువాలతో ఘనంగా సన్మానిం చారు.

## నేత్ర దానంతో ఇద్దరి జీవితాల్లో వెలుగులు

**8ఇంక్లైన్ కాలనీ, జనవరి 25, నినాదం న్యూస్.:** కీ.శే కొండ్ర కొమురయ్యనేత్రదానంతో ఇద్దరు అంధులకు చూపు కలిపించినందుకు కుటుంబ సభ్యులను అభినందించిన సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులు.. తేది.24.01.25రోజు రాత్రి ఓదెల గ్రామ నివాసి. అవున్రా కొమురయ్య మరణించగా,సదాశయ ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి డాక్టర్ భీష్మాచారి ఆధ్వర్యంలో నేత్రదానంపై అవగాహన కల్పించిన డాక్టర్ వేణు, అందుకు వారు ఒప్పుకోవడంతో ఎల్ వీ పి టెక్నీషియన్ నరేందర్ సహకారంతో కార్నియాలు సేకరించి హైదరాబాద్ ఐ బ్యాంక్ పంపించడం జరిగింది.ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించిన కొమురయ్య కుటుంబ సభ్యులను అభినందించారు.

# ప్రజాస్వామ్యంలో ఓటు బలమైన ఆయుధం

- ప్రతి ఓటరు తన ఓటింగ్ హక్కును తప్పనిసరిగా వినియోగించు కోవాలి
- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ వేణు



**పెద్దపల్లి, జనవరి25(నినాదం న్యూస్):** ప్రజాస్వామ్య దేశంలో ఓటు మనకు బలమైన ఆయుధమని, దీనిని ఎన్నికల సందర్భంగా పారదర్శకంగా వినియోగించుకొని మంచి పరిపాలన అందించే వారిని ఎన్నుకోవాలని అదనపు కలెక్టర్ డి.వేణు అన్నారు. శనివారం అదనపు కలెక్టర్ డి.వేణు సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన జాతీయ ఓటర్ల దినోత్సవం కార్యక్రమంలో పాల్గొన్నారు.జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకొని భారత ఎన్నికల కమీషన్ సీఈఓ అందించిన సందేశాన్ని ప్రొజెక్టర్ ద్వారా ప్రదర్శించారు. ఈ సందర్భంగా అందరితో ఓటు హక్కు వినియోగం సంబంధించిన ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఓటు ప్రాముఖ్యతను మరింత బలోపేతంగా ప్రజల్లోకి తీసుకెళ్లే దిశగా 2011 సంవత్సరం నుంచి జాతీయ ఓటర్ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నామని, మన దేశంలో పారదర్శకంగా, నిష్పక్షపాతంగా ఎన్నికలు జరుగుతాయని , ఎన్నికల సమయంలో ఎలక్షన్ కమిషన్ పరిధిలో ఉద్యోగులు విధులు నిర్వహిస్తారని, ఎవరు భయపడకుండా ప్రజలు ఓటు హక్కు వినియోగించుకోవాలని సూచించారు. 2025వ సంవత్సరం నథింగ్ లైక్ ఓటింగ్ ఐ ఓట్ ఫర్ ష్యూర్ అనే థీమ్ తో ఓటరు దినోత్సవం జరుగుతుందని, మనమంతా ఎన్నికల్లో ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా ఓటు వేయాలని, మన సమస్యలను పరిష్కరించే నాయకులను ఎన్నుకోవాలని తెలిపారు.మన దేశంలో కులం, మతం, ప్రాంతం, వర్గం, భాష, పేదరికం, ధనికులు అనే అంతరం లేకుండా అందరికీ సమానంగా ఓటు హక్కును కల్పించడం జరిగిందని అన్నారు.భారత దేశ భవిష్యత్తు ఖచ్చితంగా ఓటరు చేతిలో ఉంటుందని, ఎన్నికల సమయంలో సక్రమంగా ఓటు హక్కు వినియోగించు కోవాలని అదనపు కలెక్టర్ పిలుపునిచ్చారు.అనంతరం అదనపు కలెక్టర్ జిల్లాలో నూతనంగా ఓటు హక్కు పొందిన యువత ను ఓటరుగా నమోదు చేసుకున్నందుకు వారిని కలెక్టర్ అభినందించి ఓటర్ కార్డులు అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఐదేళ్లు "అందరివాడినై" పని చేశా



- ఐదేళ్లలో 1వ వార్డు గణనీయమైన అభివృద్ధి
  విమర్శకులకు అభివృద్ధి తోనే సమాధానం
- మాజీ ఎమ్మెల్యే దాసరి,మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ సహకారంతో అభివృద్ధి
- అభివృద్ధికి సహకరించిన ప్రజలకు కృతజ్ఞతలు
- 1వ వార్డు కౌన్సిలర్ పసిడ్ల మమత సంపత్



**సుల్తానాబాద్, జనవరి 25 (నినాదం న్యూస్):** ఐదేళ్లు అందరివాడినై పని చేశా అని 1వ వార్డు కౌ న్సిలర్ పసిడ్ల మమత సంపత్ సంతోషం వ్యక్తం చేశారు.సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని 1వ వార్డు కౌన్సిలర్ మమత సంపత్ ఐదేళ్ల లో అనేక అభి వృద్ధి కార్యక్రమాల్లో తనకు సహకరించిన ప్ర జలకు రుణపడి ఉంటాను అని అన్నారు. తన ఐ దేళ్ల పదవీకాలం ముగుస్తున్న నేపథ్యంలో 1వ వా ర్డు అభివృద్ధి లో ప్రజలు తనకు సమన్వయం తో సహకారం అందించిన సందర్భంగా ప్రజలకు కృత జ్ఞతలు తెలిపారు. విమర్శకులతో పోరాటం, తెలి వి, ఆలోచనతో ఒకటవ వార్డు అభివృద్ధి లక్ష్యంగా పాలన సాగించాననిఅన్నారు. 30 ఏళ్ల నిర్లక్ష్యానికి చరమగీతం పాడి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహ ర్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ ముత్యం సు నీత రమేష్ గౌడ్ ల సహకారంతో అభివృద్ధి సంక్షే మ పథకాలు కొనసాగించానని తెలిపారు. ఐదేళ్ల లో శ్రీరాములపల్లి 30 లక్షల సిసి రోడ్డు, సుగ్గంపల్లి భూలక్ష్మి10 లక్షలు సీసీ రోడ్డు, ఎస్సీ కాలనీ ఐదు లక్షలతో సిసి రోడ్డు డ్రైనేజీ, శ్రీరాములపల్లిలో 20 లక్షలతో మరో సిసి రోడ్డు, స్మశాన వాటిక 13 లక్ష లు, బతుకమ్మ వేదిక లక్ష రూపాయలు, శ్రీరాముల పల్లి ప్రభుత్వ పాఠశాల ప్రహరీ గోడకు 4.80 లక్ష లు,వార్డులో కరెంటు స్తంభాలకు ఎల్ఈడి లైట్లు, త్రాగు నీరు, పారిశుద్ధ్యం ఇలా వివిధ రకాల కోటి రూపాయల అభివృద్ధి తో ముందుకు సాగాలని అన్నారు.ముఖ్యంగా త్రాగి నీటి ఎద్దడి, లో వోల్టేజ్ సమస్యను పరిష్కారానికి కృషి చేశానని తెలిపా రు.ఏది ఏమైనా ప్రజా సమస్యలపై తాను చేసిన పోరాటం అత్యధికంగా సంతృప్తినిచ్చిందని వార్డ్ కౌన్సిలర్ మమత సంపత్ భావోద్వేగానికి గురికా వడం కొసమెరుపు.

## చివరి దశ పనులు త్వరితగతిన పూర్తి చేయాలి



**పెద్దపల్లి, జనవరి 25:** రెండు పడక గదుల ఇండ్ల వద్ద లబ్ధిదారులకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన పనులు మార్చి మొదటి వారం లోపు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.శనివారం జిల్లా కలెక్టర్ పెద్దపల్లిలోని కూనారం రోడ్డు సమీపంలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సముదాయాన్ని సందర్శించారు.డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణ పనులను పూర్తిస్థాయిలో పరిశీలించిన కలెక్టర్, అక్కడ మౌలిక వసతుల నిర్మాణ పనుల పురోగతి వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కూనారం రోడ్డు వద్ద గల డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం వద్ద మౌలిక వసతుల కల్పన పనులు దాదాపు పూర్తయ్యాయని,చివరి దశ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు.డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సముదాయం వద్ద లబ్ధిదారులకు అవసరమైన విద్యుత్ సరఫరా, త్రాగు నీటి సరఫరా, డ్రైయినేజ్ పనులు వేగవంతంగా పూర్తి కావాలని, మార్చి మొదటి వారం నాటికి పెండింగ్ పనులు పూర్తి చేసి లబ్ధిదారులకు ఇండ్లు అప్పగించేందుకు సిద్ధం చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ పర్యటనలో కలెక్టర్ వెంట పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ వెంకటేష్, ఏ.ఈ,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఓటుతోనే ప్రజాస్వామ్య మనుగడ

- మంథని మున్సిపల్ చైర్ పర్సన్
  పెండ్రి రమ సురేష్ రెడ్డి



**మంథని టౌన్ జనవరి 25 (నినాదం న్యూస్):** ఓటుతోనే ప్రజాస్వామ్య మనుగడ సాధ్యమని, ఓటు వజ్రాయుధం లాంటిదని ఓటు పట్ల ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని మంథని మున్సిపల్ చైర్ పర్సన్ పెండ్రి రమ సురేష్ రెడ్డి అన్నారు. శనివారం జాతీయ ఓటర్ల దినోత్సవం పురస్కరించుకొని మంథని మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ ఎన్ మనోహర్ నిర్వహించిన ఓటర్ ప్రతిజ్ఞ కార్యక్రమంలో చైర్మన్ మాట్లాడుతూ 18 సంవత్సరాలు పూర్తయిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవాలని, ఎన్నికలలో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. ఓటు హక్కు పై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలని, ఓటు హక్కు ద్వారానే సమర్థవంతమైన పాలనను ఏర్పాటు చేసుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ శ్రీపతి బానయ్య, కౌన్సిలర్లు వీకే. రవి, గుండా విజయలక్ష్మి పాపారావు, నక్క నాగేంద్ర శంకర్, కొట్టే పద్మ రమేష్, చొప్పకట్ల హనుమంతరావు, కుర్ర లింగయ్య, వేముల లక్ష్మి సమ్మయ్య, కాయితి సమ్మయ్య, ఆరెల్లి కుమార్, మున్సిపల్, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

- ఎంఈవో అరెపల్లి రాజయ్య



**సుల్తానాబాద్, జనవరి 25 (నినాదం న్యూస్):** ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య విద్యా ర్థులకు అందుతుందని సుల్తానాబాద్ మండల వి ద్యాధికారి ఆరెపల్లి రాజయ్య అన్నారు.శనివారం సుల్తానాబాద్ పట్టణంలో గల ప్రభుత్వ పాఠశాల ల్లో పదోతరగతి చదువుతున్న విద్యార్థిని విద్యా ర్థులకు సుల్తానాబాద్ మండల కేంద్రానికి చెందిన వాసాల శ్రీవాణి పుట్టినరోజు సందర్భంగా వారి త ల్లిదండ్రులు వాసాల శ్రీలత-శ్రీనివాస్ దంపతులు విద్యార్థులకు పరీక్షా ప్యాడ్లు పెన్నులు అందజేశా రు.ఈ సందర్భంగా ఎంఈఓ రాజయ్య మాట్లాడు తూ ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉంటుందని రేపు ప్రభుత్వం నుండి ఎలాంటి ఉద్యోగాలు గాని ఉపాధి వచ్చిన మొదటి ప్రాధాన్యత ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకే ఉంటుందని అలాగే ప్రభుత్వం అన్ని విధాల విద్యార్థులకు సౌకర్యాలు కలిగించిందని కావున ప్రతి ఒక్కరు ప్రభుత్వ పాఠశాలలోనే చ దువుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా యువ సంకల్ప ఫౌండేషన్ అధ్యక్షులు తుమ్మ రాజ్ కు మార్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు మా ఫౌం డేషన్ ద్వారా ఎన్నో స్టడీ మెటీరియల్స్ అందిస్తు న్నామని దానిలో భాగంగా ఈరోజు శ్రీవాణి పుట్టిన రోజు సందర్భంగా మొద టి విడతగా పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు పెన్ను లు దాతలైన వాసాల శ్రీలత- శ్రీనివాస్ దంపతుల చే అందిం చడం జరిగిందని వారికి ప్రత్యేక అభినం దనలు ఇది సుల్తానాబాద్ మండలం లో ఉన్న ప్రతి గురుకుల హైస్కూల్లో దాతల సహకారం తోటి పంపిణీ చేయడం జరుగుతుందన్నారు.

## రాజకీయాలను ప్రభావితం చేసేదే ఓటు హక్కు

### -పెద్దపల్లి అదనపు కలెక్టర్ వేణు



**సుల్తానాబాద్, జనవరి 25 (నినాదం న్యూస్):** సమాజంలో ఓటు కీలకమని, రాజకీయాలను ప్ర భావితం చేసేది ఓటు హక్కేనని, ఓటు మన జన్మ హక్కు అని పెద్దపల్లి అదనపు కలెక్టర్ వేణు యు వతకు పిలుపునిచ్చారు.15వ జాతీయ దినోత్స వం సందర్భంగా సుల్తానాబాద్ మండల కేంద్రం లో ని తహసీల్దార్ కార్యాలయం ముందు ముగ్గులు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 సంవత్సరాల నిండిన వారు ప్రతి ఒక్కరూ ఓ టు నమోదు చేయించుకోవాలని సూచించారు. ఓటు హక్కును ప్రతి ఒక్కరూ తప్పకుండా విని యోగించుకోవాలని ప్రభుత్వాల ఏర్పాటులో మన ఓటు కీలకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు,తాహసిల్దార్ మధుసూదన్ రెడ్డి, ఎం పీడీవో దివ్య దర్శన్ రావు, తోపాటు సిఏలు, అం గన్వాడీ కార్యకర్తలు, రెవెన్యూ సిబ్బంది, నూతన ఓటర్లు తదితరులు పాల్గొన్నారు.

## మంద కృష్ణ మాదిగ పిలుపుని విజయవంతం చేయండి



**8ఇంక్లైన్ కాలనీ, జనవరి 25, నినాదం న్యూస్:** 8వ కాలనీ పోతన కాలనీ లో జరిగిన సమావేశం లో మంద కృష్ణ మాదిగ పిలుపు మేరకు ఫిబ్రవరి 7 న జరుగబోవు వేల గొంతులు లక్ష డప్పుల సంస్కృతిక ప్రదర్శన కి సింగరేణి లో ఉన్న ప్రతిఒక్క మాదిగ మాదిగ ఉపకులాల డప్పు మరియు సింగరేణి హెల్మెట్ పెట్టుకొని వచ్చి విజయవంతంగా చేయాలనీ సింగరేణి మాదిగ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేన్ పిలుపు ను ఇవ్వడం జరుగుతుంది, ఉన్న 59 కులాలకి సమన్యాయం జరగాలి అంటే ఎవ్వరి వాటా వారికిదక్క లంటే సుప్రీమ్ కోర్టు తీర్పును అమలు పర్చాలని ఈ సందర్భంగా డిమాండ్ చేస్తున్నాం. ఈ మహా కార్యక్రమం మన భవిష్యత్ తరాల పిల్లల కోసం వారి జీవితాల్లో వెలుగు నింపడం కోసం మనమందరం నడుము కట్టి ముందు నడవాలని ప్రతి ఒక్కరు డప్పు సంకనేసి చిర్రా సిటీకేతో దరువులేస్తూ ఉద్యమాన్ని నడిపిద్దాం అని సొప్పదండి దుర్గ ప్రసాద్ మాదిగ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేన్ కన్వినర్ అద్కపురం చంద్రమౌళి , బొచ్చు శంకర్ ,సారయ్య ,నర్సింహారావు ,శ్రీనివాస్ లు కోరారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన బిజెపి మండల అధ్యక్షుడు



**సుల్తానాబాద్, జనవరి 25(నినాదం న్యూస్):** బాధిత కుటుంబాన్ని బిజెపి మండల అధ్యక్షులు కందుల శ్రీనివాస్ పరామర్శించారు.శనివారం సుల్తానాబాద్ మండలం కొదురుపాక గ్రామానికి చెందిన కల్లెపల్లి కనకయ్య కి చెందిన ఇల్లు శుక్రవా రం సాయంత్రం ప్రమాదవశాత్తు అగ్నిప్రమాదానికి గురై పూర్తిగా కాలిపోయింది. సమాచారం తెలు సుకున్న మండల అధ్యక్షులు కందుల శ్రీనివాస్ కోదురుపాక గ్రామ బీజేపీ నాయకులతో కలిసి ఘ టనా స్థలానికి వెళ్లి వారి కుటుంబానికి మనో ధై ర్యం కల్పించారు. బీద దళిత కుటుంబానికి చెం దిన కనుకయ్య కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకో వాలని డిమాండ్ చేశారు.ఈకార్యక్రమంలో బీజేపీ బూత్ అధ్యక్షులు సట్టు నరేష్, జిల్లెల క్రాంతి, మం డల సీనియర్ నాయకులు భూషణవేణి మనోహ ర్, రాయమల్లు, బాలాజీ తదితరులు పాల్గొన్నా రు.





# మున్సిపల్ కౌన్సిలర్లకు ఘనంగా వీడ్కోలు

- కార్యాలయాల్లో ఆత్మీయ సమ్మేళనం
- కౌన్సిలర్ల వల్లనే పట్టణ అభివృద్ధి
- ఎమ్మెల్యే విజయ రమణారావు

**క్యాతనపల్లి, పెద్దపల్లి. జనవరి25 (నినాదం న్యూస్) :** మున్సిపల్ కౌన్సిలర్ల పదవీకాలం ముగియడంతో పలు మున్సిపల్ పరిధులలో కౌన్సిలర్లకి ఘనంగా వీడ్కోలు కార్యక్రమాలు జరిగాయి. పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని పెద్దపల్లి మున్సిపల్ కార్యాలయంలో, మంచిర్యాల జిల్లాలోని క్యాతనపల్లి మున్సిపల్ కార్యాలయంలో కౌన్సిలర్లకు ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహించి అందర్నీ సన్మానించి వీడ్కోలు పలికారు. పెద్దపల్లిలో ఎమ్మెల్యే విజయ రమణారావు ముఖ్యఅతిథిగా హాజరై కౌన్సిలర్ సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి కార్యకర్త, కౌన్సిలర్, ప్రజా ప్రతినిధులు ఎవరైన నీతి, నిజాయితీ, నిబంధతతో పని చేసినప్పుడే ప్రజల గుర్తింపు లభిస్తుందని , గత ఐదు సంవత్సరాలు ప్రజలకు సేవలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. 4వ వార్డ్ కౌన్సిలర్ కొంతం శ్రీనివాస్ రెడ్డి మరణం బాధాకరమన్నారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ డాక్టర్ దాసరి మమతా రెడ్డి మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలు పెద్దపల్లి పట్టణానికి నిధులు తీసుకరావడం జరిగిందని మినీ ట్యాంక్ బాండ్, సీసీ రోడ్లు, డ్రైనేజ్ లను నిర్మించుకోవడం జరిగిందని, ఐదు సంవత్సరాలుగా సహకరించిన మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ కి వారి సిబ్బందికి ధన్యవాదాలు తెలియజేశారు. కౌన్సిలర్లు మాట్లాడుతూ వారి యొక్క వార్డులో చేసిన అభివృద్ధి పనులు మరియు జ్ఞాపకాలను పంచుకున్నారు. ఈ సందర్భంగా వారు మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ కి వారి యొక్క వార్డు ప్రజలకు మరియు మున్సిపల్ సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా



పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు చైర్ పర్సన్ డాక్టర్ దాసరి మమత రెడ్డి ని, కౌన్సిలర్లను మరియు కో ఆప్షన్ సభ్యులను శాలువలు కప్పి జ్ఞాపికలు దయచేసి సన్మానించారు. అనంతరం పెద్దపల్లి కమిషనర్ ఆకుల వెంకటేష్, చైర్ పర్సన్ డాక్టర్ దాసరి మమతా రెడ్డి, పెద్దపల్లి మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు ఎమ్మెల్యే విజయ రమణారావు ని శాలువ కప్పి జ్ఞాపిక అందజేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఏఈ సతీష్, టౌన్ ప్లానింగ్ అధికారి వినయ్, అకౌంటెంట్ నాగవేణి, మున్సిపల్ కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది పలువురు పాల్గొన్నారు.

క్యాతనపల్లి లో...

చైర్మన్, కౌన్సిల్ సభ్యులు, కో ఆప్షన్ సభ్యులందరికి శనివారం కేతనపల్లి మున్సిపాలిటీ కార్యాలయ ఆవరణలోని నర్సరీలో ఆత్మీయ వీడ్కోలు సన్మాన సభ నిర్వహించి, శాలువాలతో సన్మానించి మెమంటోలు అందించారు.ఈ సన్మాన కార్యక్రమములో చైర్ పర్సన్, వైస్ చైర్ పర్సన్, కౌన్సిలర్లు,కో ఆప్షన్ సభ్యులు పాల్గొని ఐదు సంవత్సరముల నుండి వారి యొక్క వార్డులలో చేపట్టిన అభివృద్ధి పనుల గురించి తమ అభిప్రాయాలను తెలియజేశారు. జంగం కళ, అర్రం విద్యా సాగర్ రెడ్డి, వైస్ చైర్ పర్సన్, కౌన్సిల్ సభ్యులుకో ఆప్షన్ సభ్యులను కమిషనర్ రాజు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు.



# నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్‌ను ఆదర్శంగా తీర్చిదిద్దాం

- ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్

**కుత్బుల్లాపూర్, జనవరి 25 (నినాదం న్యూస్) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పలు డివిజన్లలో అభివృద్ధి పనుల శంకుస్థాపన కార్యక్రమాల్లో భాగంగా కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ కార్పొరేషన్ పరిధిలో భూగర్భ డ్రైనేజీ, సిసి రోడ్డు, బీటీ రోడ్డు పనులతో పాటు కమ్యూనిటీ హాల్ నిర్మాణము పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నిజాంపేట్ గ్రామపంచాయతీ స్థాయి నుండి కార్పొరేషన్ స్థాయికి అనధికాలంలోనే ఎంతో అభివృద్ధి చెందిందని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మా నాయకులు కేటీఆర్ ప్రత్యేక దృష్టితో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ ను మోడ్రన్ కార్పొరేషన్ గా అభివృద్ధి పరిచారని, రానున్న రోజుల్లో కూడా నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ ను మరింత అభివృద్ధి పరుస్తామన్నారు. శనివారం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల వివరాలు. 13వ వార్డులోని బాలాజీ వెస్ట్ కాలనీ నందు 25 లక్షలతో భూగర్భ డ్రైనేజీ పనులు ఎమ్మెల్యే ప్రారంభించారు.7వ వార్డులోని ఆకృతి అపార్ట్మెంట్స్ వద్ద సుమారు 26 లక్షలతో చేపట్టనున్న సిసి రోడ్డు పనులు, 11వ వార్డులోని కేటీఆర్ కాలనీ నందు సుమారు 20 లక్షల రూపాయలతో కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులు ప్రారంభించారు. 30వ వార్డు లోని రామభద్ర అపార్ట్మెంట్ నుంచి జయ దీపిక మెయిన్ లైన్ వరకు (సుమారు 60 లక్షలతో) భూగర్భ డ్రైనేజీ పనులు, బేవర్లి ఫార్మ్స్ నందు (10 లక్షల రూపాయలతో) సీసీ రోడ్డు పనులు, జర్నలిస్ట్ కాలనీలోని చర్ల ఎల్లమ్మ టెంపుల్ వద్ద (సుమారు పది లక్షల రూపాయలతో) సీసీ రోడ్డు పనులు, శివాజీ నగర్ నందు (సుమారు 25.50 లక్షల రూపాయలతో) భూగర్భ డ్రైనేజీ సిసి రోడ్డు పనులు ప్రారంభించారు. 28వ వార్డులో కొలం రాజిరెడ్డి హైట్స్



నుంచి హెచ్ఎండబ్ల్యూఎస్ వాటర్ ట్యాంక్ వరకు (సుమారు 99 లక్షలతో) భూగర్భ డ్రైనేజీ పనులు ఎమ్మెల్యే స్థానిక నేతలతో కలిసి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మేయర్ కొలన్ నీలా గోపాల్ రెడ్డి, డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, కార్పొరేటర్లు ప్రణయ ధనరాజ్ యాదవ్, రవి కిరణ్, కోలన్ మీనా సునీల్ రెడ్డి, రఘూవేంద్ర రావు, బొర్రా దేవి చందు ముదిరాజ్,గాజుల సుజాత, ఆవుల పావని జగన్ యాదవ్, చిట్ల దివాకర్, కో–ఆప్షన్ సభ్యులు ఏనుగుల అభిషేక్ రెడ్డి, సయ్యద్ సలీం, ఎన్ఎంసి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, ఎన్ఎంసి మహిళా అధ్యక్షురాలు అర్పిత ప్రకాష్, నాయకులు సాంబాశివా రెడ్డి, మేకల మధుసూదన్, ప్రవీణ్, జశ్వంత్, రామకృష్ణ, స్వామి, దశరథ్, ముత్యాలు, దూసకంటి వెంకటేష్, అజయ్ చౌదరి,ప్రదీప్, కుమార్ రెడ్డి,నాగ శ్రీనివాస్, శివ,నర్సింహా రాజు,మహిళా నాయకురాలు స్వర్ణ కుమారి, యువ నాయకులు ఆనంద్ రెడ్డి, జర్నలిస్ట్ కాలనీ వెల్ఫేర్ అసోసి వర్కింగ్ ప్రెసిడెంట్ ముక్కర్ల లాలయ్య, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టు సోమయ్య నీకు సలామ్

- పేదరాలు లక్ష్మమ్మ ప్రాణాలను కాపాడిన ఆపన్న హస్తం...



**మేడ్చల్ ప్రతినిధి, జనవరి25, (నినాదం న్యూస్):** జర్నలిస్టుల హక్కులు వారి సంక్షేమ సమస్యలపై పోరాడే టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు సోమయ్య అనారోగ్యంతో అవస్థలు పడుతున్న ఓ అభాగ్యురాలి వైద్యం కోసం చేయూతనందించారు. ఆయన చొరవతో ఆపదలో మేము సైతం ఆదుకునేందు అంటూ పలువురు దాతలు ముందుకు వచ్చారు. హెల్పింగ్ హ్యాండ్స్ అంటూ తమవంతు ఆర్థిక సహాయం చేసి మానవత్వాన్ని చాటుకోవడమే కాకుండా ఆ పేదరాలి ప్రాణం కాపాడారు. హైదరాబాద్ ఎల్బీనగర్ లోని రాక్ టౌన్ కాలనీలో గల ఏసీఈ రత్న పర్ల్ అపార్ట్మెంట్ లో గత పదేళ్లుగా స్వీపర్ గా పనిచేస్తున్న లక్ష్మమ్మ ఇటీవల అనారోగ్యానికి గురైంది. ఆసుపత్రికి వెళ్ళి ఆరోగ్య పరీక్షలు చేయించుకోగా ఆమె కడుపులో సమస్య ఏర్పడిందని, శస్త్రచికిత్స చేయాలని వైద్యులు చెప్పారు. శస్త్రచికిత్సకు సుమారు మూడు లక్షల రూపాయల ఖర్చు అవుతుందని ఆసుపత్రి వైద్యులు చెప్పారు. పేదరికంలో ఉన్న లక్ష్మమ్మ అప్పటికే వివిధ రకాల టెస్టుల కోసం 50 వేలు ఖర్చు చేసింది. ఇక ఆపరేషన్ కు డబ్బులు లేక ఇబ్బందులు పడుతుంది. అదే అపార్ట్మెంట్ లో ఉంటున్న సీనియర్ జర్నలిస్టు, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య లక్ష్మమ్మ పడుతున్న ఆర్థిక ఇబ్బందులను గమనించి చలించిపోయారు. తన వంతు సహాయంగా ఐదు వేల రూపాయలు ఇవ్వడంతో పాటు అపార్ట్మెంట్ అసోసియేషన్ అధ్యక్షుడు జైపాల్ రెడ్డి, కోశాధికారి రవీందర్ రెడ్డి లకు చెప్పి వారి సహాయం తీసుకున్నారు. అదే విధంగా లక్ష్మమ్మకు అపార్ట్మెంట్ వాసుల నుంచి ఆర్థిక సహాయం కోరుతూ ఆయన వాట్సాప్ గ్రూపులో మెస్సేజ్ పెట్టారు. దీంతో అపార్ట్మెంట్ లో ఉంటున్న 50 కుటుంబాలు స్పందించి తమకు తోచిన ఆర్థిక సహాయం ఫోన్ పే, గూగుల్ పే ద్వారా అందించారు. ఏసీఈ రత్న పర్ల్ అపార్ట్మెంట్ వాసులు చేసిన ఆర్థిక సహాయం లక్షా 32 వేల రూపాయలు జర్నలిస్టు మామిడి సోమయ్య, అపార్ట్మెంట్ అసోసియేషన్ కోశాధికారి ఏ.రవీందర్ రెడ్డి కలిసి బాధితురాలు లక్ష్మమ్మ కు అందజేశారు. అదే విధంగా లక్ష్మమ్మ పరిస్థితిని ఎల్బీనగర్ కి చెందిన ప్రముఖ సోషల్ వర్కర్స్ దోసపాటి రాము, యశస్విని లకు తెలియజేయడంతో వారు వెంటనే స్పందించి తమవంతు సహాయంగా లక్ష రూపాయలు ఇచ్చారు. దాతలు చేసిన ఆర్థిక సహాయంతో కామినేని ఆసుపత్రిలో అడ్మిట్ అయిన లక్ష్మమ్మకు రెండు రోజుల్లో శస్త్రచికిత్స చేశారు. ఈ పరిస్థితి తెలుసుకున్న ఆసుపత్రి యాజమాన్యం కూడా లక్ష్మమ్మ ఆపరేషన్ కు అయిన ఖర్చులో కొంత తగ్గింపు చేసింది. ప్రస్తుతం లక్ష్మమ్మకు శస్త్రచికిత్స జరిగి క్షేమంగా ఉంది. ఇదిలా ఉండగా లక్ష్మమ్మకు మరికొంత ఆర్థిక సహాయం చేయడానికి కొందరు రాక్ టౌన్ కాలనీ వాసులు సైతం ముందుకు వచ్చారు. మానవత్వం ఉన్న కొంతమంది కాలనీ వాసులు తమకు తోచిన సహాయం చేశారు. లక్ష్మమ్మ పట్ల ఇంతటి సానుభూతి రావడానికి కారణం.. కరోనా సమయంలో పనులు లేక పస్తులు ఉంటున్న పేదలకు, వలస కూలీలకు ఆమె ఆమె అన్నం పెట్టింది. ఆమె ఓ సాధారణ కార్మికురాలే అయినా, ఆమె చేసిన సహాయం స్ఫూర్తిదాయకం. అంతేకాకుడా అందరితో కలివిడిగా ఉండడం, ఆమె చేసే మంచి పనులు ఆమెను ఈ విధంగా ఆదుకున్నాయని చెప్పవచ్చు..

# రాజాసాబ్‌లో నా పాత్రను ఊహించలేరు : నిధి అగర్వాల్



నిధి అగర్వాల్.. ప్రస్తుతం రెండు బడా సినిమాల్లో హీరోయిన్‌గా చేస్తుంది. ఈ అమ్మడు ఇప్పటివరకు చేసిన సినిమాల్లో ఒకే ఒక్క హిట్ అందుకుంది. సవ్యసాచి సినిమాతో హీరోయిన్ గా టాలీవుడ్ కు పరిచయం అయ్యింది. కానీ ఈ సినిమా డిజాస్టర్ అయ్యింది. ఆతర్వాత మరోసారి అక్కినేని హీరో అఖిల్ తో జతకట్టింది. అఖిల్ హీరోగా నటించిన మిస్టర్ మజ్ను సినిమాలో హీరోయిన్ గా చేసింది కానీ ఈ సినిమా కూడా దారుణంగా నిరాశపరిచింది. ఈ సినిమా ఫ్లాప్ అవ్వడంతో అమ్మడి కెరీర్ కష్టమే అని అనుకున్నారు కొందరు. కానీ అదే టైం లో గ్లామర్ గేట్లు ఎత్తేసింది ఈ భామ. పూరిజగన్నాథ్ డైరెక్షన్ లో వచ్చిన ఇస్మార్ట్ శంకర్ సినిమాతో భారీ హిట్ అందుకుంది. ఈ సినిమాలో నటనతో పాటు తన అందంతోనూ ప్రేక్షకులను కవ్వించింది ఈ వయ్యారి. ఆతర్వాత తిరిగి ఫ్లాప్స్ పలకరించాయి. వరుస ఫ్లాప్స్ తో సతమతం అవుతున్న ఈ అమ్మడు ఇప్పుడు రెండు బడా సినిమాలను లైనప్ చేసింది. వాటిలో ఒకటి ప్రభాస్ హీరోగా నటిస్తున్న రాజా సాబ్, మరొకటి హరిహరవీరమల్లు. తాజాగా నిధి ప్రభాస్ సినిమా గురించి మాట్లాడుతూ.. ప్రేక్షకులు ఎక్కువగా నా నుంచి గ్లామర్ పాత్రలు ఆశిస్తారు. నేను కూడా అలాంటి పాత్రలే ఎక్కువగా చేస్తానని భావిస్తారు. రాజాసాబ్‌తో ప్రజలు నాపై ఉన్న ఈ అభిప్రాయాన్ని మార్చుకుంటారని చెప్పుకొచ్చింది. రాజాసాబ్ సినిమాలో నా పాత్ర అందరినీ ఆశ్చర్యానికి గురి చేస్తుంది. ఇందులో నా పాత్రను ప్రేక్షకులు ఊహించలేరు అని చెప్పుకొచ్చింది నిధి అగర్వాల్.

# రాజమౌళి ప్రాజెక్టు షురూ

టాలీవుడ్ దర్శక దిగ్గజం ఎస్.ఎస్ రాజమౌళి, సూపర్ స్టార్ మహేశ్ బాబు కాంబోలో ఒక సినిమా రానున్న విషయం తెలిసిందే. అంటూ వస్తున్న ఈ ప్రాజెక్ట్ ఎప్పుడు పట్టాలెక్కుతుందా అని అటు బాబు ఫ్యాన్స్‌తో పాటు మూవీ లవర్స్ తెగ ఎదురుచూస్తున్నారు. ఇప్పటికే పూజ కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ చిత్రం ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ పనులు జరుపుకుంటుంది. ఈ నేపథ్యంలో మూవీ నుంచి సాలిడ్ అప్‌డేట్‌ను పంచుకున్నారు దర్శకుడు రాజమౌళి. ఈ మూవీ షూటింగ్ స్టార్ట్ అయినట్లు చెబుతూ.. ఒక వీడియోను



విడుదల చేశాడు రాజమౌళి. ఈ వీడియోలో సింహాన్ని (మహేశ్ బాబుని) ఎటు వెళ్లకుండా బోన్‌లో లాక్ చేసినట్లు పాస్‌పోర్ట్ చూపిస్తున్న వీడియో విడుదల చేశారు. దీనికి 'క్యాప్చర్' అనే క్యాప్షన్ పెట్టారు. అయితే ఈ వీడియోతో తాజాగా ఈ మూవీ పట్టాలెక్కబోతున్నట్లు తెలుస్తుంది. అయితే ఈ సినిమాలో ప్రియాంక చోప్రా కథానాయికగా ఫిక్స్ అయినట్లు తన పోస్ట్‌తో ఖరారు చేసింది. మరోవైపు ఈ వీడియోపై మహేశ్ బాబు, ప్రియాంక చోప్రా స్పందించారు. మహేశ్ బాబు స్పందిస్తూ.. ఒక్కసారి కమిట్ అయితే నా మాట నేనే వినను పోకిరిలోని డైలాగ్‌ను కామెంట్ చేశారు.

ప్రియాంకచోప్రా స్పందిస్తూ.. ఫైనల్లీ అంటూ రాసుకొచ్చింది. అడ్వెంచర్ బ్యాక్‌డ్రాప్‌లో వస్తున్న ఈ సినిమా అమెజాన్ అడవుల నేపథ్యంలో సాగే కథతో వస్తుంది.

# ఎమర్జెన్సీ సినిమాకు బ్రిటన్ ఎంపీ మద్దతు



బ్రిటన్‌లో ఎమర్జెన్సీ చిత్రం స్క్రీనింగ్‌ను కొందరు సిక్కులు అడ్డుకున్నారు. ఆ చిత్రం ప్రదర్శిస్తున్న థియేటర్ల వద్ద ఆందోళన నిర్వహించారు. దీంతో ఆ ఫిల్మ్ స్క్రీనింగ్‌ను రద్దు చేశారు. దీన్ని బ్రిటన్ ఎంపీ బాబ్ బ్లాక్‌మాన్ ఖండించారు. భావ స్వేచ్ఛను అడ్డుకోవడం సరికాదు అని ఆ కన్జర్వేటివ్ నేత యూకే పార్లమెంట్‌లో మాట్లాడారు. దానికి చెందిన వీడియోను కంగనా తన ట్విట్టర్‌లో పోస్టు చేసింది. తన చిత్రానికి బ్రిటన్ ఎంపీ మద్దతు పలికారని, కానీ భారతీయ రాజకీయవేత్తలు, ఫెమినిస్టులు మౌనంగా ఉన్నట్లు ఆమె ఆరోపించారు. ఎమర్జెన్సీ చిత్ర ప్రదర్శనను అడ్డుకున్న అంశంపై భారతీయ విదేశాంగ శాఖ.. బ్రిటన్‌తో చర్చించింది. విదేశాంగ శాఖ తమ అభ్యర్థనలను వెల్లడించింది. హారో వ్యూ సినిమా హాల్‌లో ఎమర్జెన్సీ ఫిల్మ్ స్క్రీనింగ్‌ను కొందరు ప్రో ఖలిస్తానీయులు అడ్డుకున్నారు. సుమారు 40 నిమిషాల సినిమా ముగిసిన తర్వాత.. మాస్క్‌లు ధరించిన ఖలిస్తానీ మద్దతుదారులు ఆ ఫిల్మ్ ప్రదర్శన నిలిపివేశారు. చిత్రాన్ని తిలకిస్తున్న ప్రేక్షకుల్ని బెదిరించి బయటకు పంపించారు. దీన్ని ఎంపీ బాబ్ బ్లాక్‌మాన్ తప్పుపట్టారు. ఫిల్మ్ స్క్రీనింగ్‌ను వ్యతిరేకిస్తూ నిరసన ప్రదర్శన చేపట్టవచ్చు కానీ, ప్రాథమిక హక్కు అయిన భావ స్వేచ్ఛను అడ్డుకోవడం సరికాదన్నారు. బ్రిటన్‌లోని పలు సినిమా హాళ్లలో ఎమర్జెన్సీ చిత్ర ప్రదర్శనను నిలిపివేసిన అంశాన్ని పరిశీలించామని విదేశాంగ శాఖ ప్రతినిధి రణ్‌దీర్ జైస్వాల్ తెలిపారు. భావ స్వేచ్ఛ, భావ ప్రకటనను వేరుగా చూడరాదన్నారు. చిత్ర ప్రదర్శనను అడ్డుకున్న వారిపై బ్రిటన్ సర్కారు చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఎమర్జెన్సీ చిత్రాన్ని సిక్కుల వ్యతిరేక చిత్రంగా భావిస్తున్నామని సిక్కు ప్రెస్ అసోసియేషన్ ఓ ప్రకటనలో పేర్కొన్నది.

# మా అమ్మకు హార్ట్‌స్ట్రోక్ రాలేదు బాగానే ఉంది : దిల్‌రాజ్



ప్రముఖ నిర్మాత దిల్ రాజు ఇంట్లో ఐటీ దాడుల నేపథ్యంలో అతడి తల్లి అస్వస్థతకు గురైన విషయం తెలిసిందే. తాజాగా ఈ విషయంపై మీడియా ముందు స్పందించారు దిల్ రాజు. ఐటీ దాడులు జరుగుతున్న క్రమంలో నేను అధికారులతో ఉండగా.. ఈ నెల 19న అమ్మకి దగ్గు, జలుబు ఎక్కువయ్యి ఊపిరి తీసుకోవడంలో ఇబ్బంది ఉండడంతో ఆసుపత్రికి వెళ్లి ట్రీట్‌మెంట్ తీసుకొని ఇంటికి వచ్చింది. అయితే ఇంటికి వచ్చిన అనంతరం సడన్‌గా దగ్గు ఎక్కువ అవ్వడంతో మళ్లీ వెంటనే ఆసుపత్రికి తరలించాం. కానీ ఈ విషయంలో కొన్ని మీడియా ఛానల్స్ ఆమెకి హార్ట్ ఎటాక్ అని.. ఇంకెదో అని రాశారు. అవేం లేవు. ఆమె ప్రస్తుతం బాగానే ఉంది. ప్రస్తుతం ఆమె వయస్సు 81 ఏండ్లు. రెండు రోజులు ఆసుపత్రిలో ఉంది. ఇప్పుడు డిశ్చార్జ్ అయ్యి ఇంటికి వస్తున్నారు. లంగ్స్ ఇన్ఫెక్షన్ పెరగడం వలన దగ్గు ఎక్కువ అయ్యింది తప్ప ఇంకేం కాలేదు. మీడియాకు ఒక్కటే విజ్ఞప్తి చేస్తున్న తప్పుడు వార్తలను ప్రచారం చేయకండి అంటూ దిల్ రాజు తెలిపాడు.



# ఆకట్టుకుంటున్న అదితి ఫోటోలు



స్టార్ డైరెక్టర్ శంకర్ కూతురు అదితి శంకర్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఈ చిన్నది నటిగా, నిర్మాతగా, అలాగే గాయినిగాను చాలా ఫేమస్ అయ్యింది. ఇక ఈ బ్యూటీ తెలుగు, తమిళ్ సినిమాల్లో నటిస్తూ ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది. ఆతర్వాత మరోసారి అక్కినేని హీరో అఖిల్ టైహా జతకట్టింది.స్టార్ డైరెక్టర్ శంకర్ కూతురు అదితి శంకర్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఈ చిన్నది నటిగా, నిర్మాతగా, అలాగే గాయినిగాను చాలా ఫేమస్ అయ్యింది. ఇక ఈ బ్యూటీ తెలుగు, తమిళ్ సినిమాల్లో నటిస్తూ ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది. హీరో కార్తీ నటించిన తమిళ చిత్రం విరుమాన్ సినిమా ద్వారా హీరోయిన్ గా ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చింది ఈ భామ. తొలి సినిమాతోనే మంచి విజయాన్ని అందుకుంది. అలాగే నటన పరంగా విమర్శకుల ప్రశంసలు కూడా అందుకుంది. అలాగే శివకార్తికేయన్ హీరోగా నటించిన మహావీరన్ సినిమాలోనూ హీరోయిన్ గా చేసింది. ఈ సినిమానే తెలుగులో మహావీరుడుగా రిలీజ్ అయ్యింది. కానీ ఈ సినిమా అంతగా ప్రేక్షకులను ఆకట్టుకోలేకపోయింది. ఇక ఇప్పుడు భైరవం అనే సినిమాతో రాబోతుంది. టాలీవుడ్ యంగ్ హీరోలు, బెల్లంకొండ శ్రీనివాస్, నారా రోహిత్, మంచు మనోజ్ నటిస్తున్న ఈ సినిమా త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సినిమాలో హీరోయిన్ గా చేస్తుంది అదితి శంకర్. కాగా సినిమాలతో పాటు సోషల్ మీడియాలోనూ ఈ చిన్నది చాలా యాక్టివ్ గా ఉంటుంది. తాజాగా ఈ అమ్మడు సోషల్ మీడియాలో షేర్ చేసిన ఫోటోలు నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి. బ్లాక్ కలర్ డ్రస్ లో మైండ్ బ్లాక్ చేసింది ఈ అమ్మడు. ఈ ఫోటోలు ఇప్పుడు సోషల్ మీడియాను షేక్ చేస్తున్నాయి. భైరవం బ్యూటీ భలే ఉందే.. అని కామెంట్స్ చేస్తున్నారు నెటిజన్స్.

# డిస్ట్రిబ్యూటర్‌ను పెళ్లి చేసుకున్న బిచ్చగాడు హీరోయిన్

కోలీవుడ్ హీరో విజయ్ ఆంటోనికి ఉన్న ఫాలోయింగ్ గురించి తెలిసిందే. వైవిధ్యమైన పాత్రలు, విభిన్నమైన సినిమాలతో ప్రేక్షకులను అలరించిన విజయ్.. హీరోగా, దర్శకుడిగా, నిర్మాతగా, సంగీత దర్శకుడిగా, గాయకుడిగా తమిళ చిత్ర పరిశ్రమలో మంచి గుర్తింపు తెచ్చుకున్నాడు. హిట్టు, ప్లాపులతో సంబంధం లేకుండా వరుస సినిమాలతో అలరిస్తున్నాడు. విజయ్ ఆంటోనీ కెరీర్ లో బిచ్చగాడు సినిమా చాలా స్పెషల్. ఈ మూవీని తెలుగులోకి డబ్ చేయగా మంచి రెస్పాన్స్ వచ్చింది. ఈ సినిమాతోనే తెలుగు సినీప్రియులకు దగ్గరయ్యాడు విజయ్. డబ్బింగ్ చేసిన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద ఎన్నో రికార్డ్స్ క్రియేట్ చేసింది. ఇందులో సాట్నా టైటస్ హీరోయిన్‌గా నటించింది. మొదటి చిత్రంతోనే అందం, అభినయంతో కట్టిపడేసింది. ఈ సినిమాతో దక్షిణాదిలో చాలా ఫేమస్ అయిన సాట్నా.. ఆ తర్వాత యాథవన్, నీది నాదీ ఒకే కథ, తిట్టం పోట్టు తిరుదుర కూటం చిత్రాల్లో నటించి మెప్పించింది. కెరీర్ మంచి ఫాంలో ఉండగానే డిస్ట్రిబ్యూటర్‌ను ప్రేమించి పెళ్లి చేసుకుని సినిమాలకు దూరమయ్యింది. 1991 నవంబర్ 28న కేరళలోని కొచ్చిలో జన్మించిన సాట్నా.. గ్రాడ్యుయేషన్ పూర్తికాగానే ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చింది. పిచ్చైక్కారన్ (తెలుగులో బిచ్చగాడు) సినిమాతో సినీరంగంలోకి అడుగుపెట్టింది. ఈ సినిమా హిట్ కావడంతో సాట్నాకు వరుస ఆఫర్స్ క్యూ కట్టాయి. కానీ కెరీర్ మంచి ఫాంలో ఉండగానే బిచ్చగాడు సినిమాను తమిళంలో డిస్ట్రిబ్యూట్ చేసిన డిస్ట్రిబ్యూటర్ కార్తీతో ఏర్పడిన పరిచయం కాస్త ప్రేమగా మారింది. కొన్నాళ్లకు వీరిద్దరు రిజిస్టర్ మ్యారేజ్ చేసుకున్నారు. వీరి పెళ్లిపై అప్పట్లో ఆమె తల్లి పోలీసులను ఆశ్రయించింది. అప్పటికే ఒప్పుకున్న సినిమాలను వదిలేసి పూర్తిగా ఫ్యామిలీ లైఫ్ కు సిద్ధపడింది. ఈ దంపతులకు కిరణ్ కార్తిక్ అనే బాబు ఉన్నాడు. ప్రస్తుతం సాట్నా సోషల్ మీడియాలో చాలా యాక్టివ్ గా ఉంటుంది.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, Gmail: ninadamnews@gmail.com, CELL : +91 80742 79741